వేమన

894.8271
SUB

బుర్రా వెంకట సుబ్రహ్మణ్య కవి

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

Sri N. Venkateswara Rao B.A.,
Editor Andhrajyothi,
with the best
compliments of
the author.
BD
30.9.1960

వే ప ప

వే యి ప్రో ర్శ నా లు

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
DPRL
Acc. No.
14476

విద్వాన్

బండ్ల సుబ్రహ్మణ్య కవి

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11476

సర్వస్వామ్యసంకలితము

మూల్యము 2-50

విళంబి

శరత్తు

T
894.8271
SUB

ప్రథమ ముద్రణము 3౬ం పద్యములు - ప్రతులు ౧౦౦౦

ద్వితీ ము ముద్రణము ౧౦౦౮ షధ్యములు - ప్రతులు ౧౦౦౦

సారస్వతనికేతన ప్రింటింగు ప్రెస్

వేటపాలెము

1958

AOUA102 B'113

పరిచయము

కవిత్వ మెంకరి సొత్తు గాదు. కాబని యొకానొక డన్నను నది గాహ్యము గాదు. కవితాశక్తి వ్యక్తిగత ప్రజ్ఞను వెలాకుచుండును. ప్రజ్ఞాశాలి కొకపుడు వీలులేక భాషాభాగ్య మబ్బక పోవచ్చును. కాని, యది యతని ప్రజ్ఞా నైమాత్రిము కప్పిపుచ్చఁ జాలదు. ప్రతిభలేని భాషాపాటవ మంత ప్రశస్య మనిపించుకోదు. చాలమట్టు కీతూక మన్ని యెడలఁ గుదురకున్నది. ఉన్నచో నది వేళ్ళమీఁద లెక్క పెట్టవలసినదే.

ఒకఁ డింత సామగ్రితో నూటలూరు కవిత్వ మల్లును. మఱొకఁ డెంతో సాధన సంపద గలిగియుఁ బులుముడు ప్రారంభించును. ఇంతైన నంతైన ముకుసూటిగాఁ జెప్పు భాగ్య మందఱకు లభింపదు. చెప్పినను నందలి జీవకళమాత్ర ముపజ్ఞా మహిత మనక తప్పదు. దీనికి మన వేమనాదులే తార్కాణము.

వేమన భోగయోగము లడుగుమోవఁ జవిచూచిన రససిద్ధుఁడు. ఆకాలమున నతఁడు వాకొని ఊఁకొట్టింపని లోకమే లేదు. అందుచేఁ దన్ను వశ్యవాక్కున నెత్తిన పెట్టుకొన దగినదీ లోకమే.

ఇం దతని జీవిత ముపవర్ణింప లేదు. అది చరిత్రకారుల పని. కళాతపస్వి కావాసన గిట్టదు. కట్టు కథల కెందికి దిగి "తన జన్మ వసుంధర నిర్ణయింప నాడెందము సమ్మతింప"

దని మన కవి ముద్దుముద్దుగాఁ దప్పాకొనుచున్నాఁడు. అయిన నతని జీవితశకలములు ముసిముట్టక పోలేదు.

నాసాగ్రమున దృష్టి నిలిపి మోఁకాలి కుటికివంగి బ్రద్ద గట్టువలె నున్న వెట్టివేమన్నను బ్రసాదించిన దీశిల్పిలోకము ఆరూపమునే విశ్వమత్తుకొన్నది. దానినే కవి మన గుప్టికిఁ దెచ్చినాఁడు.

ఇందలి యెత్తుగడలోని పొంక మందఱి కందుపాటులో నుండునది కాదు. ప్రస్తుత వస్తువు కనుగుణముగా నిందలి ప్రకృతి విశ్వరూపము దాల్చినది. ఒకచోఁ గరుడుగట్టిన కాటుక కాయయై వేరొకచోఁ జిలుకమకు మామిడిపండు లాగునఁ గళలు చిందినది. అందుచే నిది సుదూరము నడ చినను ఆపాతరమణీయముగానే యున్నది.

అసలు ప్రకృతిసుందరుఁడైన కవికి ఆంతరికదృష్టి హెచ్చు, తా ననుకొన్న దింత లింతలుగా గీతించును. మన బాహ్యదృష్టి కదొక మైకముగాఁ దోఁపవచ్చును. రసలుబ్ధు లైన కవు లీతన్మాయత దక్కి రాణింపలేరు. అందుచే వారం తగాఁ గథావస్తువు పొంతఁబోక పద్య మొక ప్రబంధముగా దిద్ది తీర్చుచుందురు. వారి ఛాయ లీప్రకృతిలో నెల్లెడఁ దొంగి చూచినవి.

బ్రహ్మముగారికి సిద్ధప్పవలె అభిరామగురుని ద్వారా శివయోగి కితఁడు శిష్యుఁడై - అభిరాముని పే రమర మొనర్చి నాఁడు, తెలుఁగు వేదాంతుల కీ వేమనాదు లాచార్యశిఖరాలు.

తరువాత వచ్చిన చాగంటివారు, చేవవారు తచ్ఛాయల నూఁది కులపతులు కాఁ జొచ్చిరి.

వేమన వినా తక్కిన తెగల వా ఁదనిబద్ధచ్ఛందమునఁ దత్త్వములద్వారా తమ విజ్ఞానపరిసారము సేయఁ జొచ్చిరి. వేమన్న మాత్రము "బ్రహ్మమునుజూచి లోకుల భ్రాంతిఁ జూచి" ఆటవెలఁది నెగవిడిచినాఁడు. ఆ "విశ్వద" జగ్గు నిగ్గు లిందులోఁ బట్టుకొన్నఁ బరిమళించినవి. ఆ వీణానిక్వణ లీనరాగకళ లిందులో విజృంభించినవి. అందుచేతనే వేమన్న ఆటవెలఁది కింత గిరాకీ హెచ్చినది.

తలపోఁతలో రామ రహీము లొక్కఁడన్న మహాత్ముని నిర్వచనము చక్కగా సమర్థింపఁ బడ్డది. ఖయాము, కబీరుల తేడా, బుద్ధభగవానుని త్యాగమహిమ మిం దుటంకింపఁబడ్డవి. ఇం దుపవర్ణితములైన విషయాలీకవి భావనాశక్తికి వ్యాఖ్యాన పాఠ్యాలు.

శ్మశానవాటికలోఁ జిందు నుడుకు నెత్తురు, భర్తృ వియోగాగ్ని, పుత్రిశోకార్చి, పితృదహనము, మిత్రిదుఃఖ జ్వాల లేకమై చితాభస్మవేదికఁ దాండవించినవి. కళలు కన్నీటితో జలాంజలు లొసఁగినవి. ఇఁక మిగిలిన దేది? మృత్యుదేవత కోఁబులలోని మెఱుపు? — ఈ మెఱుపులో మన విశ్వసన్యాసి కుండలిని జిక్కఁబట్టి అష్టసిద్ధులు లోఁ గొన్నాఁడు. సృష్టిసైవిధ్య ముపచరించు బ్రహ్మము నెత్తి చూపినాఁడు.

ఇట్టి గసపిడ్డుని కవీంద్రుఁడనకున్న మునిఁగిపోయిన దేమి? మణఁగిపోయిన దేమి? అందతుకుల బొంతలన్నను నన కున్నను నితఁ డమరకవియే యని మన కవి తృప్తుఁడైనగాఁడు.

"తిట్టింపు కొన్నవాఁడే గట్టిగ నవ్వినపుడు" "నోరు గలుగు తెలుఁగు వారెల్లఁ దన పద్యములు వల్లె వేయుచున్నప్పు" డీశంకకుఁ దావెక్కడిది? ఎవరే నన్న నది కసినోక కొసిగొట్టుకొను మాట.

పైఁగాఁ గారణ విమర్శనాశక్తి గలిగి నెఱికులు గాడి కత్తితో నుత్తరించినట్లు గనిపించు కవిత్వము తెలుఁగు వెన్నెల బయళ్ళలో నడయాడుటకు జంకునా? కొంకునా?

నాఁటి పండితులు కబీరు పరిభృతులకు బలె నీతనిని నూపక పోలేదు. ఊపిన నేమి? "విన్న మీకుఁ గన్న మీకుఁ జర్చ లేమిటయ్యా" యని వారిని జోకొట్టి విడిచినారు. పరుల యున్నతి కుడికి మిడుకు శతాత్మ్రులు కామక తెగులు లేని వేదనపడి తీఱెదరు. వారుపేక్షా మాత్ర దండ్యులని యీ కవి మతము. అయినఁ దీఱుని నోరఁ జేదుమేయు నాపలఁ జెంగనాడిన ఫలమేమి?

తమిళ కన్నడములలో వేమనార్యుఁడు కుజ్ఞుడైన వారొక తిరువళ్ళువరు, సర్వజ్ఞుఁడని తజ్ఞులందురు. తెలుఁగున మాత్ర మతని కతండె సాటి యని పలువుక యభిప్రాయము. కాని అలఁతి యలఁతి పల్కులం దెంతో భావ మిముడ్పఁగాఁ దిక్కయజ్ఞ కితఁడు దీక్షైనవాఁడని ఈ కవి యభిప్రాయము.

భవతు :

తాళిక, బిత్తళి, చాడి, సొడ్డు, దుడ్డు, బైసి, మంకు, రిమ్మ, బసి విత్యాది పదాలు కన్నడీకూలు - ఈ కవిద్వారా తెలుఁగు పొలాల నెలకొన్నవంమరు.

ఇది అక్క సెల్లెండ్ల పొత్తు - ఎక్కడో మిన్నులు వడ్డచోటిదైన భాషాభేషజ మాత్స్మీయముగాఁ దయాదైనపుడీ చెలిమి కబ్బిపడ నవసరములేదు. స్వరూపజ్ఞానము నశింపఁ జేయనిబలుపు, వల పొకదినుసు మెచ్చుకోలునకే యగునేమో?

ఇందలి శైలి పాదరసములాగునఁ బరువెత్తినది. భావములు కొట్టవచ్చినట్లున్నవి. శయ్యానాలు గంచులు దీరినది. సూక్తులలో బదునాఱణాల తెలుఁగుదన ముట్టిపడినది. ఇంతేల? ఈ సూక్తులన్నియు వేమన్న నోటినుండి యథాతథముగా నూడిపడిన ట్లున్నవి. సూక్తులకు ముందలి ఖండములలోఁ గావ్య మర్యాద లిరవుకొన్నవి. వానిని దిజ్మాత్రముగా సూచింతుము.

పరికృతిలో ౧౭ వ- పద్యము బట్టుమూర్తిని గుప్పికిఁ దెచ్చు చున్నది. అందలి ౨౭ వ- పద్యము పారిజాతకవి కత్యంత సన్నికృష్టము. సమావేశ కృతిలోని ౨౮ వ- పద్యము సమాసవిస్ఫూర్తికిఁ దఱిమెనఁ బెట్టినది. ౧౧ వ- పద్యమునఁ జందన చర్చలు గులుకు నలసాని శయ్యాసౌరభము గుబాళించినది.

తలపోఁతలోని "ఎముక లేర్చుకతిను" నట్టి పరిహాసగములు తేనెపెరలఁబోని తంజాపురి కవుల రచనల బుణికి పుచ్చుకొన్నవి.

"ఓపనిషద వివేకానంద" "మన ఔద్ధతి" మొదలగు పౌఢకవి ప్రయోగము లైచ్ఛికము లనిపించుచున్నవి.

ఇందడుగడుగున నుప్పతిలు జాతీయపదముల, నానుడుల నెత్తిచూపుట కయితిగానిపని - ఒకటా రెండా ఎత్తిచూపుటకు? కథావస్తువు లేకున్నను ఈరీతి సూక్తులై చిత్రించే బాతకుల మెప్పించుట అసాధకున కరిది. ఇందు కవికుండవలసిన సాధన సామాగ్రి పుష్కలముగా నున్నది. ప్రత్యూత తెలుఁగు పోడుముల కెల్లయగు జాతీయసంస్కృతి పెల్లుబుకు చున్నది. ఇంతకు సహజసుందరమైన యీకవిత్వమున కన్యుల పరిచయ మనవసరము.

సామెత కామెతయైన ఈ తెలుఁగు నుడికారపు సొంపే భావుకులకుఁ జుబ్బున చూపికాఁగలదు.

— ఏటుకూరి వేంకటనరసయ్య.

విన్నపము

భారతీయ మహింసాధర్మ మీనాఁటిది కాదు. దాని నొక స్వరూపమునకుఁ దెచ్చిచూపిన బుద్ధదేవుఁడు మనపాలిటి భగవానుఁడు. ఆ ఛాయ లందుకొని పరిపంచజ్యోతియై వెలుఁ గొందినవాఁడు మహాత్ముఁడు. ఆయన ధర్మమున నేఁటికి స్వాతంత్ర్యము లభించినది. అది కారణముగా మన జాతీయ దృష్టి వైజ్ఞానికపరిణామైనది. అన్నింటికన్న భాషాస్వాతంత్ర్యము జాత్యభ్యున్నతికి మూలకందము. కావున, నేఁడు దేశభాషలకుఁ గలిగిన పారిముఖ్యము నా కెంతయో ముద్దుగొల్పినది.

రసపిపాసువులకుఁ గళారాధనము నైజమైనది. వారిలో ఋణపారియుఁడనైన నాకుఁ జిననాఁటి నుండియుఁ గవితా వ్యాసంగమన్న నిష్టముంటచే నెడనెడఁ బెద్దల పోత్సాహమున నింతనంతఁ జెప్పనేర్చి మూఁడు దృశ్యకావ్యములు వ్రాసితిని. అవి యందంద పరిదర్శితములై యుత్సాహజనకములైనను శ్రవ్యకావ్యములయెడ మనసు వారిలినది.

కొంత సాధనద్వారమున నా బాటలఁ గాలిడితిని. మునుముం దాంధ్రకవి గాయక శిల్పులనుగూర్చి లలిత కళా క్షేత్రమను నొక పరిబంధము వాయఁదొడఁగితిని. దానిలో నొక ఘట్టమే యీ వేమన.

ఆ గ్రంథమును జూచిన మిత్రులు ప్రత్యేక ప్రత్యేక ముగా దీనిని వెలయింపుఁడని నాకు సలహాలిచ్చిరి. అదియుఁ బ్రచారమునకుఁ గొంత సుకరముగా నుండునని యీ పనికిఁ బూనితిని. నన్నీసులభమార్గమునకు డిగిచిన మిత్రకోటి కెంతయు గృతజ్ఞుఁడను.

తమ పరిచయమూలమున గ్రంథమునందలి భావరేఖలను భావకలోకమునకుఁ బరిచయ మొనరించిన "కవిబ్రహ్మ" శ్రీ ఏటుకూరి వేంకటనరసయ్య గారికిని, ది 6-2-1949 మధ్యాహ్నము గం. 11-30 లకు పరమేశ్వరుఁడు కృతిభర్తగా, శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు (M.A.) పంతులుగారు సభాధ్యక్షులుగా, 6 వ- దక్షిణభారతవయోజన విద్యా మహా సభలో కృతిసమర్పణమహోత్సవ మత్యంతోత్సాహమున జరిపించి యీ ద్వితీయ ముద్రణకుం బ్రోత్సహించి చేయూఁత నొసంగిన శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు పంతులుగారికిని, శ్రీమయనక చెన్నపురి కరిగి త్రివర్ణచిత్ర సహితమగు నట్టిను తయారుచేయించిన శ్రీ గొల్లపూడి రాధాకృష్ణయ్య శ్రేష్ఠి గారికిని, ముచ్చటగ నచ్చొత్తించి యిచ్చిన శ్రీ సారస్వత నికేతన ప్రింటింగు ప్రెస్ వారికిని నా కృతజ్ఞతాపూర్వక వందనములు.

గ్రంథకర్త.

సీతమ భుజంగరావుల జ్యేష్ఠసుతుఁడు
చెలఁగు శ్రీలక్ష్మిధవుఁడు విశిష్టగుణుఁడు
వినుత విద్వత్కవీంద్రుల వేల్పుటావు
వాసికింతావు! మా శ్రీనివాసరావు!

ఓమ్

ఏ పరమేశ్వరుండు జగ
మెల్ల సృజింపను బెంపఁ ద్రుంపఁ దా
నోపెనొ? యే యనంతుఁడు యు
ద్యోచితరీతి సమస్త జీవుల
బాపములఁ దొలంచి నిర
పాయ సుఖస్థితిఁ దేర్చుచుండెనో?
ఆ పరమాత్మ కృతి స
మర్పణసేతు నభీష్టసిద్ధికై.

ఏ సగగ్రు దగూవిశేసమున నాకీవాకు చేకూరెనో
ఏ సర్వేశు కృపా కటాక్షమున నిర్ద్వి రూపముండాల్చెనో
ఆ సర్వాత్మకు పాదపద్మముల కే నర్పించుటఁ భక్తిమై
ఈ సాహిత్యలతాగుళుచ్ఛ మెదకెం తేఁగూర్చు నామోదముఁ.

పచ్చకప్పిపు మొలక లాసలుకుబడులు
పచ్చి కస్తురి వలపు లాభావభంగు
లతి మధుర మాస్వరూప మెట్లన్న నేమి ?
అందచందాలరాణి మా యాంధ్రివాణి.

కను దెఱచి మూసినంతన
కన దద్భుత లీల నాకుఁ గన్పడు లోకం
బనుపమ కవితాలోకం
బనఘులు కవిచంద్రు లిది మహార్థమ కాదే ?

పే వు ప

ప్ర కృ తి

ఈ వనము పొంత ఈరాత్రి ఈ వికార
భూత బేతాళ సంచార భీతిద మగు
ఈ నదీతీర ఘోర శ్మశాన వాటి
మట్టికిందఁ గనంబడు వెట్టి యెవఁడు?

ఊఁడల కూడలే పెరిఁగి యూర్జిత సత్వ సమేత మైన యీ
నీడలమట్టి నీలధరణీధర మోయనఁ దోఁచుచుండు నీ
పాదుబయళ్ళ వట్టిచను పాంథులఁ దేర్చెడు దీనిపై సదా
గూడులఁ గూర్కఁ బిట్టెగసి కూయు ననేక విహంగసంతతుల్.

కాయ లను నల్లగుడ్లు గిక్కఁదలుచుండ
ఆకు లను పల్లజడలు వేలాడుచుండఁ
దటపటాయించు నీ పెద్దతాటిచెట్టు
బ్రిహ్మరక్కసున్న నాఁ గంటఁ బడ్డ దిచట.

పచ్చపైరుల కొంగొత్త వలువఁ దాల్చి
తళుకు బెళుకుల భూదేవి కులుకుచుండెఁ
జేనుగట్టుల బొరియల చెంత నిలిచి
దొంగజపమాచరించు నా కొంగతుటుమ.

పిల్లకాల్వలు ముత్యాల పేరులట్లు
క్షేత్రిలక్ష్మికి జిగిమీఱు చెలువమొసఁగె
తడిసియుండఁగఁ జలిగాలి తగిలినంతఁ
బుడమి పులకించినది యనఁ బూచె తెల్లు.

సంజ మందేహ దైత్యులు సారసాప్తుఁ
డని యెనర్చుచు విడిచిన యలుగులెన్నొ
కొట్టుకొని పడి భువిగ్రిచ్చుకొనిన వనఁగ
ఏచి యందంద పూచికల్ తోఁచుచుండె.

మండుటెండల నోరెండి మంచినీటి
కొఱకుఁ దపియించు పాంథులఁ గూలఁదోయ
నెండమావుల సృజియించి యేచునట్టి
దానమెఱుఁగని వట్టి మైదానమిద్ది.

కారుచిచ్చులాఱె గలువలు మిటిమీఱె
మరుఁడు కత్తినూఱె మదుగుదేఱె
అసలు పుట్టువూరె నంచపిండులు కేరెఁ
గాలమహిమ కడ్డుగలదె జగతి?

వేద మొకముల నెత్తురు పీల్చి నట్టి
క్రూర జంతుల స్వైర విహార వేళ
బాప మీరూపమున వచ్చి పడిన దనఁగఁ
గాలు చీఁకటి జగమెల్లఁ గ్రొగిలించె.

కీ లెఱిఁగి గట్టిగాఁ గంచు గీచి నట్టు
లీల కోళ్ళులు 'గీ'యని గోల సేయ
గ్రుడ్లగూబలు 'గుఱ్ఱు'ని గొంతుకుచుండ
బీతు గొల్పిన దిచటి విభీతకంబు.

ఇదిసమయంబు హింసయె? అహింసయె? లోకమునిద్రగూరియు
న్నది తెలివొందెనా? తగు నెడాటము సాగ దిఁకెట్టులైన నా
మదిఁగల కోర్కి దీఱఁగ నమాంతము పక్షుల దోర్చితింట నా
కది పది వే లటంచునె దివాంధము లేచిన దొక్కపెట్టినన్.

కొలఁది దూరమునం బేర్చి కొలఁకునందు
అలఁతి కప్పలు 'బెక బెక' లాడఁదొడఁగెఁ
బొదలఁ బొదలెడు పిట్టలు పోరుసలుప
వాని తొక్కలసడికి నవ్వాలను కలఁగె

ఘోరతమమున బ్రహ్మాండ గోళమంత
కరుడుగట్టిన కాటుక కాయ యయ్యెఁ
కొఱవి దయ్యాలబలె మిణుగుఱులెసంగఁ
జుక్క లొయ్యొయ్యఁ మార్గము నూపుచుండె.

పీన్గుపెంటల కటునిటు పెనఁగులాడి
నక్క లొకచోట గుమిగూడి దిక్కు లద్రువ
నూళ పెట్టుచు నున్నవీ కాళరాత్రి
నెట్టు లుంటివో ? యిచ్చోట నెఱిఁగియెఱిఁగి

యోగసమాధిలో మునిఁగియుండి పరాత్పరుఁ జూచుచున్నయీ
రాగవిదూరుఁ డెవ్వఁడో? పరాకుగ నీతనిఁ బల్కరించితిఁ
భోగియుఁ ద్యాగియుఁ బరమపూజ్యుఁడు నౌమన వేమనార్యుఁడా?
ఆగెదఁ గొంతసేపు మనసారఁ దదీయ దివ్యదృ నారయఁ.

విన్న నెమ మల్లెపందిటఁ జెన్నుమిగులు
పిన్న మొగ్గలు కగ్గని పెద్దమొగ్గ
లనఁగ నక్షత్రములు లెక్క కలవిగాక
మిన్నుమిన్నని మినుచక్కి మెఱియుచుండె.

హృద్యతక్కృత్యుఁడు సృష్టికర్త రజితాద్రింజేరి గంగాపగ
సద్యశ్శ్రీ నలరారుదానిగని పెల్చ గాలయంత్రాఁన ద
ద్విద్యుత్తుక గొనివచ్చి నేరు పొలయఁ విన్వీధి వెల్గించెనా
విద్యుద్దీప శిఖావితానముగ నొప్పెఁ దారకానీకముల్ .

అబ్జకిరణాలు భక్షించి యాకసమున
స్వేచ్ఛఁ దిరుగు చకోరమ్ము లెడలవిడుచు
రెట్టలోయన 'జెకుముకి' కొట్టినట్టు
లులఁ లందంద గాలిలో నురలఁజొచ్చె.

ఉదుతచేఁ గొంత చవిచూడఁబడిన లేఁత
చిలుకి ముకు మావిపండునాఁ గళలుచిందు
నర్ధచంద్రుఁడు దోఁచి తెల్లైనపిదప
నల్లవాఁతిన జగమెల్లఁ దెల్లవాఁ.

దివిని సుధ ద్రావుచుండిన దేవవిభుని
చేయి జాఱుటచే రెండు చెక్కలగుచుఁ
బగిలిపోయిన పింగాణి పళ్లెమనఁగ
మింట జాబిల్లి సగమయ్యు మెఱయుచుండె.

హరిపదమ్మను నిర్మల సరసునందుఁ
దెల్లఁ దామరలనఁ జుక్కలెల్లఁ దనరె
నొడ్డునందోఁచి మఱియొక యొడ్డుజేరు
రాజహంసము నా నలరారె రాజు,

గగనమను నల్లబల్లపైఁ గాలగురుఁడు
సగమ భూగోళపటమును సరిగగీచి
మిట్టపల్లములను గుర్తుపెట్టె ననఁగఁ
దెలుపు శశియందు హెచ్చుతగ్గులుగఁ దోఁచె.

ఉదయ మెడసేయ కబ్ధిలో నుదకమాడి
విష్ణుపదమంటి యీశు సేవించి యతఁడు
లలిత తారాయుతుండయి కలికె ననఁగఁ
బీచుమబ్బుల తెరల దోఁబూచులాడె.

ముదురుతమంబులో నణఁగిపోయిన లోకము నుద్ధరింపఁగా
నొదవెను రాజు, రాజకళ యుట్టిపడఁ సమతత్త్వశీలుఁడై
సదయత సర్వజీవులను శాంతరసమ్మున ముంచితేల్చుచుఁ
హృదయము కందిపోనడచె నిట్టివె సద్గుణరాజధర్మముల్.

మేడపై పూలపాన్పున మెఱయుచున్న
లచ్చిగల యింతి కేసుఖ మిచ్చినాఁడో ?
నేలపై నెత్తికొంగున నిదుర గూరు
బిచ్చగత్తెకు నాహాయి నిచ్చినాఁడు.

జనకుఁడు రత్నాకరుఁడని
తన పేరు సుధాకరుఁ డని తగవెఱిఁగి బుధుల్
మనుపు మని యాశ్రయించినఁ
దనువునఁ గల యమృత మతఁడు దానము సేయున్.

భవుని తల మల్లెచెండు- దేవతలపండు-
కాలపురుషుని కన్ను- పాల్కడలి జున్ను-
కలువ చక్కిలిగింత- దొంగలకుఁ జింత-
అందచందాలసీమ- మాచందమామ.

ఆత్మ మదనాగ్నిఁ జల్లార్పఁడని తలంచి
ఈ కళానిధిఁ జూచి సహింపలేక
విరహిణుల్ తిట్టి మెటికెల విఱుతురౌర ?
సర్వజన పూజ్యుఁడగు వాఁడు జగతి లేఁడు.

చంద్ర! నిన్నవలోకించు సమయమందు
'వరదగుడి' వన్నెచిన్నెల వంకఁజూడ
ఎంత సంతస మబ్బునో యంతకంటె
నధికతరమైన సంతోష మావహిల్లు.

ఇనుప గజ్జెల తల్లి వసించు గృహము
రక్తి జెడియుండుఁ జీఁకటి రాత్రివోలెఁ
పద్మ దయతోఁ గటాక్షించు వాని గీము
రమ్యముగ నుండు వెన్నెల రాత్రివోలె.

దూది గుట్టలు గాలిలోఁ దూలిపోవు
చున్న విధమునఁ గన్పడుచున్న వచ్చి
మబ్బుతునుకలు తనశక్తి మాసిపోవ
సృష్టిలో దేనిగతియైన నిట్టిద కద!

సవాపేశము

బ్రహ్మమును జూచి లోకుల భ్రాంతిఁ జూచి
పలుకుచున్నాఁడు కమ్మని పద్యములను
తపసితో మాటలాడఁగాఁ దగినవేళ
ఇదియ గావున నే సమీపింతు నింక.

వేమన యోగీశ్వరు లా
స్వామీ! పొరపాటు తప్పు, క్షమియింపుఁడు మీ
కోమల దేహము పసచెడె
నేమీ? గుర్తింపఁజాల కే నిట్లంటిన్.

బంగరు పూవుటూయెల సెబాసన నూఁగుచు నున్నవాఁడు రా
జ్యాంగనఁ గూడి వేడ్క-మెయి నచ్చట నీవు సహోదరుండు; త
త్సంగతి కేమి? నీ విట శ్మశానభయానకవీథిఁ జిక్క-వా
రంగము నేలుచుంటి వవురా? యనుజన్మ్ముల భేద మిట్టిదా?

అధికార గర్వ మెఱుఁగఁడు
బుధులన్నం బ్రాణమిచ్చుఁ బురజనులను సత్
పథమున నడపం జూచును
బెద వేమన సాటి నృపులు పృథివిం గలరే?

తెలుఁగుం గబ్బములఁ రచించి శుభ సందేశంబు లాంధ్రావనిం
జెలఁగం జేయుచు రాజ్యపాలనమునం జేదోడువాదోడుగా
మెలఁగంజాలెడి తమ్ముఁ గుఱ్ఱవని నమ్మెంగాని యీ రీతిగా
నిలభోగంబులఁ ద్రోసిపుత్తువని భావింపఁడు తా నాత్మలో.

నీతిపునీత 'విశ్వద' మణీమయసౌధ వితర్ది నుండి యుం
జేతము నీపయి న్నిలిపి చింతిలు చున్నటు లున్న దింతకుఁ
లేఁత గులాబిపూవుల బలెన్ జిగి గూరెడు మేల్మి బుగ్గలన్
ద్యోతక మయ్యె మౌక్తికము లోయన జాఱిన యశ్రుబిందువుల్.

ఎంచి విరించి చెద్దుమున కేడ్చి తపించి విపంచి మీటిన
ట్లించుక సంచలించి నినదించుగళమ్మున మూఁగరాగ మొ
క్కించుక రేఁగి రేలఁ దమకించి యొడల్ చెమరింప నీకునై
కాంచన కేతకీకుసుమగాత్రి బయళ్ళను గౌఁగిలించెడుఁ.

ఆమని లేఁ జివుళ్ళు దిని హాయిగఁ గోయిల కూయుచుండఁగాఁ
బ్రేమ సుధాస్రవంతి మురిపించెడి భావతరంగలోలమౌ
కోమల సౌఖ్యనౌకపయిఁ గోమలి, నీవు రసైకలోలుఁడై
ఏమనుకొంటిరో తిరిగి యేకీయఁ బాసి చరించుచుంటిరో.

ప్రణయ మానసమున రాజహంసల భంగి
నీఁదు లాడి నట్టి దృశ్యమిప్పుఁ
డాకె కింక మఱపు రాక చీకాకునఁ
గుందుచున్న దురక డెందమందు.

సహజసౌందర్య సౌహార్ద్ర సామరస్య
మహిత నాయికా నాయకాత్మజ విలాస
మది రసాయన సమ్మేళ మగును, గాని
భౌతికపు మిశ్రమముగాదు త్వరగ విడిగ.

చందనచర్చలం గులుకు సానిమొగమ్ము కళావిహీనమై
కందిన దందుకై ముఖముఖమ్ములు సూచికొనందొడంగి రం
దంద చెలుల్ పటీరజల మాకెపయిక జిలికించుచుండి రా
కొందల మేమిచెప్ప; నినుగూర్చి తపింపని తావులే దటక

ఖండ శర్కర నోటినిండఁ గ్రుక్కెద నీక
పలుక వే యొకమాఱు చిలుక నీవు
బంగారు గజ్జెలు పాదాలఁ జుట్టుచ
నృత్యమ్ము సేయవే నెమ్మి నీవు
తియ్యని పండ్లను దినిపింతుఁ గొంగొత్త
వార్త సెప్పవె గోరువంక నీవు
కొదమ తామరతూండ్లు ముదమార నొసఁగెద
నటునిటు తిరుగవే హంస నీవు

అంచుఁ జెలులైనఁ బులుఁగుల నాడఁ రేల
పులుఁగులైనను గవగూడి కులుక వేల
భోగవతిపాలఁ బడిన వియోగ రసము
చేతనాచేతనములందుఁ జిందె నేమొ.

తానే తావకరూప మాసపడి తొల్త నిన్నుఁ బ్రేమించెనో
యా నారీమణిరూప మాసపడి నీ వాసించితో మీ మనో
వీణానిక్వణలీనరాగకళ కీ విశ్వంబు విభ్రాంతమై
ప్రాణాలైపోయిన దీదృశప్రణయ సామ్రాజ్యంబ దిట్లయ్యెనా ?

జవ్వనమునఁ దొలఁకు జగ్గునిగ్గులువసి
వాడనట్టి కొమరుఁ బ్రాయమందె
ఈ వియోగజలధి నీఁదుచు లలితాంగి
పచ్చి పసుపుఁ గొమ్మ పగిదినొప్పెం.

కమ్మనూనెలు, దువ్వులు, కాలిజోళ్లు
నిల్వుటద్దాలు, లేఖలు, నీరజములు
కాంచినపుడెల్ల నీ రూపు కనులఁ బ్రేవేల
వేడినిట్టూర్పుపుచ్చ నావెలదిమిన్న .

నాఁడు విశ్వదహృద్గుహా నవ్య భవ్య
సరస భావమణీష్ణుణి శబలితంబు
నేఁడది వియోగ వాయుఘూర్ణిత నితాంత
ఘోరదుఃఖ రజఃపుంజ పూరితంబు

ఉడుగక సర్గగర్భ వియోక్తి సుమాసవ మానువేళ నం
దడరి వసీవిహారమునకై రథమెక్కి గమించువేళ మీ
రడకపుఁ బ్రేమతో జలక మాడెడు వేళ మహోదయంబుగాఁ
దొడరిన యచ్చమోహరస తోయము లింకె విరాగకీలల

జన్మమునుబట్టి వేశ్య నాఁజనునుఁగాని
దివ్యగుణముల సతులకుఁ దీసిపోదు
కాన గాంధర్వ వైవాహికమున కుద్ది
యుంచు మీ ప్రేమబంధమ్ము నెంచవచ్చు.

ఆట వెలఁది సుఖాంతైక నాటకమున
రంగమధ్యంబుననె తెఱ వాలిపోయె
నీకఁ బ్రదర్శించు రూపక మిట్టిదనిన
నతి విషాదాంత నాటక మందుమయ్య

రచ్చబండమీఁద విచ్చలవిడిఁ జేసి
తమ విచిత్ర జీవితములఁ గూర్చి
పాఱు లెంతో వింతపడి చెప్పుకొనుచుండ్రు
దైవఘటన మనుచుఁ దలఁచుచుండ్రు .

హృదయ దౌర్బల్య మినుమంత యెఱుఁగనట్టి
నీ మహా త్యాగదీక్షకు నివ్వెఱపడి
యుష్మచ్చాత్మీయ బంధువు లొకొక్కఁ యెడ
మెచ్చుకొనుచుందు నీ కీర్తి పిచ్చలింప.

మొగ్గ దొడుగునపుడు ముడుచుకొన్నను దటి
వచ్చి పూవు సరిగ విచ్చెనేనిఁ
బ్రొద్దుదిరుగు దురక ప్రొద్దునే చూడదా ?
విశ్వవినుతచర్య ! వేమనార్య !

ఈషణత్రయంబు నీసడించిన నీవు
గణిక పలుకు లెట్లు గణన సేతు ?
కడలి దాటునతఁడు కాల్వకు లోఁగునా ?
విశ్వవినుతచర్య, వేమనార్య !

కతిపయదినంబు లీరీతిఁ గడచినంత
నామెయు న్నీదు మార్గంబు ననుసరించుఁ
గామ తత్వంబు నిస్తుల ప్రేమతత్వ
మైక్యమై ముక్తినిధిఁ జూఱలాడకున్నె ?

ఎపుడు వెలయాలితో స్నేహ మెసఁగియున్న
నన్నగారన్న భక్తి నీకగ్గలంబు
కాన, నొకనాఁ డతండెదురైన యంతఁ
దలుపు చాటునఁ బిల్లివై దాఁగుచుండు .

మెఱపుఁదీగఁనుబోని నెమ్మేనుగల్గు
వారకాంత నొకింతలో వదలివైచి
అంతకంటె మహానంద మలవరించు
ముక్తి కాంతను జేపట్ట మురిసితీవు .

ఆకాంతను నీ కాంతను
నేక మ్మొనరించి కులుక నేరికిఁ దరమా
లోకాతిశాయివిగదా !
నాకము నరకంబు గలిపిఁనాడవు వేమా !

పశ్చాత్తాప విదగ్ధ పాపపటుల ప్రాదుర్భవ చ్చిద్రిమా
నిశ్చింత ప్రతిభా విభాసుర మిళ న్నిస్తంద్రి యోగక్రియన్
దుశ్చారిత్రి తమఃప్రభాకరుఁడనై దో తెంచు నిన్నెంతయున్
సాశ్చర్యోద్ధతిఁ జూచు రాజ్ఞిఋణ మార్యా! తీర్తువా! జన్మలో

ఆ నరసాంబ మీ వదిన యద్భుత వత్సలతా పరిపూర్ణయై
కానక కన్నసంతుబలెఁ గాఁచెను ముద్దు మఱిందివంచు నాఁ
డా నలినాక్షి నీవొక మహాత్ముడ వౌదని నమ్మినేమొ! నీ
పూనిక కడ్డుసెప్ప దది పూర్ణముగా ఫలియించె వేమనా!

సారసనేత్రివంటి పతి సారసమిత్రినివంటి పుత్రిలున్
సారసజాతవంటి సుత సారసవైరినివంటి కీర్తియున్
సారససన్నిభంబయిన సద్ధృదయంబును గల్గ నామె సం
సారము స్వర్గతుల్యమయి సజ్జన సన్నుతి గాంచుట బ్రిమే?

పెట్టెడువేళఁ దల్లివలెఁ బేర్మిను జూపెడివేళ భార్య నా
గుట్టును విప్పిచెప్పు తటిఁ గూరిమి మంత్రిరివోలె నోర్పుతో
నెట్టన సేవసేయునెడ నేర్పుగఁ జేసెడి దాసియట్లు యా
పట్టపురాణి భర్తృ పదపద్మములన్ భజియించు నెప్పుడున్.

ఓసీ! సోదరుఁడిట్టు లయ్యెనని రాజోత్తంసుఁ డల్లాడఁగా
ఆసాధ్వీతిలకంబు తావకభవిష్యమ్మాత్మ నూహించుచున్
మీసన్యాస మనన్యసాధ్యమని స్వామీ! భర్తతోఁ ద్వద్రసా
భాసానంద విలాసిభావములఁ దెల్పక యేఁడు శాంతింపఁడా!

అడిగినదెద్ది కాదనఁడు తండ్రివిధాన
దయఁ జూచుననియెడి తరుణి యొక తె
మంతనంబున నైన మనసిచ్చిమాటాడు
మఱిపురాఁడని పల్కఁ మగువ యొక తె
కలవారి బిడ్డనన్ గర్వ మించుక లేక
చనవిచ్చి ననుచుండుఁ జాన యొక తె
పెఱవారి కష్టముల్ విని సహింపఁగ లేఁడు
కడు జాలికలఁడనుఁ గలికి యొక తె

ఒక్క వేశ్యావిలోలత దక్కఁ బెక్కు
సుగుణముల కిక్కయని చాటు సుదతి యొక తె
ఇట్లు పరిచారికలు తమ యిచ్చకొలఁదిఁ
బలుకుచుందురు కూరిమి మొలక లెత్త.

ఏ తల్లి గన్నదో నిను
నీ తీరున మోహరాజ్య మేలుటకొఱకై
ఆ తల్లి కాన్పె కాన్పని
చేతో ముదమొదవ నిజము సెప్పెదనార్యా!

త ల పో(త

ఆ పరాశర బాదరాయణ మరీచి
వాలఖిల్యాత్రి పాదాత్రి వామదేవ
నారద వసిష్ఠ సనకసనందనాది
ఋషులు వోయిన త్రోవ లీ దృశములన్న !

పాపభూయిష్ఠమైన ప్రపంచమందు
నిజము, కల్లగ(గల్లయే నిజముగాను
కానబడుచుండు దాని వైఖరు లెఱింగి
లవ్వకొనుచుంద్రు నీవంటి తత్వవిదులు .

ఆరత్నావసథమ్ము లా వనము లా హ స్త్యశ్వశాలాదు లా
నీరేజాకరవాసిహంసతతు లా నిర్నిద్రభోగమ్ము లా
శ్రీరమ్యాపలవేదు లా చెలువ లా శ్రీగంధచర్చాదు లీ
వే రీతిక విడనాడి వచ్చితివి స్వామీ !విశ్వసన్యాసివై

తతహంసతూలికా తల్పంబులా లేవు
సొదలాఱ(దోచు బూడిదలుగాని
ద్యుతిమూటవెల్గు విద్యుద్దీపములు లేవు
క్రాలు పెన్గొజివి దయ్యాలుగాని

వందిమాగధ భట్ట పైతాళికులులేరు
కాకఘూక స్మృగాలకములుగాని
చంద్రకాంతోప లాస్థానసీమలు గావు
పొలుపేమి రక్కసపొదలుగాని

వెఱచి పనిసేయువచ్చు సేవికలుగారు
ఎముక "లేద్చుక" తిను పిశాచములుగాని
సమ్మతింప విభూతి తత్త్వమ్ముగాదు
మృత్యుదేవత కోఱల మెఱుపుగాని .

కొమ్మకుఁ గొమ్మ రాచుకొని ఘోరదవాగ్ని జనించి కాల్చు వృ
క్షమ్మ్నిల, రోగరూపమున స్వైరవిహారముసల్పు మృత్యువే
యిమ్మ్నిగ దుఃఖదూనమగు నీ జగమందె సుఖంబు గల్గునే
కుమ్మరి యావమందెవరు కోరిన నిత్తడి పాత్రలుండునే.

ఒకచోటఁ జిక్కని యుడుకునెత్తురు క్రాఁగ
భర్తృవియోగాగ్ని బగబగమను
ఒకక్రేవ నాశాలతోన్మ్నిలహేతువై
పుత్రశోకాగ్ని క్రొంబొంగలుచిమ్మ్ని
ఒక వంక వాత్సల్య వికల సాధనమయి
పిత్రు కాష్ఠవహ్ని విభీతి గొలుపు
ఒక దెస హృదయదారక ఘోరదృశ్యమై
మిత్ర దుఃఖజ్వాల మింటి కెగయు

ఒక్క-చక్కి- మధ్యమలోక ముద్ధరించు
కలము, కత్తి, కిన్నర, కుంచె లలవిగాని
మంట్లలోఁబడి మలమల మాడుచుండఁ
గళలు కన్నీటితో జలాంజలు లొసంగు.

ఈ చితాభస్మవేదిక నీశుఁడొక్కి-
తాండవమొనర్చు నుగ్భూతములతోడ
ఈశ శబ్దార్థాఁడవుగాన నీవుగూడ
నిట విహారమ్ము సేయుదువే మహాత్మ!

ఔపనిషద వివేకానందగరిమచే
మన ఉద్ధతి మటింత మాఱెనేమొ?
వస్తుతత్వజ్ఞాన వైశిష్ట్యమునఁ జేసి
అద్వైతసిద్ధాంత మంఱెనేమొ!
జనన మరణ దుఃఖ సంభావనంజేసి
అచలయోగరహస్య మబ్బెనేమొ?
విమలబోధామృత వీచికారుచిరమై
కవితాస్రవంతి గ్రిక్కదలెనేమొ?

కుండలిని జిక్కఁబట్టి లోఁగొన్న కతన
నష్టసిద్ధులు స్వాధీన మయ్యెనేమొ?
కడుపు చల్లఁగ నినువంటి ఘనునిగన్న
ఆంధ్రమాత కహార్నిశ మంజలింతు

మానసికతత్త్వ పరిణామ మార్గ మరసి
నిశ్చల సమాధినిష్ఠలో నిలిచియుండి
సచ్చిదానందమయుఁడు కాఁజాలినట్టి
యోగికంటె వినిర్మల భోగియెవఁడు ?

పరిణవ పుంస్కోకిలధ్వని వినెడు చెవికి
పరిణయ కాకారమ్ము లేపాటి తనుపు
అమృతభాండమ్ము లభియించినంత నెవఁడు
కల్లుకుండిక నాశింపఁ గలఁడు చెపుమ ?

భక్త కబీరుఁ డిట్టులె స్వభావ విరుద్ధముగాని తీరుల
శక్తికొలంది సంఘ మది సంస్కరణం బొనగింప గేయముల్
రక్తి రచించి ముక్తికి సరాసరి బాటలు దిద్దె నీకియల్
పాక్తన పుణ్యకర్మ పరిపాకమునఁ లభియించుఁ బుణ్యుఁడా?

పండితులు వానిఁ బిలిపించి పరిహసింపఁ
దలఁచి వేదాంత చర్చకుఁ దలపడు మన
అవ్యయుని గన్నమాకు విన్నట్టి మీకు
ఏటిచర్చల టని " టలాయించె " నంట.

రామ రహీము లిర్వురు పరాత్పరు లంచు సమన్వయించుచో
నామవిభేద భావములు నాశనమౌనని దీక్షఁబూని ని
ష్కామకళక రమారమణ గాననుధక జవిచూపె నాతఁడో
స్వామి ! జనానురాగయుత సత్యపథంబున నీకు నుద్ధియై.

ప్రకృతి మధుకలశంబుగఁ బరిగణించి
తదరిసాస్వాదనానంద తత్త్వకలిత
మానసుండయి యద్వైత మార్గసరసె
ఉమరుఖయ్యా మతండొక యుమరజీవి

మనము మంచిసేయ మనకు మంచియొనర్చుఁ
జెడు గొనర్పఁ దుదకు జెట్టసేయుఁ
గాన దైవమందుగల గొప్పతనమేది
అనుచుఁ బృచ్ఛసేయు నటఁడు మనల.

జంతుబలి తీవ్రముగ సాఁగు సమయమంచు
అద్ది సరిదిద్ది సిద్ధార్థుఁ డవతరించె
హెచ్చు లొచ్చుల వైషమ్య మెచ్చినంత
నీవు జన్మించి నాఁడవు నిజముఁ దెలుప

చెన్నా! అన్నులమిన్న కన్నుగవ మూసెఁ—జిన్ని బిడ్డండునుఁ
మున్నే నిద్దుర దోఁగియుండె—నిదియేపో ? దాటిపోవీలు—నీ
కన్నఁ సాయ మెవండొనర్చు నిపుడీ గాఢాంధకారమ్మునం
దన్నా!వాహముఁ దెమ్ముపోవలయు_మోక్షానందముంబొందఁగన్

ఈ లోకంబున నింతకాలమిటు జీవింపఁ యథార్థంబెదో
జాలంబేదొ యెఱుంగఁజాల మనసే సంవిగ్ధ వారాన్నిధిఁ
గూలందేలెడి మార్గమేది ? యిక సంకోచింపకే మాని పా
దాలఁ బ్రాలెద కానకేగి పరమాత్మన్నేన దర్శింపఁగఁ

అంచు శుద్ధాంతమట వీడి యరిగి యరిగి
తత్త్వవార్ధిం బదింబది దఱిచి తఱిచి
అనుభవామృత బోధ నోలార్చినట్టి
బుద్ధభగవాను నీతోడం బోల్చుకొందు.

ఎవని జీవితయాత్రిలో నెచటనేనిం
కంచు కాగడాల్వాని గాలించి యొక్క-
మచ్చం గనలేము ? అట్టి సన్మార్గుండైన
బుద్ధభగవానునకు సదా ప్రొక్కువాఁడ.

ఎట్టిధర్మము నతఁడు స్థాపింపకున్న
శౌరికిది తొమ్మిదవ యవతార మనుచు
వాకొనఁగఁ జెల్లు నానాఁటి వక్తలకును
దిగ్దిగంతర పూజలఁ దేర్చువారె ?

రవికిరణాలలో రంగు లెవ్వఁడు దిద్దు
పూలలో మధువింత పోయు నెవఁడు
అంభోధి సుతు నెవ్వఁ డమృతహాస్తుని జేయు
గర్భస్థ శివులఁ గాఁచు నెవఁడు ?
అవని నాకర్షణ యంత్రి మెవ్వఁడు నిల్పు
నాకసమ్మునఁ జుక్కలదుకు నెవఁడు
ఎద గడియారంబు లెవ్వ డాడించును ?
నీటిలో విద్యుత్తు నిలుపు నెవఁడు ?

దృష్టిలోఁ బ్రేమరసముఁ జొప్పించు నెవఁడు
సృష్టి వైవిధ్యమును విప్పిచెప్పు నెవ్వఁ
డట్టి పరమాత్మ రూపు నీ వనవరతము
కనులఁ గట్ట వచింతువు కవివతంస !

కమ్మని కవితారస మెగఁ
జిమ్మెడి నీ వాక్కులెన్న జీవకళలతోఁ
గ్రొమ్మెఱుఁగు లీని హృద్దివ
మిమ్మగ వెలుఁగొందఁ జేయు నెవ రెఱుఁగరయా!

నిన్ను కవీంద్రుగాఁ బరిగణింపరు ధూర్తులు దానికింతయున్
జిన్నతవంబు రాదు రససిద్ధుఁడ వీ వపురూప భావనా
భ్యున్నత నీ పరిపంచమున కోరుపులేదు మహాకవీ ! నినున్
మన్నన సేయు వారు పదిమంది జగంబున నున్నఁ జాలదే ?

కోరినయంత కాంచనము కొల్లలుగా లభియించునింట నే
కారణజన్ముఁడైవ్వఁడును గక్కునకూటికి నాససేయునా ?
నీ రసవాడమునందెలియ నేరక కేవలబాహ్యదృష్టితో
నీరసవాదముల్ సలుప నీకుఁ గళంకమురాదు వాక్పతీ !

ఎన్నఁటికైన లోకము గ్రహింపదె సత్యము, నాఁడు నీ గుణా
భ్యున్నతి దిగ్దిగంత విజయోత్సవజాత యశోవిశాలమై
మన్నన లందుకోఁ గల దనూనుషశక్తియుతుండవైన నీ
వున్నది పావపూజ జగమొక్కటిఁ గాదిక మజ్జగంబులన్.

ఎఱుఁగక మాటలాడిన సహింతురు పెద్దలు శాంతచిత్తులై
యెఱిఁగి వచించినఁ విన సహింపరు చిన్నలు కోధదృష్టులై
యెఱిఁగి యెఱుంగనట్లు నటియింతురు కొందఱు హీనబుద్ధులై
వెఱవక సత్యవాక్కు వినిపింతురు మహాత్ములు ధర్మబద్ధులై.

గాలిని మాటగట్టి యొక కావ్యజగత్తు సృజించి యిచ్చు ధీ
శాలురు సత్కవీందులు ప్రసాదము లేక కృశించుచుండ మా
ర్మ్మాలలఁ బాఁతిపెట్టుదురు ముల్లెను లోభులదేమి లాభమో
కాలము గాలమా కవికిఁ గారణజన్మల కర్మలేశమా!

వేదాతీతుఁడు వేమన న్న పలుకీ విశ్వంబునఁ వ్యాప్తమై
మోదంబున్ సమకూర్చుసూక్తి కుసుమామోదమ్ము నిష్ఖేదమై
వేదస్తుత్యమగుఁ ద్వదీయ మహిమావేశమ్ముతోఁ ద్వత్కథా
నాదబ్రహ్మసుఖానురాగమున నానందింతురో దివ్యాంగనల్.

భావనాశక్తి పరిణతి పడయకున్న
నెంత వ్రాసిన నతుకుల బొంతె యగును
ఆ రచన ముద్దు గొల్పఁ దం దతుకు లగుచు
బసని రేకుల నిర్గంధ కుసుమమట్లు

"సర్వంబ్రహ్మమ్య మిదం జగ" త్తనెడువాచారూఢి సత్యంబు'మీ
గర్వాలాపము లేల? మానుఁ డని వక్కాణించి తీ వందుచే
నిర్వాణామృత మాన నొల్లక నిరఁ నిందితు రేమందుమూ
సర్వేశుండు భవత్కవిత్వమును విశ్వస్థాయి గావింపఁడే?

"ఎవ్వ రేమనుకొన్న నాకేమి కొదవ?"
అన్న శ్రీనాథకవి నుడు లపహసించి
అట్టి వానికె నామాలు పెట్టి రనఁగ
నితరులం గూర్చి పలుకుట కేమి వింత.

సదయా! శాశ్వత విశ్వభారతికి నీ సందేశ సూర్యప్రభల్
హృదయాంభోజము విచ్చెఁ దన్మధురసశ్రీలోలుకౌ సాధులీఁ
దుదురీలౌకిక తత్త్వవారినిధి నిర్మూతాఘరాగాంధులై
మదిసైర్మల్యము నొంద సంతతము బ్రహ్మానందముంబొందఁగన్

దురహంకార పిశాచ తాండవధృతిన్ దూలించి మేలెంచి ఓ
కరుణా సాగర! విప్లవాత్మక కవీ! కైవల్యముం జూపుచున్
స్థిరబోధైక రసామృతమ్మొసఁగుచున్ దేశాటనం బీవొన
ర్చు రహిం గాంచఁగ నాది శంకరుల తీరున్ జ్ఞప్తికిందెచ్చెడిన్.

మతమొక మత్తుమందువలె మారణయంత్రమువోలె మాటైనా
గతిచెడి దేశమెల్ల నరకంబునఁ గూలినభంగిఁ దోఁచు నా
మత మమృతంబునాఁదనర మానవలోకమె దేవలోకమై
కుతుకము గూర్చుఁ గాన మతగోష్ఠి విమర్శన సేయుదే కవీ!

ఎండలో యుండరు నినువలె
సందేహము దక్కి నిజము చాలెడు వారల్
నిందన మానందన, మభి
వందనములు స్వీకరించు వాడవు యోగీ!

తాటియాఁకు గంటమ్ము చేఁదాల్పలేదు
మనసులో నూహ లెసఁగిన మాత్రమునన్నె
ఉపమ లలరారి సహజలోకోక్తు లెసఁగఁ
బలుకుచుందువు మృదువైన పద్య ఫణితి.

అరటి పండు నొలిచి యజిచేతఁ బెట్టిన
రీతి నెసఁగు నీదు నీతు లెల్ల
ననుభవింప లేని యధమున కెవ్విధి
నచల సౌఖ్య మబ్బునయ్య వేమ!

శివకరమగు సత్యంబున
భవబంధవినాశహేతు భావయుతముగాఁ
గవనము సెప్పఁగలాఁడే
కవియనఁగాఁబరగు నన్యకవియుం గవియే?

రాజాధి రాజులు రాలిపోయిరి గాని
కవుల కీర్తికిఁ జావు గలిగె నయ్యా!
దివ్యసౌధము లెల్ల దిబ్బలైనవి గాని
గ్రంథశక్తి కి లోటు గదిరెనయ్యా!
మతము లెన్నెన్ని యో మాయమైనవి గాని
పాప పుణ్య విమర్శ వాసెనయ్యా
వేషభాషాదులు భేదిల్లినవి గాని
జాతీయ భావముల్ సడలె నయ్యా?

సకలలోక పదార్థ విజ్ఞాన శాస్త్ర
మెన్ని యో మార్పులఁ బొందుచున్నఁ దైన
సృష్టి కాధారభూతుఁడై చెలఁగు నట్టి
పరమ శివులీల మనకంటఁ బఱమనటయ్య.

ఆకాశమున నైన నవకాశము ఘటించి
కనకంపు మేడలు గట్టువాఁడు
భూలోక మెల్లెడ గాలించి నిజ మెంచి
మించి వాగ్దేవి ప్రేమాయించు వాఁడు
వసుధ వ్రయ్య లొనర్చి పాతాళమున ఁజొచ్చి
ఫణిపతి మణులు చేపట్టు వాఁడు
ఈ రేమ జగముల కేకాంతముగ నూఁగ
వేడ్కనై నూయేల వేయు వాఁడు

బ్రహ్మ విష్ణు మహేశ్వర ప్రాభవములఁ
జలన చితాగ్నిలవలెఁ చూపఁజాలు వాఁడు
చెలఁగి సృష్టికిఁ బ్రతిసృష్టి సేయు వాఁడు
జ్ఞానికి సహోదరుఁడు మహాకవివరుండు.

జ్ఞాని యను వాఁడు మూఁడు లోకముల యందు
దుర్లభుం డని పెద్దలందురు కవీంద్ర !
పరమ హంసవు నీ నూక్తి పథ మెఱింగి
వసుధ లేడండు? వేమన వంటి యోగి.

బ్రహ్మమును బోలు గురుఁడును, భక్తుఁడైన
సిద్ధయను బోలు శిష్యుండు సిద్ధుఁడైన
వేమనను బోలు యోగి యే పృథ్వియందుఁ
బుట్టుచుందురొ యదె పుణ్యభూమి సుండి.

ఓకవీ! నీదు పద్దియ మొక్కమూఱు
మనసు దీఱఁగఁ జక్కఁగా వినిన నఱుఁడు
మరల జన్మములో దాని మఱచి పోక
సమయ మబ్బినఁ జదువును సామెతగను.

గుండు దెబ్బయైన గుఱీ దప్పిపోవును
నాటు నీదునోటి మాట సరిగ
నోరుగలుగు తెలుఁగు వారెల్లరును నీదు
పద్దియములు నేర్వవచ్చు సరగ.

తిట్టినను హాస్య మొలుకం
దిట్టుటచే సుంతయైనఁ దీండింపక యా
తిట్టించుకొన్నవాఁడే
గట్టిగ నవ్వోఁడు నదేమి కారణ మబ్బా!

అన్నిరసములుండి హాస్యంబు లేకున్న
నదియు గొప్ప లోఁటె యనఁగ వచ్చు
ఉప్పు లేనికూర చప్పగా నుండదా?
విశ్వవినుతచర్య! వేమనార్య!

ఉన్నదున్నట్లు వాయఁగా నొప్పుననుచుఁ
గంకణము గట్టుకొంటివి కవివతంస !
అబ్బ ! నీ దెబ్బ కుబ్బితబ్బిబ్బులైరి
వారు వీ రననేల — ఏవారలైన.

సంస్కృతచ్ఛాయలే మాకు శరణమనుచుఁ
గైతలల్లిరి తొల్లింటి కవులు — గాని
భావదాస్యము నీ పాలఁ బడని కతనఁ
దెలుఁగు వెన్నెల బయళులఁ దిరిగితీవు.

తాళిక, కళవళము, తారాడు బిత్తలి,
చాడి, సొడ్డు, దుడ్డు, సంబలమ్ము
లైసి, మంకు, రిమ్మ, బసివి యన్నదములు
కన్నడంపుఁ జెలిమి నున్న వన్న !

"వ్రాల కందని పద్యముల్ వేలసంఖ్య"
యనుచు నీచెప్పినట్టి వాక్యమును వినఁగ
నా రచించిన పద్యమ్ము లన్ని మాకు
సరిగ లభియించె నని చెప్పఁ జాలనయ్య.

కన్నడంబుస నినుబోలు కవి యొకండు
కలఁడు సర్వజ్ఞుఁ డనఁగఁ — దమిళమునందు
వఱలెఁ బూర్వము "తిరువళ్వు వరు" — తెలుంగు
నందు నుపమింపఁ దగు వార లరుదు సుమ్ము.

విశదముగ నర్థము వచింప వీలుకాని
"కూటములు" గొన్ని తావుల గోచరించె
నందు సాంకేతికములకు నందనట్టి
భావములు గూడఁ గొన్నిటఁ బరఁగెనయ్య!

కక్షలఁ గొందఱు తమతమ
పక్షంబుగ వ్రాసికొనిన పద్యములిందున్
బిక్షిప్తములుగ నమరుట
ఆక్షేపింపంగఁ జాలరయ్యా! నిన్నున్.

రసపిపాస కతన రాణించు హృదయంబు
స్వల్పదోష 'మాట్టె' సరకుగొనదు
ముండ్లఁజేకులందు మొగలిపూవుండిన
విడువవలయు ననెడి వెట్టిగలఁడె?

నీదు కవితాస్రవంతిలో నిఖిలభావ
జీవరత్నాల వెలుఁగులు చిందులాడ
వెలుఁగు గనలేని చీఁకటి పులుఁగులెల్లఁ
దొలఁగి పోయిన నీకేమి దొసఁగు పొసఁగు.

అలఁతి యులఁతి పల్కులందెంతో భావమ్ము
దిద్ది తీర్చి తెల్వితేటలందుఁ
దిక్కయజ్ఞకీవు దీక్షైన కవివయా !
విశ్వవినుతచర్య! వేమనార్య!

కొందఱు కొండవీడనుచుఁ గొందఱు శ్రీనగమంచు గొంత సం
బంధము నెంచుచుఁ గడపమండలమౌనని కొందఱాడఁగా
సందియ మెక్కుడయ్యెఁ "దమ"జన్మ వసుంధర నిర్ణయింప నా
డెందము సమ్మతింపదు గడించిన గాథలఁ ద్రుప్తిదీఱమిఁ.

మఱిచితిఁ గొండవీడనిన మాత్రిన జ్ఞప్తికివచ్చె నిప్పుకల్
చెరగిన రెడ్డిరాజుల ప్రసిద్ధపరాక్రమ వైభవంబు వా
రఱమరదకిఁ చేసిన మహాకవిపూజలు, వారికైతలఁ
వఱిలిన యాంధ్రివాఙ్మయ సువాసన లుప్పతిలెఁ గకుప్పలఁ.

వీరభద్రారెడ్డి కోరి కాశీఖండ
మంకితమంది ప్రఖ్యాతివడసె
కోమటిపోలయ వేమన, కాస్థాన
కవియాట నెట్టిన గణుతికెక్కి
ఆంధ్రివాఙ్మైపుణ్య మరసి మల్లారెడ్డి
షడ్చక్రివర్తుల చరితవారిసె
కోమటి వేమన్న వామన శ్రీనాథ
కవులకుఁ కొల్విచ్చి గౌరవించె

"అమరుకము" నకు వ్యాఖ్యాన మతఁడె వ్రాసెఁ
గొమరగిరి వేమనరచించె నమృతమొలుకఁ
బనివడి 'వసంతరాజీయ' మనెడి నాట్య
శాస్త్ర మది తెల్గుతల్లి కాస్థానభూమి.

ఎత్తెఱఁ గెవ్వఁడే కపటకృత్య మొనర్చెనొ కొండవీటిలో
నిత్తఱి రెడ్డిపీకులు నశించిన దుర్గముచూడ నక్కటా!
కుత్తుకనిండ రక్త మొగిఁ గ్రోలి యజీర్ణముచేతఁ జచ్చి యా
కత్తులబావిదయ్యమదె కన్పడుచున్నది రాక్షసాకృతిన్.

మొదట నభిరామయాభిధ మూలమునఁ
బ్రహ్మవిద్య లభించెనంద్రు
ఆకృతజ్ఞత చూపుట కతనిపేరు
పద్యమకుటంబుగాఁ జేర్పఁబడె నఁటయ్య?

రాణి ముక్కనందు రాజిల్లు ముక్కఱి
జంక కేల నీదు సాని గోరెఁ
గోరెఁ బో యదేటి కోరిక యనకుండ
నామె చెంత కెట్లు లరిగి తయ్య!

అడిగినవేళ యెట్టిదొ మహాసతి యీయము దాని నెంతగా
నెడదఁ దలంచెనో "యటులె యిత్తును నావచియించురీతిగా
నుడుగక సల్పు" మంచుఁ జెవినూఁదిన గొప్పరహస్యమేమొయా
తొడవును వేశ్యకిచ్చి తటిఁ దోఁచిన నూత్నవిరాగమెట్టిదో.

మలమూత్రాస్థివపాసిమాంసమద చర్మస్నాయు నిర్మాణమా
లలనాదేహము మోహసంజనకమా లాలిత్యమా నిత్యమా?
కలి మాయంబడి కొట్టుకొంటి ననుచున్ జ్ఞానార్థివై వేల్యతో
"కలికీ! నీకును నాకుఁదీఱె ఋణమింకన్ వీడు" మంచాడుచున్

దీనత్వమ్మొక రూపువొందినటు లందే నిల్చి సాలోచనా
ధ్యానమ్మొక్క క్షణమ్మ్ సల్ప నపుడంతర్వాణి యేమన్నదో
కానీ, కన్నుల నీరు నింపుకొని యాగాముల్ వితర్కింపకే
రాణిన్ మానసదృష్టిఁ గాంచి పరమార్థశ్రీ విలాసార్థివై.

వడివడి నేగి యా వనిత పాదములం బడి మోక్షదాయినీ!
విడువను నీపదమ్ము లిక వేఱొక నేఁ దరియించు మార్గముల్
నొడువు ఫలించునో ములవి నోఁచినవన్నియు నన్ననల్లనం
దడవుచు ముంగురుల్ సతి సుధాసుధురంబుగఁ బల్కెనీకియల్

ఏదీ నేఁ దరియించు మార్గమని నీవిట్లిప్డు ప్రశ్నింపఁగా
మోదంబయ్యెను నాకుఁ జెప్పనది యామోదంబుగా విన్న చో
ఖేదంబుండదు నీకు - రాగలఁడు యోగిశ్రేష్ఠుఁ డాచార్యుఁడా
సాధూత్తంసముఁ గొల్చి దివ్యపథముల్ సాధింపుమో వేమనా!

ఏ నిమిత్తమాత్రు ననుచు భావింతువేనిఁ
గాల మన్నింటి సరిదిద్దఁ జాలునయ్య
అంచు నిన్నుద్ధరించి నీవించినట్టి
భరతనారీవతంసమా నరసమాంబ.

ఔర ! దుర్గంధభూయిష్ఠ మైన చర్మ
భస్త్రి కొఱకెంత వ్యామోహ పడితి ననుచుఁ
గంపలోఁ బడ్డ కాకివై కాలువేళ
దారి దొరకెను శివయోగి దాపుఁ జేర.

శివయోగికి శిష్యుఁడవై
భవసాగరమ్మోఁది సిద్ధివడసిన నీ యీ
శివయోగామృత సంభృత
కవితాగానం బొసంగుఁ గైవల్యమ్మున్.

నివుఱఁ గప్పిన నిప్పునా నెగడునట్టి
మానసిక శక్తులన్నింటి మసి దొలంగ
దివ్య విజ్ఞాన దీపిక తేజరిలుట
సకల ధర్మ్మంబులకు నిది చరమసిద్ధి.

గురురూపంబున వచ్చి యీశ్వరుఁడె నీకుఁ బోధగావించెనా ?
పరమార్థంబది గాకయున్న నెటులిబ్బంగిఁ మనోసిద్ధియుఁ
సురసామ్రాజ్యము నేలుచుంటివి కవీ! శోభాయమానంబుగా
వెఱఁగౌ నీమహిమంబు నెన్నఁ దరమే వేనోళ్ళ శేషాహికిఁ

తీయని కోర్కులం దనివి తీరక యూరక వట్టి లొట్టులఁ
వేయుచుఁ గాలముం గడపి వృద్ధుఁడవై సుకృతం బదేమియుఁ
జేయఁగఁ జాలనైతినని చింతిలిన ఫలమేమి ? నీవలెం
జేయు మహోమహుండు రససిద్ధుఁడు సిద్ధాపథానువర్తివై.

గురుతర రాజ్యభారమునఁ గుంగి కృశించి నశించిపోవు భూ
వరులకు దక్కునే పరిణవ భావమణీ రమణీయ సౌధ భా
సుర రమణీమణి పరిణయ సూత్రిము? నూటికిఁ గోటికెవ్వఁడో
పురుషవరేణ్యుఁడై పుడమిఁ బుట్టుఁ దరించి తరింపఁ జేయఁగా.

రాజులు రాజ్యభోగముల రాజిలుచో యువరాజు లెంతయో
తేజము మీఱి సౌఖ్యములఁ దేలుచు బాహ్యవిమోహవాహినిన్
రాజిలుచుందు? గాని యిటు రమ్యపదార్థములందుఁ బూర్తిగా
మోజుఁదొలంగఁ దోసికొని ముక్తవరించెడి వారలుందురే?

ఎవ్వడు శాశ్వతం బిచట నెవ్వని కేది స్థిరంబు. దేనిలో
నెవ్వఁడు మేలుపొందు నెది యెవ్వఁడు చెప్పగలాఁడు తాపసీ!
దివ్వె వెలుంగుచుండఁగనె దేహగృహంబున నాత్మరూప మిం
కెవ్విధి నున్నదో తెలియుటే నరజన్మకు మోక్షసిద్ధిరా!

లోకుల కృత్యముల్ మనసులోఁ దలపోసి యథార్థమెట్టులే
వాకొనఁ జెల్లదాయని యవారితలీల నమాయికత్వమ
జోకటి బాపి జ్ఞానకళ సృష్టియొనర్చిన ధాతవే నమో
వాకములయ్య నీకు జనవందిత! వేమనయోగిపుంగవా!!

కొండలు పిండిసేతుమను కోవిదు లెల్లరు నీదు ముందటన్
బెండులువోలెఁ గన్పడిరి బేలల మోసముచేయు మాటలన్
ఖండనసేయు వేళల నెగాదిగఁ జూచిరి సత్యధర్మ వా
క్పాండితికుబ్బి భక్తి మెయి బాగుగమొక్కిరి నాఁడు నాఁటికిన్.

ఇచ్చకమాడఁగోరి స్తుతియించుట నామది కింతయేనియున్
నచ్చదు నచ్చెనా గుణగణంబుల మెచ్చక మానమాన్యులన్
ముచ్చటగా నుతించి కడుమోదము వొందని వాక్కువాక్కె నీ
యచ్చపు బ్రహ్మ తత్త్వమున కంజలి పట్టెదనయ్య వేమనా!

విద్యాహీన నికృష్టలోకమిపుడీ వేఁవాంత విజ్ఞాన మై
వేద్యంబుం జవి చూడలేక వెలియై విశ్వాసమున్వీడి సం
పాద్యమ్మొక్క ధనమ్మొయంచుఁ దలఁపంబ్రాపించునేయాస్థితుల్
సద్యస్కాల సుఖాభిలాషులకుపజ్ఞాభాగ్యమెట్లబ్బురా ?

గూఢమైన విద్య గురుముఖమ్మున నేర్చి
స్వానుభవము కొఱకు శ్రమ మొనర్చి
నిన్ను నీవ తెలిసికొన్న ధన్యుఁడవన్న
విశ్వవినుతచర్య ! వేమనార్య !

కోర్కితీవలన్ని కూకట్రివేళ్లతోఁ
బెళ్లగింపఁబడిన యుల్లమగుట
నలలుపుట్టనట్టి జలనిధివలె నుండు
నీ మనంబు నిభృత నిశ్చలముగ.

భోజరాజేంద్ర ముఖతేజమును గనుగొన
సంస్కృత కవిత్వమును జెప్పఁజాలిరంట
అట్టులే మిమ్ము దర్శించినంత నాకుఁ
దెనుఁగు లోకోక్తులం బల్క మనసు గలిగె.

సూక్తులు

అవధూతా ! భవదీయదర్శన విశేషాహ్లాద ముగ్ధుండనై
శ్రవణానందముగా రచింతుఁ దమపేరం గొన్నిపద్యంబులీ
భవమందింతకుమించి చేయఁగల సేవాధర్మమొండేది ? నా
కవనమ్మ్నా కృతిరూపమై సుకవితా కళ్యాణముల్ గూర్చుతన్.

చీకు చింత లేని చిన్మయ సూత్రముల్
ప్రజలకెల్ల బోధ పటుపఁ దలఁచి
వేమనఁగ యోగి వెలసె నాంధ్రావనిఁ
బూజలిడుఁదు పుణ్యపురుషులార !

ఆట వెలఁదియయ్యు నర్థమొంతేఁగల్గి
నీ మహాస్తువలన నిజము పలికి
మోహబుద్ధివీడి మోక్షంబుఁ జూపెరా
విశ్వవినుతచర్య ! వేమనార్య !

అచలవిద్య తప్ప సన్యవిద్య లవెల్ల
పొట్టకూటికొఱకుఁ బుట్టెననుచు
నొట్టుపెట్టినట్టు లుగ్గడించితివయా
విశ్వవినుతచర్య ! వేమనార్య !

ఆత్మతేజమెఱిఁగి యచలుఁడవౌ నిన్ను
లోకజాలమెట్లు లొంగదీయు
సూర్యుఁడున్న చోటఁ జొచ్చునా చీఁకటి ?
విశ్వవినుతచర్య ! వేమనార్య !

ఎఱుక లోకమెఱుఁగు నెఱుఁగదు తన్నుఁదా
జీవి తెలియ లేఁడు జీవకళను
దనముఖంబు తనకుఁ గనఁబడు చుండునా ?
విశ్వవినుతచర్య ! వేమనార్య !

దిగినకాదె లోఁతు తెలియును నీటిలోఁ
దినయంతగాదె తెలియు రుచులు
ననుభవించు నతఁడె యచలతత్త్వ మెఱుంగు
విశ్వవినుతచర్య ! వేమనార్య !

అబ్ధివంటిది పరమాత్మయందుఁ బుట్టు
నలలవంటివి జీవాత్మ లరసిచూడు
కాననంతట నిండినవాని నీశు
లేఁ డనుటకంటె మూర్ఖ్యము లేదు జగతి.

సృష్టింపబడిన జీవుఁడు
సృష్టిను జేకొనుయోగసాధనపరుఁడై
దృష్టిని భ్రూమధ్యంబున
స్పష్టముగా నిలుపవలయు శమదమరతుఁడై.

తనదు దేహంబులోపలఁ దజ్ఞిచిచూడ
నాత్మరూపుఁడుగా దేవుఁడమరియుండ
బయట నెందెందో కలఁడని పఱుగులిడుట
వెన్నయుండఁగ నేతికి వెదకినట్లు.

ఐహికానందమే పరమావధియని
యాత్మజిజ్ఞాసచే బ్రహ్మమందలేక
కనఁబడని దేవుఁడెచ్చటఁ గలఁడటంచుఁ
బలుకు దుర్మార్గులెండలో పగ్రిబలినారు.

దేవుడుండఁ డొక్క- దేవాలయమునందె
దేవుడుండు సకల జీవులందు
దేవుఁడున్న తనువు దేవాలయముకాదె?
విశ్వవినుతచర్య! వేమనార్య!

మతముపేర తోడిమనుజులఁ గ్రిందికిఁ
ద్రొక్కఁదలఁచుచుండు ద్రోహులెల్ల
దివ్యపథముఁజూపు దేవతలౌదురా?
విశ్వవినుతచర్య! వేమనార్య!

మతము బోధించురీతి జీవితము నడుపు
మానవుండొక్కఁడైనను గానరాఁడు
మతవిరోధ పిశాచముల్ మానుమనుల
ఘోరకృత్యాలు కొంపలఁ గూల్చుచుండు.

ఫాలభాగమందు బాగుగా వెలుగొందు
ఈశు శ్రీశు స్వప్రకాశుఁజూచి
సృష్టిమర్మమెఱుఁగు దృష్టయే వేదాంతి
విశ్వవినుతచర్య ! వేమనార్య !

ఆసనముల వలన నారోగ్యమును బొంది
యోగమొఱిఁగి దివ్యభోగ మొఱిఁగి
హాయిచెందువాఁడె యఖిలతత్త్వజ్ఞుండు ॥విశ్వ॥

అనుభవమున జ్ఞాన మార్జించి సంసారి
ఓర్పు నేర్పు లెన్నో ఉగ్గడించు
రాజయోగిమాట రతనాలమూటరా ॥విశ్వ॥

ఇతర దేశములకు నీ దేశమునకును
మతము వేఱు దాని మహిమవేఱు
కర్మభూమియందు మర్మముల్ పెక్కురా ॥విశ్వ॥

పొగడుచున్నవానిఁ బోషింపఁజూతురు
తప్పులెన్ను వారి దరికిరాకు
ఉన్నమాటయన్న నులుకెక్కువౌగదా ॥విశ్వ॥

ఆశయెంతయున్న నంతకష్టముగల్గు
దృప్తియున్న సుకము ప్రాప్తమగును
ఊప్పొఁదినిస కొలఁది దప్పిక పెరుగదా ? ॥విశ్వ॥

పిసినిగొట్టుచెంత పసిఁడి బొచ్చెంబున్న
ననుభవింప నేరి కనువుపడును
ఉదధిజలము త్రాగ నుపయోగపడునయా? ॥విశ్వ॥

స్వార్థరహితమైన సత్యప్రబోధక
గ్రంథమొకటిచాలు కవిరచనకు
బెక్కుకాలకంటె నొక్క రత్నము మేలు ॥విశ్వ॥

ఒక్కవిద్య నొకరుఁ డుత్తీర్ణుఁడయ్యె వే
రొక్కవిద్య నతఁడు మొక్కపోవు
జలముమీఁద బండ్లు సాగి పో నేర్చునా? ॥విశ్వ॥

రచ్చకెక్కువాఁడు రాజుకాఁ దగియుండె
నింటనుండువాఁడు హీనుఁడయ్యెఁ
గాసకాలమంద్రుఁ గర్మములు మాఱునా? ॥విశ్వ॥

సంధ్యవార్చెదమని చదువుచు మంత్రముల్
మనసు వాంఛలందు మసలఁ జేసి
ముక్కుపట్టుకొనిన మోక్షంబు కలుగునా? ॥విశ్వ॥

నిలువుబొట్టుఁ బెట్టెఁ జెలువుగా శ్రీహరి
యడ్డబొట్టుఁ బెట్టె నబ్జజుండు
తండ్రికొడుకులకిటు తగవేల పుట్టెనో ॥విశ్వ॥

చదువులేని భార్య చదువుకొన్న మగండ్రు
కాపురంబు నెన్ను గదుపఁ గలరు ?
ఏటికీడ్వదున్న యెద్దెండకీడ్వదా ? ॥విశ్వ॥

మగనిమాట కెదురు మాటాడునది యాలె
యాలుకాదు నల్ల తేలుగాని
నరునకంతకంటె నరకంబు లేదురా ॥విశ్వ॥

పుట్టమీఁదఁ దేలు కుట్టిన నాగన్న
మయమటంచుఁ బల్కు మనుజులెల్ల
మంచి చెడ్డలరసి మాటాడఁజూతురా ? ॥విశ్వ॥

కలఁత లెసఁగు నింటఁ గలిమి యెంతేనున్న
సుఖముమాట నిండుసున్న సుమ్మి
పోరులేని కూడు బొక్కెడు చాలదా ? ॥విశ్వ॥

తానె యధికుఁడంచుఁ దలపోసి పేనల
బుద్ధిమాలి తోఁకసిపుచ్చరాదు
సింహమునకు మేలు చిట్టెలుక సేయదా ? ॥విశ్వ॥

ప్రకృతియందుఁ గల్గు ప్రతి జీవికి గుణంబు
జన్మమందె కొంత జననమగును
దుమ్మచెట్టుముల్లు తొలుతనే పుట్టదా ? ॥విశ్వ॥

ఇష్టులైనవారి దుష్టచరిత్రముల్
కప్పిపుచ్చఁ దలఁచు ఖలుఁడు, కాని
లోకమెల్లమూయ మూకుఁడు దొఱికునా ॥విశ్వ॥

లచ్చిగల నరుండు లక్షభోగములొందు
లేనివాఁడు పొందలేఁడు జగతి
ఈఁకలున్న పక్షి యెగురదా స్వేచ్ఛగ ॥విశ్వ॥

జగతి నెప్పుడైన జ్ఞానబలంబుచేఁ
బశుబలము జయింపఁ బడును సుమ్ము
కత్తిపోటుకంటెఁ గలము పోటెక్కుఁడు ॥విశ్వ॥

సంఘముద్ధరింప సజ్జనుల్ కృషిసల్పఁ
దులువతోలఁగఁ బనులు నిలువఁబోవు
సన్నికల్లు దాఁచ జరుగదా పెండిలి ? ॥విశ్వ॥

తనువు నిచ్చేఁ దనదు చనుబాలఁ బోషించె
గుణము లెఱుఁగజేసె గురుని జూపెఁ
తల్లి కంటె పూజ్యదైవ మింకెయ్యది ॥విశ్వ॥

అధిపు నండఁజేరి యల్పుఁడైనను జాల
గొప్పవాని తెఱఁగు గోచరించుఁ
దామరాకు నీరు తళతళ మెఱియదా ? ॥విశ్వ॥

ఎన్ని మహిమలున్న నెట్లుపోషించిన
దనువు తికముగాదు ధరణిపైని
నీటి మీది బుడగ నిలుచునా చిదుగక ? ॥విశ్వ॥

పేదవారిగోడు ప్రేమతో నాలించి
యిచ్చునట్టి దాన మెట్టిదేని
వాడియున్న చేని పైఁబడు వానరా ॥విశ్వ॥

అల్పఋణము చేసి యధికుఁడు సిగ్గొందు
హీనుఁ డెంత యప్పునైన సేయు
నిండ మునిఁగినంత నుండునా చలిబాధ ॥విశ్వ॥

కఠినుఁడైన నెమటిఁ గల మాట పల్కెడు
వాఁడు హాని సేయఁబోఁడు ప్రజకు
నటిచునట్టి కుక్క కటిచునా యెప్పుడైన ॥విశ్వ॥

స్వార్థపరుఁడు తనదు సౌఖ్య మన్వేషించుఁ
బరుల కష్టమునకు బాధబడఁడు
ఎద్దు ఫుండుఁ గనిన నీఁగకు జాలియా ? ॥విశ్వ॥

మగనిఁదోసి అంకుమగని గూడిన దాని
పొత్తుఁ గోరదగునె ? చిత్తముచెడ
కుక్కముట్టుకొనిన కూటికాశింతురా ॥విశ్వ॥

క్షేత్రమెఱిగి విత్తు పాత్రమెఱిగి దాన
మనిరి పెద్దవార లది నిజంబు
జలధి వానకురియ ఫలమేమి కలదురా ? ॥విశ్వ॥

అల్పుఁ డామువొరసి యధికుల డీకొన్న
తాను హానిపొందుటే నిజంబు
తగరు కొండకెదురు తాఁకిన చందమూ ॥విశ్వ॥

కాలమెట్టిమాల్పుఁ గలిగించు చుండిన
నడ్డుపెట్ట నెవ్వఁడవ్వుఁ డగును
ఏటివఱదనావ నేకికిఁ దరమయా ? ॥విశ్వ॥

మద్యసేవకంబె మాయజూదముకంబె
దురదకంబె నోటి దురుసుకంబుఁ
జిగురుటమ్మ్రిగూర్చు చిక్కులు పెక్కురా ॥విశ్వ॥

ద్రోహినెంత ప్రేమతో నాదరించిన
వాని సహజగుణము వదలఁడెందుఁ
బాలుపోయఁ బాము పాయునా విసమును ? ॥విశ్వ॥

సుదతిఁ బెండ్లియాడి ముసలి కులికిన
ననుభవింప నెట్లు లవ్వుఁడగును ?
దంతపటిమ తొలఁగఁ దములసు సేయునా ! ॥విశ్వ॥

లోకమాన్యులైన లోకుల గుణములు
బాల్యమునను కొన్ని బయటఁ బడును
బూవు పుట్టఁగానె తావులు చిమ్మదా ? ॥విశ్వ॥

షండుఁడని యెఱిఁగి చక్కని చుక్కయూ
కన్యనేల యంటఁగట్టవలయు ?
బోసినోటికుక్క బొమికలు గొఱుకునా ? ॥విశ్వ॥

స్వల్ప భేదములను సవరించుకొనలేక
వనిత మెట్టినిల్లు వదలుటన్న
పట్టుఁగొమ్మ విడిచిపెట్టిన విధమురా ॥విశ్వ॥

పల్లెఁబుట్టి మల్లె యిల్లాలి తలనెక్కి
నడవిమల్లె రాలి పుడమిఁ బడియె
జనులకూర్మి దక్కి ఘనుఁడును ఘనుఁడౌనె ? ॥విశ్వ॥

అన్నియున్న వేళ నందఱుం జుట్టలే
లేనివేళ నొండుఁ గానఁరాఁడు
ఇంట బెల్లమున్న నీఁగలు ముసరవా ? ॥విశ్వ॥

బాలురాఁడదగిన భావముల్ గమనించి
యాడవలయు మించి యాడరాదు
పిన్ననోటికేల పెద్దపెద్ద పల్కులు ॥విశ్వ॥

దుష్టబుద్ధియైనఁ గష్టముల్ గలవేళ
దీనరక్షకుండు దేవుఁడనుచు
పెన్నదాటువఱకుఁ బెమమాళ్ళ సేవరా ॥విశ్వ॥

కలిమి లేమియైన చెలుములు పగలైన
మంచివాని గుణము మాఱిదెపుడు
గట్టిరంగు గుడ్డ కగ్గునా యుదికిన ? ॥విశ్వ॥

ఇంత పదవియున్న నెగిరిపడెడువాఁడు
పెత్తనంబు తొలఁగ తొత్తెయగును
గోఱిలూడఁ బెఱుక తీరదా యహిభీతి ॥విశ్వ॥

అలరువేళకంటె నాపదలందింక
నుత్తముల గుణము మహోజ్జ్వలమగు
కరగినంతఁ బసిడి కసటెల్ల వాయదా ? ॥విశ్వ॥

మందపుందు సరకు మాణిక్యముగనున్న
నప్పునిత్తుమన్న నడుగరెవరు
కడుపు నిండినంత గారెలు చేదురా ! ॥విశ్వ॥

పనికిరానివారలని తోఁచినను బంధు
వులను వీడి వృద్ధిపొందలేవు
పొట్టుతీసివేయ మొలకెత్తునా గింజ ? ॥విశ్వ॥

మేలుకోరువాఁడు మిత్రుఁడు — భర్తకోఁ
గష్టసుఖము లోర్వఁగలది గృహిణి :
కూడుపెట్టువాఁడు కూరిమి కొడుకురా ॥విశ్వ॥

ఎండవాన లనక పండించి ధాన్యముల్
తిండి కలుగఁజేసె దేశమునకు
రైతుకంటె లోకరక్షకుఁ డెవఁడయా ? ॥విశ్వ॥

గర్భశత్రివైనఁ గాలాను గుణియాచు
నుపకరించు మనకు నొక్కొక్కయెడఁ
గాకి గూఁటిలోన కోకిల పెరుఁగదా ? ॥విశ్వ॥

సమయమెఱిఁగి రాజసము వీడుటే మేలు
బిట్టుగాలివాన కొట్టునపుడు
తుంగ వంగి బ్రిదుకఁ, ద్రుంగదా పెన్వేము ॥విశ్వ॥

శీలవంతు నొక్క చెడ్డ మాటాడిన
కలఁత నొందు హృదయ కమలమందు
నెత్తురున్న చోట నొత్తిన నొప్పికా ! ॥విశ్వ॥

పాపభీతి కలిగి వర్తించు మానవుల్
జమునకైన నేల జడిమ వలయు
నిప్పు పట్టుకొనక నీచేయి పొక్కునా ? ॥విశ్వ॥

అన్న వస్త్రములకు నధిపతు లిద్దలు
కర్షకుండు వసన కారకుండు
వారి మేలు కోరవలదొక్కో సుజనులు ॥విశ్వా॥

సజ్జనుండు గొప్ప స్థానమున బొందు చోఁ
బలువ తూలనాడ ఫలము దేమి ?
ఏన్గునెక్కి కుక్క కెవ్వఁడు భయపడు ? ॥విశ్వా॥

నిన్ను నీవ పొగడుకొన్న లాభంబేమి ?
పసుల మెప్పు వడయ ఫలము గలదు
స్వకుచ మర్దనమున సంతోష మొదవునా ? ॥విశ్వా॥

తిట్టు నట్టి నోరు తిరిగెడి కాలును
నూరకుండఁ గలవె ? యొక్కటుణము ?
దాన మిచ్చు చేయి దాఁచిన దాగునా ? ॥విశ్వా॥

మోహనాంగి తన్ను ముదముతోఁ దిలకింప
భ్రమ జనించు నెంత వానికైన
గాలి గొట్ట జ్యోతి కదలక నిలుచునా ? ॥విశ్వా॥

స్త్రీల తోడి పొత్తు చిత్తంబు చెఱచును
ధాతకైన వాని తాతకైన
నినుపముక్క లాగదే యయస్కాంతము ॥విశ్వా॥

ఆస్పకంటిపుమ్మ యధిపతికే హాని
యీడ్పుకాళ్ళ తల్లి యింటికిఁ జెఱు
పోప్పులేనివార లూరికే చేటురా ॥విశ్వ॥

అతి రహస్యమైన యాత్మీయ విషయము
స్త్రీల చెవిని వేయఁ జిక్కఁ లొదవు
పువ్వుఁబోణి నోట నువ్వులు నానునా ? ॥విశ్వ॥

అందమైనవాఁడ ననుకొని సాధ్వుల
చెనకెదేని మిగుల చేటుగలుగు
ఇంద్రునంతవాఁడె యిగిలింపఁడా పండ్లు ? ॥విశ్వ॥

జవ్వనంబు మనకు శాశ్వత మనుకొని
వృధయొనర్చుకొన్న వ్యధజనించు
గిట్లుపొర్లు వరద కలకాలముండునా ? ॥విశ్వ॥

యౌవనమున ధనము నార్జించి చివఱికు
నిలువచేసికొనక కలదె సుఖము
దాహమైన యపుడ త్రవ్వెదవా బావి ? ॥విశ్వ॥

ఇల్లె తనకు గొప్ప యిలువేల్పుగా నెంచు
దేబె విశ్వమెట్లు తెలియఁ గలఁడు
బావిలోని కప్ప పరికించు నె జగంబు ॥విశ్వ॥

మంచికొంతకు మనము మనసారఁ బనిసేయఁ
జెట్టువుట్టు కొన్ని పట్టులందు
సమృతమునకుఁ దనివ హాలాహాలము గల్గె ॥విశ్వ॥

కపటి కానివాఁడు కసరి పెల్లాడిన
నుల్ల మంతలోనఁ జల్లఁబడును
నిప్పుకంటివేల్పె నీటిని దాల్చెరా ॥విశ్వ॥

సహజ కవికి గొప్ప సాహిత్య మబ్బిన
అతని కళను జెప్ప నలవి యగునె?
జాతిరత్నమునకు సానబట్టిన భంగి ॥విశ్వ॥

పుట్టుగ్రుడ్డి లోక మెట్టు చూడఁగలాఁడు
పంగువెట్లు కొండ క్రాఁకఁగలఁడు
మూఢమానవులకు ముక్తి లభించునా? ॥విశ్వ॥

ప్రాణమున్నవఱకె ప్రాణి సౌందర్యమ్ము
ప్రాణమూడఁగ శ్వె పాడువడును
పంజరంపుఁ జిలుక పారిపో నేమగున ॥విశ్వ॥

చచ్చువాఁ డొకండు చావక భారత
సంగరంబుఁ గూర్చి చచ్చె శకుని
రాచపీన్గ తోడు రానిది బోవునా ॥విశ్వ॥

తప్పులేనివాని దండింపఁ జూచిన
దైవమహిమ నదియ తప్పిపోవు
ఎప్పుడైనఁ జెదలు నిప్పున కంటునా ? ॥విశ్వ॥

ఎట్టికూలిరు నైన నెఱిఁగి విమర్శింప
దండిగుణము లేవొ యుండవచ్చు
నత్తలున్న వాఁకి ముత్తెములుండవా ? ॥విశ్వ॥

ఆత్మరక్షణమున కనుగైన కఠినత
లేకయున్నఁ జెనకు లేకిలైనఁ
గట్టలేనివాని గొట్టియుం గఱవదా ॥విశ్వ॥

ధూర్తవినయమునకుఁ దూఁగాడి మేల్సేయ
నెంతొకీడు దలఁచు హితున కతఁడొ
సొమ్మ్మాదిన్నవాఁడు తొమ్మ్మగుద్దిన యట్లు ॥విశ్వ॥

తల్లిదండ్రి లింత తప్పుసేసిన తోన
నడ్డగింపవచ్చు నాత్మజుండె
అగ్ని, చేవుఁగైన నడరిన నార్పమా ? ॥విశ్వ॥

పలువ పరిహసింపఁ దలపడియుండ నీ
వూరకున్న దైవమూరకొనదు
కావలసిన పనిని గంధర్వతతిసేసె ॥విశ్వ॥

శైశవంబునుండి సరిగ శిక్షింపక
పెనుకఁ జూతుమనుట వెట్టితనము
గోటఁబోవుపనికి గొడ్డలివలయునా? ॥విశ్వ॥

ఒకరి మేలుచూడ నొల్లక యితరుల
చెఱుపఁదలతుఁ వేని చెడెనవీవు
జింకఁజంపఁ గుట్రజేసి నక్కయెచచ్చె ॥విశ్వ॥

ఘోషయాత్రకేగె ధురరాజు ధీవిగాఁ
బరిభవింప నెంచి పాండవులను
దానొకండు దలఁప దైవమొండు దలంచె ॥విశ్వ॥

తనదుశక్తి మించి పనిసేయఁ దలపడ
నృపునకైనఁ గల్గు నపజయంబు
ఉక్కు కత్తియైన మొక్కలు పోవదా? ॥విశ్వ॥

ఐకమత్య మనెడి యాయుధమున కీహ
లోకశక్తులెన్నో లొంగిపోవు
పోరునష్ట మెపుడు పొందులాభముకదా ॥విశ్వ॥

ధర్మమాడు వలఁతి నిర్మలజ్ఞానియే
పిన్న పెద్దతనము లెన్న నేల?
కర్ణుకంటె సభ వికర్ణుని మెచ్చదా? ॥విశ్వ॥

అదనెఱింగి పలుకు నధికారివాటుకు
రెండువైపులందు నుండు పదను
నృపులతోడి పొత్తు నెత్తురుకూడురా ॥విశ్వ॥

తత్త్వమరసి మనము తగినటు మాటాడ
దుష్టుడైన మనకు నిష్టుడగును
నాగమైన, నాడు నాగస్వరం బూదు ॥విశ్వ॥

కార్యసాధనంబ కాంక్షించువార ల
ల్పాల్పులైన పూజ్య డనవలయును
గండ కొఱకు నక్క కాకిని బొగడదా ! ॥విశ్వ॥

ఎపనినైనఁ జంక నిరికించుకొను తతి
సూత్రమెఱిఁగి చేయ సుఖము కలదు
ముక్కుత్రాడు లాగ మోమూపదా యెద్దు ? ॥విశ్వ॥

ఎఱిఁగినట్లు లెమ్మట నిచ్చక మాడుచు
సమయమబ్బ హాని సల్పునొకఁడు
కన్ను తగులు పుల్లఁ గనిపెట్టి తిరుగరా ॥విశ్వ॥

అన్నియున్న వార లాకులోఁ బిందెల్లై
యణఁగి మణఁగి యుండు రబ్బురముగ
ఫలవిశిష్టశాఖ బహునమ్రతను జూపు ॥విశ్వ॥

ఏదిసేయఁగోరి యెవ్వాఁడు పెడలినం
గలిమిగల గృహంబె కాననఁబడును
కాయలున్న చెట్టు చాయను జూడరా ॥విశ్వ॥

ఉత్తముండు పొందు నుపకారమింతైన
గొప్ప ప్రతిఫలంబె కూర్చు మరల
గంపెడీయ నిలకు గరిసెడు మనకిచ్చు ॥విశ్వ॥

సరసుఁ డొకొక్కతఱి పరమార్థమున కేగఁ
బ్రతిఫలంబు కీడు ప్రాప్తమగును
స్మరుఁడు పూలువేయ హరుఁ డగ్నిఁ జిమ్మఁడా? ॥విశ్వ॥

పతిత జనుల కొఱకుఁ బ్రాణ మిచ్చిన యట్టి
ధీరపురుషవరుల దివ్యచరితఁ
బ్రోదిసేసి రోళ్ళ రోకళ్ళ బాడరా? ॥విశ్వ॥

బ్రతికియున్న వేళ వ్యర్థుఁడుగానున్నఁ
జచ్చినపు డొకింత మెచ్చు జనము
ఊన్న లిక్కఁ, యదియ యూరేగఁ గొడవలి ॥విశ్వ॥

ఆత్మ తత్త్వవేత్త యజ్ఞాని ననువుగ
నంకె కీడ్చి ఫలము నందఁ గలఁడు
గంత గట్ట నెద్దు గానుఁగఁ ద్రిప్పదా? ॥విశ్వ॥

తూలనాడితైన మేలుచేయఁ దలంపఁ
దెలివి లేనివాఁడు నిలువ లేఁడు
చెపరఁ గొట్ట పశువు బెదరి పోకుండునా ? ॥విశ్వ॥

వలయు దానికొంతకుఁ బనిసేయకుండి త
త్ఫలముఁ బడయఁ గోరఁ గలుగఁ గలదె ?
విత్తకుండఁ గోయ వెడలిన చందమా ॥విశ్వ॥

పుట్టుపేదయైన భోజనసౌఖ్యంబు
పాడియున్నఁ గొంత పడయవచ్చు
నఱువదాఱుకూర లావుచంటఁ గలవు ॥విశ్వ॥

ఇష్టమైన పనియు యిత్తుమం చడిగినఁ
గష్టమైన పనికిఁ గడఁగఁ డెవఁడు
ఎద్దునడిగి గంత నెవ్వఁడు కట్టురా ? ॥విశ్వ॥

కలుషమతులకెందుఁ గాలంబు గాలమే
నీతి లేనిచోట నిలువఁదగదు
చేతగానిపనులు చేయుట రోతరా ॥విశ్వ॥

ఊర్వి నేలఁదగిన యున్నతోద్యోగియే
లంచగొండి యగుట లక్షణంబె ?
కంచె చేనుమేయఁ గాపేమి చేయురా ? ॥విశ్వ॥

ధనమొసంగువాఁడె ధవ్యుఁడని భావించు
గణిక కెవనియందుఁ గలుగు ప్రేమ
పలువురేగు బాటఁ బచ్చిక పుట్టునా ? ॥విశ్వ॥

ఎఱుక లేక యెవరొ యెద్దిని నన్నను
గాటగట్టు మనెడి ఘనులు గలరు
భావదాస్య మెంత పనికిమాలినదయా ॥విశ్వ॥

నీచుచెంత జేరి నీతులు దెల్పిన
నాదరింపకెంతో యపహసించు
మోటువాని కిడిన మొగలిపూ చందము ॥విశ్వ॥

చంకబిడ్డలేని చక్కఁదనంబేల
యనుభవింప లేని యాస్తి యేల
బుధుల మెప్పెఱుఁగని పురుషజన్మ మదేల ? ॥విశ్వ॥

మెఱివుతోడసాటి మిణుగురుపుర్వానె
పండితునకు దీటు పామరుండె
యాత్మశక్తితోడ నన్యశక్తి సమంబె ? ॥విశ్వ॥

మాతృభాషలోన మంచి పాండితి లేక
యితరభాష వేగ్రహింపఁ గలవె ?
నేలవిడిచి సాము నేలచేయఁగవలె ? ॥విశ్వ॥

ఊరుగాని యూర నోరూరఁ జేసిన
తెలుఁగు పలుకుతీరు తియ్యఁదనము
తెనుఁగువారికేమొ తేలిక యయ్యెరా ! ॥విశ్వ॥

కావ్యశిల్పమునకుఁ గళఁగూర్చునది ధ్వని
దానిబాహ్యతనువు తగిలినశైలి
రెండు పక్వమైన నుండదా పెన్నిధి ॥విశ్వ॥

మామపెత్తనంబు మర్యాదచిహ్నము
మగనిపెత్తనంబు మగువసుకము
అత్తపెత్తనంబు కత్తులబోనురా ॥విశ్వ॥

ఆత్మలేనివారి కైశ్వర్యములనిచ్చి
మంచివారినోట మన్నుగొట్టు
మాయదారిబ్రహ్మ మతమేమి మతముగా ॥విశ్వ॥

మధ్యవచ్చు గుణము మాన్పవచ్చునుగాని
సహజగుణము మాన్ప జాలరెవరు
కుక్కతోఁక నెవఁడు చక్కజేయఁగనేర్చు ॥విశ్వ॥

ఒకరికొకరు సాయ మొనరించుకొనఁదగు
నండలేని యూర నుండఁదగదు
తల్లిలేని బిడ్డ ధరణి కెక్కువకదా ? ॥విశ్వ॥

ఎన్నో సుగుణములకు నిక్కియూ సజ్జను
స్వల్పదోషమొండు సరకుగొనరు
ఒక్కటైనిమచ్చ లెక్కకు వచ్చునా ? ॥విశ్వ॥

గొప్పవారిలోని గొప్పతనంబును
గొంచె యెట్లు తెలిసికొనఁ గలండు
కమలమిచ్చు మధువు, కప్ప గ్రహించునా ? ॥విశ్వ॥

తనదు విషయ మెటఁగి తనపయి యధికారి
కోరుకొన్న మేలు కూర్పఁబోఁడు
అడుగకున్న బువ్వ యమ్మాయుం బెట్టునా ? ॥విశ్వ॥

సహజశక్తి లేని చవట బా గొనరింప
వలనుపడునె యెట్టి వానికైన ?
పటమునఁ గల దంతి పనికివచ్చునె యొక్క ? ॥విశ్వ॥

నెమిలితోఁక విప్ప రమణీయముగ నుండు
కూఁతవేయ మిగుల రోఁత పుట్టు
ఒప్పులన్ని యొకట నొనగూడవా యేమి ? ॥విశ్వ॥

మాయ మనకు లొంగ మార్గమెయ్యది లేదు
యోగసాధనం బదొకటి తక్క
అద్రివంటి యేన్గు కంకుశమనభీతి ॥విశ్వ॥

పండితునకుఁ జేత భారతమున్నట్లు
వర్ష్యమడుగనేమి వాకొనునయ ?
నరపతి మొలకత్తి క్రూరకర్మ కనువౌనె ॥విశ్వ॥

అధికబలుఁడుగూడ నల్పునిచేతిలోఁ
జిక్కుపడి కృశించు నొక్కకయెడఁ
జెవినిగుట్టునీఁగ సింగమేమియొనర్చు ॥విశ్వ॥

అనుభవజ్ఞుఁడైన యద్వైతగురుఁజేర
శిష్యుఁడట్టిఁడైన సిద్ధిఁబొందుఁ
బుసవేది యినుము బంగారుసేయుదా ॥విశ్వ॥

కొఱఁత లేనివాఁడు కోటికొక్కఁడు లేఁడు
కొన్నియున్న నేమొ కొన్నిలోటు
లందమైన మోమునగలసు నా తావితో ॥విశ్వ॥

ఆతతాయియైన నాత్మరక్షణఁ గోరి
చేతులెత్తి మ్రొక్కఁ జిదుమఁ దగదు
అభయహస్తమిచ్చి యాదరించుఁ బో మేలు ॥విశ్వ॥

శక్తియున్నయపుడ సాధించి ధనమది
వెచ్చపెట్టుప్రజలు మెచ్చుపనికిఁ
బోవునపుడురాదు పుచ్చినవకైన ॥విశ్వ॥

ఆత్మదేశమందు నంతికలహమున్న
నితరుఁడోర్చి నెత్తి కెక్కఁగలఁడు
పిట్టపిట్టపోరు పిల్లిదీర్చినరీతి ॥విశ్వ॥

బ్రహ్మపురముఁ జేరి పరమసుఖంబంద
ననుభవంబు లెన్నొ యాడుచుందు
ఊకుఁ జేసు దారు లుండవా పెక్కులు ॥విశ్వ॥

సాధువరులు మోక్షసామ్రాజ్యమును వీఁడి
వ్యర్థరతులఁ జిక్కుపడరు, హంస
గంగవదలి బురద కాల్వకుఁ బోవునా? ॥విశ్వ॥

వేరు లేనిచెట్టు విశ్వంబువ్యాపింప
రూపు లేనిపోతు పాఱిపునంది
గూడు లేని పెంటి గుఱ్ఱిన్ని పెట్టెరా? ॥విశ్వ॥

తల్లిదండ్రి లెంత చల్లనివారైన
మిట్టిపడెడు సుతులు పుట్టవచ్చు
జలధరములనుండి వెలలనా? పిడుగులు ॥విశ్వ॥

విలువ లేని వట్టి పలువల కడుపున
నుద్ధరించు కొడుకు లుద్భవింతు
మంటిలోన మంచి మణులెన్నొ పుట్టవా? ॥విశ్వ॥

ఘనుల గుణముఁజూచి గౌరవించుట లెస్స
పుట్టువెన్నికోలు పుచ్చరాదు
పంకమందుఁ బుట్టఁ బద్మము నీచమా? ॥విశ్వ॥

రామునంతవాఁడు రాజ్యమున్ విడనాడి
యడవులందు గొప్ప యిడుములందె
నెంతవారికైనఁ జింతలు తప్పునా? ॥విశ్వ॥

అందమైనదాని నాశింతు రెల్లరు
కళనశింప దానిఁ గాంక్షఁగనరు
వాడియున్న పూలు వనితలు దాల్తురా? ॥విశ్వ॥

జగతి నందఱవలె జన్మించియుఁ దామో
లీనుఁడగునె లోకలీలలంచుఁ
బాలఁబుట్టి వెన్న పాలలోఁ గలియునా? ॥విశ్వ॥

కడుపులోని కింత కసరు వోయినఁగాని
స్నాన మొసఁగునట్టి శక్తి వేఱు
మోవు తడియుదేని మొక్కకు జిగిరాదు ॥విశ్వ॥

బిడ్డపుట్టి తనదు దొడ్డ యాశలనెల్ల
వాఁడె తీర్చునన్నెడి వాఁడె వెఱ్ఱి;
మొలక పుట్టినంత ఫల ముప్పతిల్లునా! ॥విశ్వ॥

కృష్ణునంతవాఁడు కేవల భక్తకు
చేలు నాదరించి సిరు లొసంగె
నొడికమైన యెఱుక పిడికెడు ధనమంద్రు ॥విశ్వ॥

సద్గుణంబు లవ్వి జన్మమ్మ్నతోఁ గాక
నడుమఁ బొడమిననుట నవ్వులాట
హంగు విడిసిపోయి రంగు మాఱఁగవచ్చు ॥విశ్వ॥

దాసి నభిలషింపఁ దగదను సైరంధ్రిఁ
గూడఁదలఁచి కీచకుండు మడిసెఁ
బుట్టెబుట్టు బుద్ధి పుడకలతోఁ బోవు ॥విశ్వ॥

మంత్రతంత్రయంత్ర మర్మజ్ఞు లన్నిట
ముందు నిలిచి విజయ మందఁగలరు
ఏది లేనివారి కేదారి లేదురా ? ॥విశ్వ॥

చెప్పువాఁ డొకండు చేయువాఁ డొక్కఁడు
లేకయున్నఁ గలదె? లోకనటన
అంద ఱరద మొక్క నదలించువా రేరు ? ॥విశ్వ॥

తీర్థయాత్ర కతన దేహమ్ము శుద్ధమా
క్షేత్రదర్శనమున నేత్ర మలరు
సాధుసేవనమున సద్భావ మలవడు ॥విశ్వ॥

తనకు హాయిగొలుపు మనుజుని గుణ మొండు
తెలియు టరిది మొఱికు దెలివితేమి
గంద మొలుకఁ బూయ గాడిద యులరునా ? ॥విశ్వ॥

ఆర్యజాతి దైవమైన శ్రీవిష్ణువు
బుద్ధుఁడనెడి పేరఁ బుడమిఁ బుట్టి
అన్యమతము నెందు కతఁడె స్థాపించెరా ? ॥విశ్వ॥

అఖిల ధర్మములకు నాటపట్టనఁ దగు
సత్యనిష్ఠ వొలియ శాస్త్రమేల ?
వ్యాధి విరహితునకు నౌషధ మేలరా ? ॥విశ్వ॥

కావ్యకర్త పడెడు కష్టమ్ము పెఱవారి
కెట్లు తెలియునేర్చి నిట్టిది యని
బిడ్డ నొప్పులెఱ్ఱి గొడ్డురా లెఱుఁగునుఁ ? ॥విశ్వ॥

ఇంటి గుట్టు మట్టు లితరుల కెఱిఁగింప
లగ్గ గలుగనేర దెగ్గెగాని
కడుపు చించుకొన్నఁ గాళ్ళముందఱఁబడు ॥విశ్వ॥

కొండమీఁద నున్న కోఁతైన దిగివచ్చు
ధనము చేతినిండఁ దనరెనేని
డబ్బు లేనివాఁడు డుబ్బుకుఁ గొఱగాఁడు ॥విశ్వ॥

పాంచభౌతిక ప్రపంచకవస్తువు
దేనఁ గలిగె దాన లీనమవును
నీటఁ బుట్టు నప్పు నీటనే గరఁగురా ॥విశ్వ॥

బాధ గురువుచేరి బాధించు నటుగాక
బోధగురువు జ్ఞాన బోధసేయు
గుణము కుదురకున్న గురువేల కాల్పునా? ॥విశ్వ॥

అందగత్తెలైన యాండ్రను విడనాడి
వేశ్య దగిలియుంట వెట్టితనము
పంటచేను దొఱఁగి పరిగ కాసిఁతురా! ॥విశ్వ॥

ఆతఁడొవ్వఁడైన నవగుణ మెంచక
గొప్పగొనము లెన్నుకొనుట లెస్స
పశు వొసంగెనంచుఁ బా లానకుందురా? ॥విశ్వ॥

శుభ మశుభము దెల్పఁ జూఱునఁ గావను
కాకి కెవఁడు సెప్పె లోకవార్త
ఈశ్వరాజ్ఞ దక్క యితరాజ్ఞ లున్నవా? ॥విశ్వ॥

కూడుగుడ్డలంచుఁ గుందెడు నిఱుపేద
నుద్ధరించు మార్గ ముత్తమంబు
దీనజనుల సేవ దేవుని సేవరా! ॥విశ్వ॥

తనదు భోగ మోలిఁ దఱిఁగిపోయె నఁటంచు
దీనవదన మయ్యెఁ దెలుఁగుఁ దల్లి
ఆమెగోడు నరయు నంధ్రులు లేరయా ॥విశ్వ॥

రాజశాసనాను రాగమ్ము సడలిన
నిష్టమైన కరణి నెసఁగు జనము
కట్ట తెగిన నీటి గతు లిట్టలమ్మగు ॥విశ్వ॥

శుభ్రవస్తు వరయ శుచి కశుచికైనఁ
బ్రీతి పొడము నెట్టి భ్రాంతినైన
కంటికింపకున్నఁ గడుఫునకించునా ? ॥విశ్వ॥

ప్రకృతిధర్మమునకు బాహిరమ్ముగ నుండి
యెంతవాఁడు కర్జ మెద్దుకొనఁడు
నింగిఁ బ్రాఁక నెవఁడు నిచ్చెన వేయునా ? ॥విశ్వ॥

కూరిరకమ్మతోడఁ గొంకక స్నేహమ్ము
సేయనేల ? వానిఁ బాయనేల ?
అడుసుదొక్కి కాలు కడుగు టదేలరా ? ॥విశ్వ॥

ఇతరు లెఱుగకుండ నే లంచముల మేయు
వానిలచ్చనమ్ము గానఁ బడును
గంచ మెత్తి దాఁపఁ గండలు దాఁగునా ? ॥విశ్వ॥

బాహ్యవేషములకుఁ బదరి లో గొనముల
నిర్ణయించుటంత నేర్పుగాదు.
నల్ల నావు పాలు తెల్లగా నుండవా ? ॥విశ్వ॥

జ్ఞానదాత నెవఁడు గమనించినాఁ డయా ?
నోరుగలిగి పలుక కూరకున్నఁ
గనులు తెఱిపినూపఁ గాళ్ళఁ బూజింతురు ॥విశ్వ॥

"చిత్తశుద్ధి లేని శివపూజ" లొనరింపఁ
బత్రిచేటుగాని ఫలము లేదు
వట్టియంత్రి మూడ వస్తువు లెటు లబ్బు ॥విశ్వ॥

ఆత్మసుఖము లేని ఐశ్వర్య మదియేల ?
భర్త యెముక లేర్చు భార్య యేల ?
సౌఖ్య మబ్బ నట్టి సంసార మేలరా ? ॥విశ్వ॥

అనధికారి వోలె నధికారి మెలఁగిన
దుష్టశిక్షణంబు దొడర దెపుడు
కుట్టనట్టి తేలు కుమ్మరి పురొ్వాను ॥విశ్వ॥

మయసభఁ దిలకించి మదిఁగుందు కురురాజు
శకుని రెచ్చగొట్టె సమయ మెఱిఁగి
పుల్లవిఱుపు మాట "పుత్రింతలకు" బాట ॥విశ్వ॥

విద్దె గఱపు వాని బెద్దగా నెంచక
గద్దె నెక్కువాని గారవింతురీ
లోకతంత్రమెల్ల నీకియ నున్నది ॥విశ్వ॥

అచ్చుబోసి విడిచినట్టి యాఁబోతయి
తిరుగువాని కెట్లు తిండిదొఱకు
పొక్కలాడకున్న డొక్కాడ నేర్చునా ? ॥విశ్వ॥

దాన ధర్మములకుఁ దావల మైనట్టి
భక్తి యుడిగె నీచశక్తు లెసఁగెఁ
గష్టసుఖము లెన్నఁ గావడికుండలు ॥విశ్వ॥

సరస భావగరిమఁ జవులూఱు కావ్యముల్
చదువ వేడ్కపడును సరసుఁ డెపుడు
తమ్మితేనె గ్రోలఁ దుమ్మెద చనుదెంచు ॥విశ్వ॥

ఆశ లేనివాఁడె యీశుఁడు ధరలోనఁ
దృప్తియున్నవాఁడె ధీరవరుఁడు
దీక్షబూనువాఁడె దక్షుఁడన్నింటను
వినయపరుఁడె తత్త్వవిదుడు వేమ !

ఆఱుగురు శత్రువులనోర్చి యాశవదలి
యఖిల జీవులు తనవంటివని యెఱింగి
నిర్వికల్పసమాధిలో నిలిచియుండు
బ్రహ్మనిష్ఠాగరిష్ఠుఁడే బ్రాహ్మణుండు.

సూర్యు డగ్గలుచున్న చో సోముకళలు
తరిగిపోయెము చందాన తత్త్వపరుల
మనసు పరమాత్మ దృష్టిపై మరలెనేని
విషయవాంఛలు క్రమముగా వీగిపోవు.

ఒక్క గాలి పీల్చి యొక్క నీటిని గ్రావి
యొక్క శేషమందె యుండి యిట్లు
లొకరి నొకరు చూచి యోర్వలేకుండుట
మనకు ధర్మమగునె మాన్యులార !

గతిదప్పిన ధృతిదప్పును
ధృతిదప్పిన మతియుఁదప్పుఁ దేహికి నవలక్
స్థితిగతులు తాఱుమాఱై
వెతలందుట నిక్కమయ్య వేమనవర్యా !

చెడి పిడుక లేకునప్పుడు
తడిసి గుడిసె కట్టునపుడు తాతలు తండ్రిల్
విడువక చెప్పిన నీతులు
దృఢముగ నీలోనమార్పు దేరవె ! వేమా !

మనసిచ్చి మాటలాడఁడు
కనువిప్పి కనఁడు పరుల గర్వాంధుండై
చన వెఱ్ఱిగఁడు నరుఁడకటా !
యనువుగ నధికారభూత మావేశింపక.

నీవు చెడిపోవుచుండిన నిన్నఁ జూచి
హీనుఁడని హేళనముసేయు నీ జగంబు
నీవు మేలొందుచుండఁగా నిన్నఁ గాంచి
యోర్వలేకుండు లోక మయోమయంబు.

ఈశ్వరాజ్ఞచేత నీ జగంబున నేది
యెప్పుడెట్టు లగునొ యెవ్వఁ డెఱుఁగు
దానినెంచలేక తనశక్తి యే యని
విజ్ఞుఁవీగుచుండు వెఱ్ఱినరుఁడు

ఎంతగొప్ప సంస్థనేనియు స్థాపించి
యందఁ బాదరింప నందమగును
ఇంటికొక్క పుష్పమిచ్చిన శివునకు
నొక్క హారమగుట నిక్కమయ్యా.

తోఁకచుక్క వోలెఁ దోఁతెంచు పెఱబాస
లమ్మ పలుకుకెంతో హానిగూర్చెఁ
బొలమునందుఁ గలుపు పూర్తిగాఁ బెరిగిన
నసలుపంట తగ్గు టదె చెపుమ ?

తెనుఁగుభాష యనెడు తేనెతుట్టును బెట్టి
ఈఁగ లొక్కటొకటి యేగుచుండెఁ
దొనఁకులాడఁ దొడఁగెఁ దుట్టినిండుగఁ దేనె
మనుజులార ! రండు మధువుఁ గ్రోలఁ.

సత్కవీందులు పుట్టని స్థలములందుఁ
గొద్దిచదువరినే యెంతో పెద్దయండు
చెట్టుచేమలు పెఱుగని పట్టులందు
నాముదపు మొక్క వృక్షమైయలసు టరుదె ?

మాతృభాషామృతంబును మదినిరోసి
యన్యభాషల కెగఁబాకు నాంధ్రులగతి
తల్లిపాలను విడనాడి పిల్లవాండు
బుడ్డిపాలకు మూఁతుల నొడ్డినట్లు.

ఎవరిభాష నశించునో హీనమగునొ
ఎవరిసంతతి నిర్వీర్యమవునొ వార
లైక్యగతిబాసి పెడబుద్ధులావహిల్ల
దాస్యశృంఖలమునఁ జక్క తల్లడింతు.

భాషయనియెడియాకాశ పథమునందుఁ
బండితకవీంద్రబృందమన పక్షిసంఘ
మెగురు శక్తికొలంది నింకింతె కాక
యాకసంబంతఁ గుమ్మర నలవియగునె ?

భవ్యశాస్త్రార్థ విదుఁడగుఁ బండితుండు
కళ నుపాసించునాతఁడు కవివరుఁడగు
రెండు నొకచోటఁబెనఁగొని యుండనేని
యందమగుపూవు తావితోనమరినట్లు.

పక్షపాతంబుతోవాయు వాతలందు
జ్ఞానమజ్ఞానకలితమై కళతఱుగును
వెలుఁగుతో నల్లపొగయును వెడలఁగక్రిక్కి
గబ్బునూనె తిల్లికఁగొడి గట్టినట్లు

దేశకాల పాత్రంబుల తీరెఱింగి
చేయఁదగు సద్విమర్శన చేయువలయు
నిజము వచియింప సత్కీర్తి నెగడుననుట
యేటి కెదురీదినట్లుగా నెంచవలయు.

ఆశయంబుల నభిమాన మంకురింప
గథను నొకకొంత మార్చును గవివరుఁడది
తత్త్వవిజ్ఞానమను సూక్ష్మదర్శిని గల
ఘనవిమర్శక దృష్టికే కానఁబడును.

ఎంత పాండిత్యధనమున్న నెట్టిఁడైన
కపటహృదయుండు సత్కీర్తి గాంచఁబోఁడు
పొట్టలోపల పురుగులు తెట్టగట్ట
నత్తిపండంత పూజార్హ మని రటయ్య?

ఆవిరిగ మాఱు జలముల నాని మేఘుఁ
డిలకు వర్షముగాఁ దిర్గి యిచ్చునట్లు
శాస్త్రపుష్పరసంబుల సంగ్రహించి
కావ్యసుధ నిచ్చు సత్కవి ఘనుఁడు కాడె?

చిలుక నేర్పినమాటనే చెప్పఁగలుగుఁ
గాని సమయానుకూలత కలుగఁ బోదు
మానవున కింక నేర్పిన దానికంటె
ననుభవజ్ఞానమున నూహ లధిక మగును.

పాలు నీరును గలసిన భంగి మంచి
చెడ్డ లుండెను గ్రంథాల సిద్ధ మగుచుఁ
బరమ హంసగ మాతీన సరసుఁ డెపుడు
పాలు గ్రోలుచు నీటిని బాయుఁ గలఁడు.

మతముపేర నమాయిక మానవులను
మోసగించుచు నున్నారు దోస మనక
యట్టి మాయను దెలియలే నంత వఱకు
భావదాస్య విముక్తిని బడయ లేరు.

శాంతి బోధకుడైన వేదాంతి మాట
వినదు లోకము మోసమ్ము విశ్వసించు
గొల్లవానిని నమ్మదు గొట్టె యెపుడు
కటికివాఁడన్న దానికి కాంక్ష మెండు.

అంటరానితనం బగ్ని కంటగట్టి
తోడివారలనెంచు నీతోడులనుచు
నట్లుగాకున్న సరియైన యాత్మశాంతి
కలుగఁ బోదింక నెన్ని యుగాలకైన.

గొప్పవాఁ డెవ్వఁడైనను గోచరింప
నతని కుల మెద్దియని పల్కఁ బ్రొంబవుండు
తన కులజుఁడైన యతని ఘనతఁ జాటుఁ
గాకయుండిన లెక్కగాఁ గైకొనండు.

ఒకఁడు ఘనకార్యమును జేయుచున్న నొకఁడు
భంగమును జేయఁ జూచియుఁ బతితుఁ డగుచు
వంకఁ బెట్టు, నందని పచ్చిదాఁక
పుల్లగానుండు ననుటది కల్లగాదు.

నిలువు లడ్డాలు మొగమున నిక్కనీల్గి
పెట్టినను జేతిలోనింత పెట్టకున్నఁ
జేరఁబోదెన్నఁడును లచ్చి, చెట్టువేసి
పెంచకుండిన ఫలము లభింపఁ గలదె?

పలువురొక పని సాధింపఁ దలపడినను
ఘనులె యంతముఁ గనుఁగొనఁ గలరు; కడలిఁ
జిన్న యలలన్ని నడుమనే చితికిపోవ
దొడ్డకెరటాలు మాత్రమే యొడ్డుదాఁకు.

అణఁగి చరియించు సజ్జనుఁ డతివ్యధువుగ
నధము డెప్పుడు నిక్కపై నాడుచుండు
ప్రాణవాయువు క్రిందుగా వచ్చుచుండఁ
బోవు పైభాగమున బొగ్గుపులుసుగాలి.

ఉత్తములతోడ సహవాస మున్న యెడల
సద్గుణంబులు గలుగుట సాజమయ్య !
చెంత జందనవృక్షంబు చెలఁగియున్నఁ
జెట్టులన్నియు నాతావి జిమ్మునటరుదె ?

కష్టములు తీరినంతనే కలుగు సుఖము
విలువ యెక్కువగాఁగల్గి యలరుచుండు
మండువేసవి యెండకు మాడిమాడి
నిమ్మనీడను జేరు సుఖమ్మభంగి.

ఎచటఁ బుట్టిన జీవికి నచట నెట్లొ
యీశ్వరుఁడు జీవనంబుఁ జూపించినాఁడు
కాకయుండిన ఛాతిలోఁ గప్పయెట్లు
బ్రిదుకుచుండును నారోగ్య పథమునందె.

స్నేహితులు తన్ను గొప్పగాఁ జెప్పకున్నఁ
గవివరుండైనఁ గీర్తిని గాంచలేఁడు
ఎంత గారడివాఁడైన నెఱిఁగి మనుజు
లెట్లు వత్తురు డోలు వాయింపకున్న.

హృదయ మర్సించునట్టి స్నేహితుఁ డొకండు
చాలు మన మేలుకోరుచు సాయపడఁగ
పిచ్చి మొక్కలు పదివేలు పెఱుగనేల
కాయ లిచ్చెడి వృక్ష మొక్కటియె చాలు.

ఎందఱో పుట్టి పెఱిగి నశించుచుండఁ
ద్యాగపురుషుల జీవిత భాగములనె
చెప్పుకొనుచుంద్రు భక్తితొ గొప్పగఁ బ్రజ
తావిగల పూవులనె తలం దాల్చినట్లు

తొలుత మాపూర్వు లందఱు దొడ్డవార
లనిన నెందాక గౌరవ మబ్బు మనకుఁ
జెట్టు పేరును గొప్పగాఁ జెప్పుకొనుచు
నెందనుక పండులను వీకయింపఁ గలము

తల్లి గర్భములోఁ నుండి భూమిఁ బడిన
క్షణము మొదలుగఁ గడపటి క్షణము వఱకు
లోకజాలములోఁ దగుల్కొనును నరుఁడు
బూజులోఁ జిక్కి లేవింయంచు పురుగువోలె

తనదు లోపంబులను దిద్దుకొనకమున్నె
పరుల తప్పుల నెంచుట పాడియగునె
అచ్చపుం గాజుమేడఁ దా నధివసించి
యితరులను రాలుఱువ్వుట హేయమగును.

ధర్మసంస్థాపనము సేయఁ దగినయట్టి
రాజు లేకున్న సాధు సంరక్షలేదు
ముండఁ బెంచిన బిడ్డయు, ముక్కఁదార్చిడు
లేనియెద్దును హద్దాఁక లేకయుండు.

పాపపూరితమైన నంపాదనమ్ము
చీడపురుగుతోఁ బెఱికెడి చెట్టువోలె
ననుభవించుట కేమాత్ర మనువుపడని
చెడుఫలంబుల నొసఁగి నశించుటరుదె ?

ఎంతవాఁడైన దారిద్ర్య మెసఁగియున్న
గుణవిహీనుని చందాన గోచరించు
సింహమైనను బోనులోఁ జిక్కియున్న
సగము చచ్చిన రీతిగా నగపడదొకొ ?

ఉత్తమ సతీమతల్లి తా నొళవు మీఱి
భర్త యడుగులలో నడ్డు వైచుచుండు
సిద్ధ గురుమార్గవర్తియౌ శిష్యునట్లు
శ్రుతుల వెన్నంటి సాగెడి స్మృతులవోలె.

ఎంత యాకార గాంభీర్య మెసఁగియున్న
సతి పతికి లొంగియుండుట సహజమండ్రు
కడవ వలె నున్న గుమ్మడి కాయయైన
గత్తిపీటకు లోకువ కాదఁటయ్య ?

చెప్పు మాటలకును జేయు చేఁతలకును
బొసఁగకుండిన నభివృద్ధిఁ బొందరెపుడుఁ
జెనఁటి శ్రీరంగనీతులు చెప్పినంత
వినెడివారెట్టులద్దాని విశ్వసింత్రు ?

గృహీణిగుణములు సవరింప కేగృహంబుఁ
జక్కఁజేయఁగనెంచుట సరియుగు నొకో ?
యసలువస్తువు వంకర నక్లియుంచి
దానినీడను సరిచేయఁ దలఁచినట్లు.

కలవానిచెంత నక్కటి
గలవాఁడు ఖలుండుచేరి ఘనదానమ్మల్
సలుపుటకడ్డొ నిలుచును
ఫలభూజముకింద గొప్పపామున్నకియఁ.

స్థిరముగఁ బ్రశాంతిఁ గోరెడి దేశమెపుడు
సిద్ధపడి యుండఁదగు ఘోరయుద్ధమునకుఁ
బంటవలఁతిని రక్షింప వడెసెలయును
దండమును గాఁపు ధరియించి యుండవలయు.

తెవులులేని యాత్మ దేహియై ధరఁబుట్టి
పాపపుణ్యఫలముఁ బడసినట్లు
వాసన రుచి రంగు వాననీటికి లేవు
పుడమిఁబడిన వానిఁ బొందఁ గలుగు.

క్రోధపూరిత హృదయుండు కోపగింప
శాంతుఁడు ప్రశాంతి విడఁడు. భాస్కరుని మిగుల
ఉష్ణకిరణంబులే సోఁకు చున్నఁ దనదు
చల్లని వెలుంగు కిరణాలు శశియొసంగు.

నూత్రిమదేమొ ! ప్రజాపతి
క్షేత్రిజ్ఞుండొచు నేమి చేసెనొ తొలుతఁ
*" నత్రిజని భ్రిమణము " వలెఁ
జిత్రిమ్ముగఁ దోఁచు లోకసృష్టి గణింపఁ.

కుజనుఁడు కుతర్క మొనరింప సుజనుఁ డెపుడు
సామనస్యమ్మునఁ సత్యసార మెఱుఁగు
బంభరము పూవుఁదేనెకై పరువు లిడఁగఁ
బేడ కాశింప దయ్యె ! " బొంబోడి " పురుగు.

మనసు సన్మార్గ మందుట మాత్రఁ గష్ట
మది కుమార్గమునం జేయ టశ్రమంబు
బండ నలకొండ మోదిఁకిఁ బఱపుటన్నఁ
గష్టతర మది విషచుట కడుసులభము.

నిప్పుల కుంపటి యైనది
యప్పా ! సంసారభార మతిదుర్భర మే
చొప్పునఁ దరింపఁ గల నని
తప్పక క్షేత్రిజ్ఞుఁ డాత్మతత్త్వము వెదకుఁ.

ధన ఋణ విద్యుత్తులచే
మన కీలోకంబు గలిగె మహిమాఢ్యంబై
అణుధర్మ మరయ నయ్యది
అనుమానములం దొలంచు నయ్యా ! వేమా !

---

* Nitrogen cycle

అఖిల విజ్ఞానపేటి గ్రంథాలయమ్మ్ము
కల్పమటు దివ్యఫలములఁ గలుగఁ జేయు
లలితకళల వినోదాలఁ గులుకు ఘనులు
దానధారలఁ బోషింపఁ దగదె దాని.

కావ్యకల్పలతను ఘనులు పోషించుచో
అమరఫలములెన్నో యది యొసంగు
ధీరవరులు వానిఁ దిన నర్వ్వులగుదురు
విశ్వవినుతచర్య! వేమనార్య!

జ్ఞానభిక్ష పెట్టు గ్రంథాలయము లెప్పు
డుండి తీరవలయు నూరనూర
దానఁ చాలవఱకు జ్ఞానపోషణ గల్గు ॥విశ్వ॥

ఓర్వు నేర్వులరసి యొక్కఁడింకొకనికిఁ
దప్పకుండ విద్య నెప్పునేని
చదువురానివాఁడు జగతిఁ గన్పడఁబోఁడు ॥విశ్వ॥

పెద్దవాఁడనైతి విద్దె నాకెటులబ్బు
నంచుఁ దలఁచుఁ జెన్న నధమగుణము
గుటియెనిల్వ విద్యకూడదా తగినంత ॥విశ్వ॥

పుడమిఁ బడినదాది కొడుకుల కూఁతుల
గుణము చక్కఁదిద్దు గురువు తల్లి
తల్లిచదువుకొన్న పిల్లలకే మేలు ॥విశ్వ॥

కష్టసుఖములందుఁ గలిమిలేములయందు
మంచివారి గుణము మాఱుదెపుడు
చెఱుకు తియ్యఁదనము నటికినఁ బోవునా? ॥విశ్వ॥

సుకృత దుష్కృతముల నూటిగ నెఱిఁగింప
ఆత్మయుండఁ బరుల నడుగనేల ?
ముకుర మేలఁ? కడెము ముంజేతనుండఁగ ॥విశ్వ॥

ఆడితప్పఁబోకు మప్పుసేయఁగ బోకు
పరులమనసు కష్టపఱుపఁ బోకు
కొంఱెచేష్ట మాను కొండెముల్ మానరా. ॥విశ్వ॥

మంచి నెంచలేని చంచలచిత్తుల
మనసు తెలిసి యెవఁడు మసలఁ గలఁడు?
పిచ్చివాని చేతి బెడ్డెటు పోవునో ॥విశ్వ॥

చెడ్డమాక నింత దొడ్డవాఁ డొకఁడున్న
నెంతో మంచికీర్తి నెసఁగుచుండు
నలుపుపక్క-నున్న తెలుపువెల్గిన యట్లు ॥విశ్వ॥

శ్రద్ధతోడవినినఁ జక్కఁగాఁ దెలియును
మనసు నాటుకొనును మననమునను
ప్రజకుఁ దిరిగిచెప్ప ప్రజ్ఞాధి కుండగు ॥విశ్వ॥

ఉన్నవేళ మనసు తిన్నఁగా నుంచక
లేమివేళ నేడ్వ నేమికలుగు?
కట్టఁ దెంచి నీయ కఱవైన దన్నట్లు ॥విశ్వ॥

కార్య సాధకుండు కష్టవారిధు లీది
తలఁచుకొన్న పనులు సలుపుచుండ
ఒడ్డు నున్నవాఁడు గడలువేయురా ॥విశ్వ॥

దాన ధర్మములకుఁ దగినంత డొసఁగిన
లోటుపడు నటంచు లోఁదలఁపకు
చెలమ తీయుకొలఁది జలమూరుచుండదా? ॥విశ్వ॥

ఆలు మగల మనసు లతుకకుండిన యెడ
జీవితమున రసము చిప్పిలదయ!
జంత్ర గాత్రములకు జతగూడ కున్నట్లు ॥విశ్వ॥

గడ్డవెనుక పెద్దగడ్డ వేయుచు నున్న
సరసునడుమ పాచి చనును కడకు
మంచిమాటలు విన మనసు నిర్మలమగు ॥విశ్వ॥

పుణ్యములకొలంది పురుషుండు లభియించు
దానమునకుఁ దగిన తనయులంద్రు
పిండికొలఁది గాక పెఱుగునా రొట్టెలు? ॥విశ్వ॥

తగిన దిట్టయైనఁ దరిదప్పఁ గీడ్పడు
చిక్కనట్టి లేడి చిక్కెఁ నన్న
కాళ్ళు లేకకాదు కాలము పచ్చిరా ॥విశ్వ॥

చక్కనమ్మమేను చిక్కన సొబగగుఁ
గాంచ ముద్దగు శశికళ తటిగియు
ఎలుఁగు మంచిదైన నేడ్చిన నింపగు ॥విశ్వ॥

అల్పుఁడాచరించు స్వల్ప దోషంబుల
గొప్పవాఁడు సేయు గొప్ప తప్పు
ఎంత దివ్వెకింద అంత చీఁకటియుండు ॥విశ్వ॥

తొండమున్న మాత్ర దోమ యేనుఁగుకాదు
ఱెక్కలున్న నీఁగ పక్షిగాదు
పెద్ద మచ్చలున్న పిల్లి బెబ్బులిగాదు ॥విశ్వ॥

క్రిందివాడు తనకుఁ గీడు సేయండని
తలఁచెనేని హాని కలుగుఁ గర్ణ
చావుకొఱకు జరిగె శల్య సారథ్యంబు ॥విశ్వ॥

అండ యున్నదంచు నదరిపడెదువాని
నణఁగఁ ద్రొక్కఁదలఁతు రదనెఱింగి
కొండెమాటు తేలుఁ జెండరా కసితోడ ॥విశ్వ॥

ఉట్టి గట్టి నిరత మూఁగు లాఁగ బోము
మాటమనును, తనువు మట్టిపాలు
మాట దక్కెనేని మూటయు దక్కురా ॥విశ్వ॥

కన్నతల్లికంటెఁ గల్పవృక్షము లేదు
తగిన భార్యకన్న దాసి లేదు
పరమ గురునికంటె బంధువే లేడురా ॥విశ్వ॥

కూడు గుడ్డ కొఱకుఁ గుందెడు నిఱుపేద
చదువు సంధ్యలకెటు శ్రమపడునయ
పాదహీనుఁ డెట్లు పరుగిడ నేర్చును? ॥విశ్వ॥

మితుర్రిలట్లమెలఁగు శతుర్రివులుందురు
ఎఱుకగలిగి సంచరింపవలయు
తులసిమొక్కలోలె దురదగొండియు నుండు ॥విశ్వ॥

పాలనిచ్చుచుండుఁ బచ్చికఁదిని గోవు
పాలుదార్రివి విసముఁ బామొసంగు
ఉత్తమాధమగుణ ముండురా యిబ్భంగి ॥విశ్వ॥

తనకుమాలినట్టి దానధర్మముసేయఁ
బూని నెగ్గలేఁడు; తానుదూఱి
వీలులేనియపుడు డోలొండు మెడకేల? ॥విశ్వ॥

పతియె దైవమంచు భావించు చక్కని
సతి లభింప వేఱె స్వర్గమేల ?
ఇచోటఁదక్క స్వర్గ మింకెట నున్నది ? ॥విశ్వ॥

సంశయాత్ముడెపుడు జయ మొందజాలఁడు
సంతసంబె మనకు సగము బలము
సాహసమున లక్ష్మి సంప్రాప్తమగునండు ॥విశ్వ॥

దేవుఁడెచటనుండుఁ దెలియఁ జెప్పుమటన్న
ఏమి సెప్పఁ గలుగు నెవ్వఁడైన ?
నమ్మినట్టివారి నెమ్మనంబున నుండు ॥విశ్వ॥

పడవనడుపువాడు పడుగుచేసెడివాఁడు
గాలివాటమెఱుఁగఁ జాలకున్న
గుడ్డియెద్దు చేను బడ్డ రీతిగనుండు ॥విశ్వ॥

తల్లిదండ్రులనెది పిల్లలు ప్రేమింప
ఒప్పులరసి విప్పిచెప్పవలయు
సాఁగుచున్న లతకు సరిగ పందిరి వెట్టు ॥విశ్వ॥

కాలుచుండి వెల్గుగ్రిక్కు చుండునువత్తి
ఎండనుండి నీడనిచ్చువృక్షు
ముత్తముండు కష్టమోర్చి మేల్సేయురా ॥విశ్వ॥

ఎన్నో రూపములుగ నెసఁగు విశ్వంబెల్ల
బ్రహ్మమయమెకాని పరముగాదు
రంగులన్ని తెల్లరంగులో నున్నట్లు ॥విశ్వ॥

ఐనవారికింత యాకులో వడ్డించి
కానివారలకిడు కంచమునను
లోకమునకుఁ దెలివి లోఁతెంత కలదురా ॥విశ్వ॥

అనుభవజ్ఞులైన యార్యులు యోచించి
చెప్పినట్ల పనులు చేయవలయు
ఎఱుక లేక సలుప ఏకు మేకౌనురా ॥విశ్వ॥

చీడపుచ్చ చెట్టుఁ జెడఁదినునేగాని
పుడిసెడైన నీరు పోయలేదు
దుష్టుఁ డొరులఁ జేరి దోహమే సేయురా ॥విశ్వ॥

పక్కయింటివాఁడు బాగుపడుచునుండఁ
జూడలేనివాఁడు శుద్ధపశువు
పశువుకైన కొంత పరమార్థమున్నదే? ॥విశ్వ॥

శక్తివంతుఁడైన సమయము విషమింప
దగ్గియుంట విహితధర్మ మగును
మట్టియాకుమీద కట్టివేల్పున్నట్లు ॥విశ్వ॥

ఎముక లేని చేయి అమృత మొలుకు వాయి
గల మినీషి కేమి గలుగదయ్య ?
అట్టు నిచ్చినమ్మ కట్టున్నరీయరా ॥విశ్వ॥

ఎగ్గుసిగ్గులేని హీనులతోఁ జెల్మి
చేసెదేని కడకుఁ జేటుగల్గు
గోతిమూఁక జేర గొంపలు జెడునయా ॥విశ్వ॥

చెవిటివాడు పరులు చెవిటివారలు నాఁగ
పెద్దగొంతుతోడఁ బిలిచి చెప్పు
ఎట్టివారికి పరులట్టివారుగఁ దోఁచు ॥విశ్వ॥

పరులయాస్తి చూచి పరితపింపఁగనేల
తనకు లేదటంచు గొణఁగనేల?
తొత్తువోలెఁ జేసి దొరవలెఁ దినవలె ॥విశ్వ॥

మురుఁగునీరు నిల్వఁ బురుగులుపుట్టును
గోరుపెఱుఁగ మడ్డి జేరుచుండు
కోపమడరెనేని పాపము మొలకెత్తు ॥విశ్వ॥

నీతులెన్నో చెప్పి చేఁతలు లేకున్న
ఫలమొకింతయైనఁ గలుగఁ బోదు
మందుపేరు సెప్ప మాయునా వ్యాధులు? ॥విశ్వ॥

పెద్దవారిలోనె యొద్దిక చెడిపోవ
పిన్నల కది పుట్టి పెరుగు చెట్లుఁ
రాజగుణముఁ బట్టి రైతుగుణంబుండు ॥విశ్వ॥

పెద్దకొడుకు మీఁదఁ బ్రేమ తండ్రికిమెండు
తల్లికుండు చిన్న తనయు మీఁద
మధ్యములను గండ్రి మధ్యస్థమగుదయు ॥విశ్వ॥

అత్తపోరుకంటె ఆడుబిడ్డల పోరు
ఎక్కువగును కొన్ని యిక్కలందు
అసలు మందుకంటె అనుపానమెక్కువ ॥విశ్వ॥

హానికరములైన యవసరమ్ములయందు
బాటఁ దప్పెనేని భంగపడును
రేవువిడిచి దిగినఁ జావు తిప్పలుగల్గు ॥విశ్వ॥

వేశ్యవిటుల కొఱకు వేషభాషలఁ బైకి
మెఱుపుఁజూపు మనసు మెఱుఁగుబాపు
కొప్పునిండ పూలు కొప్పువిప్పిన పేలు ॥విశ్వ॥

బిగువుసేయఁ దీఁగ తెగిపోవు వీణకు
వదలుచేసేదేని పలుకఁబోదు
సరిగఁ గుదురకున్న సంసార మంతేరా ॥విశ్వ॥

తగినకృషి యొనర్చి ధనవంతుఁడగు నొండు
తండ్రివలనఁ గలుగు ధనమొకనికి
పెట్టు శాస్త్రియొకఁడు పుట్టు శాస్త్రియొకండు ॥విశ్వ॥

పరులసొమ్ము తినెడి పాపాత్ములకు స్థాయి
కలుగఁబోదు జయము నిలువఁబోదు
పరధనమ్ముకంటె గరళము మేలురా ॥విశ్వ॥

గంజినీళ్ళకేని కఱవైన యప్పుడు
పట్టుబట్ట లేల కట్టవలయు
మింగమెతుకు లేమ మీసాల కత్తరా? ॥విశ్వ॥

బలము చాలనపుడు పాండవులుండిరి
పొసఁగ ఏకచక్ర పురమునందు
నలిగియున్న వేళ తొలఁగి యుండుటమేలు ॥విశ్వ॥

కండ క్రొవ్వుకలిగి కవియు దుర్మార్గుండు
సాధు రక్షణకెటు సాయపడును?
మేలుకోరి వృకము మేకను కాయునా? ॥విశ్వ॥

పద్మ రేఖలున్న పాదము కుంటిదే
ఐన మంచి దశకు హానిలేదు
కాలుకుంటిదైన కడుపెట్లు కుంటిది? ॥విశ్వ॥

సమునిమీఁద తనదు శౌర్యంబు చూపక
మ్రొక్కువాని నణఁగఁ దొక్కుటరయ
బడుగుపిచ్చుకపయి బ్రహ్మాస్త్ర మేయుట ॥విశ్వ॥

ఓనమాలుచదివి ఆనవాలును జూడు
గురుని మాటమీఁద గుఱిని నిలుపు
విన్ననానికంటె కన్నవాఁడె ఘనుఁడు ॥విశ్వ॥

తానె శకునిగూడి ధర్మ్మజుతో జూద
మాడ కౌరవేశుఁ డరుగుటరయ
పిల్లిఁజంకఁ బెట్టి పెండ్లికిఁ బోవుట ॥విశ్వ॥

ఇచ్చకంబులాడి యుచ్చులోఁ బడఁద్రోయ
నవ్వి దువ్వి ఖలుఁడు నటనసేయు
నోరు మాటలాడ నొసలు హేళనచేయు ॥విశ్వ॥

నేలమీఁద బడిన నిముసమ్ము మొదలుగా
ఉరక తరిగిపోవుచున్న ఆయు
ష్కోటికుండలోని నీటి విధంబుగా ॥విశ్వ॥

శిక్ష కాజ్ఞనీయు దక్షత గలవాఁడు
చెప్పినట్ల చేయు చెనఁటిగూడ
చెప్పకుండ తేలు చెప్పినట్లుండదా? ॥విశ్వ॥

నోరు మంచిదైన ఊరు మంచిదియగు
తిండిపుష్టి యున్న కండపుష్టి
ధర్మబలము గల్గ దైవబలముగల్గు ॥విశ్వ॥

చిన్నచిన్న దొసగులెన్నో కన్పడకుండు
దాతకుండు గొప్ప దానమహిమ
సూర్యుడున్న యపుడు చుక్కలు తోఁచునా? ॥విశ్వ॥

సద్గుణముల వృద్ధి చాలకాలము పట్టు
చెడుగుణాల పెంపు శీఘ్రిమ యగు
ముండ్లచెట్టు పెరుగు పండ్లచెట్టునకంటె ॥విశ్వ॥

అధిపులొందుచుందు రధిక కష్టసుఖాలు
ఎంతచెట్టు కుండు నంతగాలి
అబ్ధి కున్న పెద్ద అలలు కాల్వకులేవు ॥విశ్వ॥

చెప్పఁదగినమాట చెప్పఁదగనిమాట
తెలిసి పరులతోడఁ దెలుప వలయు
పెదవి దాటెనేని పెన్నయు దాటురా ॥విశ్వ॥

ఎండమావులందు నుండదు నీరమ్ము
నేతిబీరలోన నేయి సున్న
వేశ్యవలపునందు ప్రేమ శూన్యంబురా ॥విశ్వ॥

ఎవరి తప్పు వార లెఱుఁగంగఁ జాలరు
పరుల తప్పు పట్టి పదరుచుందు
ఎవరి వీపు వారి కెట్టుల కన్పడు ॥విశ్వ॥

జోలిమాలిన పని జోక్యంబు కల్గించు
కొనుట, హానికరము మనుజులకును
మేకు పీఁకి కోఁతి మిత్తివాతం బడెఁ ॥విశ్వ॥

వర యోగమునకె వచ్చు తూనీఁగలు
తోఁచు కీడుకొఱకె తోఁకచుక్క.
చెడెడు కాలమునకె చెడ్డ బుద్ధులు పుట్టు ॥విశ్వ॥

పెద్దవారితోడ నొద్దిక విడనాడి
మాటలాడెదేని చేటుగలుగు
కన్ను బోవునంత కాటుక యేలరా ॥విశ్వ॥

ప్రాణవాయువున్న ప్రజ్వలించును దివ్వె
స్పర్థయున్న విద్య సరిగఁ బెఱుగు
వాన కురియుచున్న వరదలు వచ్చురా ॥విశ్వ॥

ఇంట పెద్దవాఁడు తుంటరి యైనచో
చెనఁటు లగుట కేమి? చిన్నవారు
కోడలు నలుపైన కులమెల్ల నలుపురా ॥విశ్వ॥

ఉన్నవారిచెంత నొద్దికతో జేరి
మాటనేర్పుచేత మనెడివాఁడు
గాదికింద నున్న గరిమిడికొక్కరా ॥విశ్వ॥

ఊరకున్నవాని కూరెల్ల నోపదు
భూషణంబు సత్యభాషణంబు
కట్టులేని నోరు గట్టు తెగిన యేరు ॥విశ్వ॥

నీతిమార్గమందు నీవు చరించుచు
ఒరుల కది వచింప ఉచితమగును
మొదట నిల్లు గెలిచి పిదప రచ్చం గెల్వు ॥విశ్వ॥

కలిమి లేని వేళ కాసుచేయని వాఁడు
కలిమి గలుగ రాజఘనతఁ గాంచు
ధనము మహిమగాని తనమహిమా యది ? ॥విశ్వ॥

పెంకెవాని మనసు బింకంబు తెలియక
హితము చెప్పెదేని యెగిరి పడును
ముద్దుగొన్న కుక్క మూతి కఱచినట్లు ॥విశ్వ॥

ఆత్మలేనివాని కాచారములు మెండు
అల్పమతికి సంశయములు పెక్కు
వట్టి గొడ్డు కఱపు "లాట్టె" పుట్టుచునుండు ॥విశ్వ॥

వృద్ధుఁడయ్యు ఘోరయుద్ధాన భీష్ముఁడు
లొంగలేదు వైరిలోకమునకు
బ్రహ్మచర్యదీక్ష బహుశక్తి నిచ్చురా ॥విశ్వ॥

ఏరికైన దేహమారోగ్య మొందక
బుద్ధి వికసనంబు పొందలేదు
చమురులేని దివ్వె చక్కఁగా వెలుఁగునా ? ॥విశ్వ॥

శ్రద్ధయుండెనేని సాధనముండును
సాధనమునఁ బనులు చక్కఁబడును
చక్కఁబడిన పిదప సౌఖ్యంబు గలుగురా ॥విశ్వ॥

దున్న యీనెనన్న దూడఁ దెమ్మన్నట్లు
మాటలాడునట్టి మనుజులున్న
నిజమెఱుంగ కొంత నిలుకడ వలయురా ॥విశ్వ॥

రాజమార్గమందు రక్షణముండును
అడ్డదారి ప్రాణ గొడ్డు మగును
సత్యపథమునందు సౌఖ్యంబు పొసగురా ॥విశ్వ॥

అప్పుచేసియైన పప్పుకూడు తినుట
ముప్పు గూర్చుఁగాని ముదమొదవదు
ఆయమెఱిఁగి నరుఁడు వ్యయము సేయుట లెస్స ॥విశ్వ॥

కష్టపడి ఫలమ్ము గడియించుకొను వాఁడు
పవలు రేయి యనక పాటువడును
ఈతకాని కెంత లోతైన లెక్క-యా? ॥విశ్వ॥

పతికి ముదముకూర్చు భార్య గతింపగా
కష్టపెట్టు కలికి గలిగె నేని
తలుపు పోయి కడకు తడికె చేకుఁటినట్లు ॥విశ్వ॥

కాదగిరసము చూపు క్షుదుని సేవించుచు
ఎంతదనుక పేద యెటు వసించు
ఏటియొడ్డు గుడిసె ఎన్నాళ్ళు నిలుచురా ॥విశ్వ॥

వయసునందు చిన్న వాఁడయ్యు సుజ్ఞాని
పరుల కుపకరించుఁ బలు విధముల
చిన్న దివ్వెచేత ఎన్నో దివ్వెలు వెల్గు ॥విశ్వ॥

బాటసారి యెంత బ్రతిమాలి యడిగిన
బండి పచ్చ తఱిని తిండిపెట్టు
పూటకూళ్ళ తల్లి పుణ్య మెఱుంగునా? ॥విశ్వ॥

ఒక్క టొక్కపాటు పెక్కూరు తినునింట
కఱవుగాక యెట్లు కొఱఁత తీఱు
చిన్న నూయి నూఱు చేనలఁ దన్పునా? ॥విశ్వ॥

కాలుజాఱి తిన్నగా తీసికొన వచ్చు
నోరుజాఱి తీయ దారి లేదు
చేయిజాఱి కుండ చెక్కలైన తెఱంగు ॥విశ్వ॥

వేశ్య యింటిలోన వేదాంత గోష్ఠిని
సలుపఁ దలఁచుకెంత తెలివి లోటు
రొట్టె బేరమేల? బట్టల కొట్టులో ॥విశ్వ॥

ఆతఁడేమిచేసె నీతఁడేమి రొనర్చు
అనుట యేరికైన అతి సులభము
ఏమి చేసితినని ఎంచుకొంటయె గొప్ప ॥విశ్వ॥

మంచి వారలణఁగి మణఁగి వర్తించిన
చెడ్డవాఁడు కీడు చేయుచుండు
చిమట పెట్టెలోని చీరల చింపదా? ॥విశ్వ॥

సారహీన మైన సంసారమునఁ బడి
మాయ దాఁటలేని మానవుండు
జిగురుకండె తగిలి చింతిలు పులుఁగురా ॥విశ్వ॥

బ్రహ్మఁ జూడ విద్యపై భ్రాంతి వొడమును
హరిని గాంచ భోగ మందఁ గోరు
శివుని గన్న మోక్ష జిజ్ఞాస గల్గురా ॥విశ్వ॥

గణిత శాస్త్రభావ గరిమ విమర్శింప
వస్తు తత్వశాస్త్రవాద మరయఁ
దత్వశాస్త్రమునకె తలయొగ్గు చున్నవి ॥విశ్వ॥

॥ మానవుండయి పుట్టిన మాత్రిమున నె
మానవత్వము గల్గునఁ మాటకల్ల
మానవత్వము గలయట్టి మానవుండె
దైవతత్వము సాధింపఁ దగును సుమ్మీ.

కూ్రరజంతు వొంటి గుహలఁ జరించును
సాధుజంతు లుండు సంఘములుగ
సజ్జనుండు సతము సంధిని గోరురా ॥విశ్వ॥

ఇహ సుఖంబుఁ గోరి యే యెండకా గొడ్గు
పట్టునతఁడె సరగ బాగుపడును
నిక్కఁగల్గ సుఖము దక్కఁట యరుదురా ॥విశ్వ॥

అప్పులేనివాఁడె అధిక సంపన్నుండు
సత్య మాడువాఁడె సజ్జనుండు
మేలు గూర్చువాఁడె మిత్రాధికుండురా ॥విశ్వ॥

జూదమాడి నలుఁడు ఖేదమ్మొ పొందెను
జూదమాడి ధర్మజుండు చెడెను
వారికంటెఁ బరుఁడు పరికింప మొనగాఁడె ॥విశ్వ॥

కసరుకొ నెడు వాని కంచెఁ గన్పడకుండ
నాత్మనీగ్ష్యఁ గలఁడె హానిసేయు
నెండకన్న మూఁగయెండ తీవ్రము మెండు ॥విశ్వ॥

ఎవనియిల్లు వాఁడె సవరించు కొనినచో
దేశమెల్ల సరిగఁ దీజరిలదె?
చెప్పి యెంతవఱకుఁ జేయింపఁ గలవురా? ॥విశ్వ॥

నమ్మి యిచ్చినట్టి సొమ్మొగ వేసెడి
పాపి మోము గనుట పాతకంబు
ధనము పోయినంతఁ దనువెల్ల నొప్పిరా ॥విశ్వ॥

పరిహరవాయు వెవుడు భ్రమియించుటం జేసి
మండలములు తిరుగుచుండు సతము
అదియ నిలిచె నేని యన్నియు నిలుచురా ॥విశ్వ॥

వాన కురియువేళ వలిగాలి వీచును
ఎండవేళ గాలి మండు చుండు
సాహచర్య మెంత సలుపురా గాలిని ॥విశ్వ॥

ఐక్యమున కొకింత హాని గల్గించెడి
జాతి భేద మాట్టి సడలకున్న
సంఘసేవ సేయు సాధ్యంబు కాదురా ॥విశ్వ॥

గాలికంటె రవము కడువేగముగఁ బోవు
దానికన్న కాంతి త్వరగఁ జనును
మనము వేగ మింత యని చెప్పగా రాదు ॥విశ్వ॥

కడప కడప పూజ గావించు వారికి
బుద్ధి నిలుకడెట్లు పొందలునయ్యా?
వీచుగాలి కెపుడు తోఁచునా యొకతావి? ॥విశ్వ॥

గీ॥ మామ యొకరింటి యల్లుఁడక మాట మఱచి
అత్త యొకరింటి కోడలే యని తలఁపక
చిన్న వారికి నీతులు చెప్పుచుందు
పాపటక వెండ్రికలు తెల్లఁ బడినయంత.

గీ॥ పూలు రువ్వినవానిపై పూలు రువ్వు
కలుష చిత్తుల కిది మంచి కాలమయ్య
చెంపఁ గొట్టిన మఱియొక చెంప నిచ్చు
సాధువుల కిట్టి నిల్వఁగ స్థలము లేదు.

గీ॥ పిన్న చేఁపల మ్రింగును బెద్ద చేఁప
పిన్నవారల హింసించుఁ బెద్దవాఁడు
దీనిలోఁ గల మర్మంబు దేవుఁ డెఱుఁగు
బలము గలవారలకే నిల్వ స్థలము గలదు.

గీ॥ ముల్లుతోఁ దీయవలయును ముల్లు నెపుడు
ముల్లెకోఁ బొందవలయును ముల్లెనరయ
వజ్రమును 'గోయవలయును వజ్రమునఁ నె
లెలివి చేతనె లెలివిని దెలియవలయు.

కం॥ ఏ విధము చేతనైనను
జీవికి జీవనము గలుగఁ జేసెడి పురుషుం
డే వసుధ పుణ్య పురుషుం
డావుల మరలించువాఁడె యర్జునుఁడు కవీ !

పట్టెడో రెమేరు పెట్టనందునఁ గుక్క-
దొంగతనము సేయఁ దొంగిచూచు
మనుజుకంటె నద్ది మఱువదు మేల్సేయ ॥విశ్వ॥

పుష్పవంతుల ద్యుతి పొల్చు సహసార
కమల జనితమైన జ్ఞాన దృష్టి
ఫాలనేత్ర మనుచుఁ బలికిరి పెద్దలు ॥విశ్వ॥

కక్క- వచ్చుచున్నఁ గళ్యాణ మొదవిన
నాఁగఁ బోవవెవ్వఁ డడ్డమైన
మనుజుఁ డెంత వాని మహిమాతిశయ మెంత? ॥విశ్వ॥

పిన్న వయసునందె పెనిమిటిని గఱవు
చేసికొనిన వనిత జీవితంబు
తల్లివేరు దెబ్బ తగిలిన వల్లిరా ॥విశ్వ॥

గీ॥ పేదవారికిఁ బట్టెఁడు పెట్ట నేడ్చు
పాఁచిపీనుఁగు వేశ్యకుఁ దోఁచిపెట్టు
దాన మొక్కిఁంత సేయఁగ దద్దరిల్లు
దండు గెంతైనఁ బెట్టు నీ ధర్మమేమొ !

ఆడనేర్చువారిఁ బాడనేర్చినవారి
నొప్పులరసి కైత సెప్పువారి
నాదరించు వార లరుదైరి యీంధిని ॥విశ్వ॥

జలము కంటె మిగుల సాంద్రితగల వస్తు
వద్ది మునుఁగుచుండు నప్పనందుఁ
దేలికయ్యెనేని తేలురా నీటిపై ॥విశ్వ॥

గీ॥ గ్రుడ్డి గవ్వయుఁ జేయని మడ్డినరుఁడు
దొడ్డవాఁడగుఁ జేతిలోఁ దుడ్డు గలుగ
ధర్మదీక్షకుఁ బ్రాణమ్ము ధారవోయు
పేదవానిని గుర్తింపలేదు జగము.

నరునకున్న యట్టి నాలుగు దశలలో
జవ్వనము వసంత సమయ సమము
దాని వృథయొనర్చి ధన్యుఁడు కాలేఁడు ॥విశ్వ॥

సంపెఁగ మధువాన షట్పదమేగదు
కొలిమి తిత్తి కొఱకు కుక్క చనదు
ఆసలేని దెసకు నరుగునా దయ్యము? ॥విశ్వ॥

గుణ విహీనులైన కొడుకులు జనియింప
జేటు గలుగు, చెట్టుచెడెడు కొఱికె
కుక్కమూతి పిండె లొక్కొటఁ గల్గును ॥విశ్వ॥

సిద్ధ పురుషుఁడైన సిద్ధార్థ వ్యర్థుఁగా
నాడిపోసి విష్ణువనిరి తుదకు
నరములేని నాల్క తిరుగదా యెటులైన ॥విశ్వ॥

భార్య కర్మవశత భర్త దుష్టుండైన
నతనితోడి కష్ట మాలికబ్బు
ఇనుముఁగూడ నగ్గికిని దెబ్బ లబ్బవా? ॥విశ్వ॥

ఇడుమలనెడి వార్ధిఁ బడి చింతపడు వాని
కీడు పెంపుసేయఁ గృషి సలుపుట
బావిఁ బడినవానిపై బండ వేయుట ॥విశ్వ॥

కర్తకంటెఁ గార్యకర్తల రొదహెచ్చు
మూల విగ్రహంబు మూలనుండ
నుత్స విగ్రహాలె యూరేగు చుండును ॥విశ్వ॥

వండుమన్న యమ్మ వాపిరి గొట్టుది
తినుమటన్న యమ్మ తిండిపోతు
ఏది లేని యమ్మ కేమాట లేదురా ॥విశ్వ॥

రాజు మంచిదగను రాజ్యమొకటి గెల్వ
"కూలివాని" కొండు కూలి దొఱకు
గజము కరముఁ బీల్వ గతుకుఁ కుక్కకు ॥విశ్వ॥

శిల్పి చేతఁబడిన శిల దేవుఁడై వెల్గు
గొండనున్న రాయి కుధర శిలయె
మనుజు మహిమ హెచ్చు మాని శిక్షణకల్గి ॥విశ్వ॥

మొదటిరోజు చాల ముద్దుగా నుండును
మరుదినంబు కొంత మార్పు గలుగు
మూఁడు దినములున్న ముటికి చుట్టంబగు ॥విశ్వ॥

నందిఁ బందిఁ జేయుఁ బంది నడదిని జేసు
బోకరించి యొకఁడు పొడిచి గెలుచు
నోరులేనివాని కూరెక్క డున్నది ॥విశ్వ॥

రాజకీయమందు మోజు హెచ్చిన వాఁడు
కళల మీఁద దృష్టి నిలుప లేఁడు
నిలిపెనేని యతఁడు నిస్తుల కీర్తియా ॥విశ్వ॥

దవ్వునున్న కనిను దత్త్వంబు తెలియమి
సరళ హృదయుఁ డనుచు జాటఁ గలవు
తోఁచు ననుపుగానె దూరపుఁ గొండలు ॥విశ్వ॥

భాగ్యమెల్లఁ దొలఁగఁ బౌరుషవంతుడుఁ
హీనరూపు నట్లు కానఁ బడును
అగ్ని యారిపోవ బొగ్గు నలొ్వాగదా ॥విశ్వ॥

ఎంత సున్నితముగ నెద మాఱిపోవునో
అంత దివ్యగుణము అబ్బినట్లు
వసుధ బొగ్గై మాఱి వజ్రమై వెల్గదా ? ॥విశ్వ॥

కష్ట సుఖము లన్ని కడచిన పిమ్మట
ఆత్మబోధ వలయు ననుట జలధి
అలలు నిలువ స్నాన మాడెద ననుకొంట ॥విశ్వ॥

కం॥ ఇల్లాలు రాణి యైనను
వల్లభుపై భక్తిఁ జూపవలయును సుమ్మా
ఇల్లీలికిఁ బ్రిభుండైనను
తల్లికి మొ్రక్కంగ వలయుఁ దథ్యము వేమా !

న్న తనమునంచుఁ జేసిన చేష్టలు
పెదయైన పిదప వింతలగును
తెలివి చిత్రిమగును గలఁగను దృశ్యముల్ ॥విశ్వ॥

అర్థశూన్యమైన యలజడుల్ గలచోట్ల
నున్న తంపు టూహ లుప్పతిలవు
ఒక్క పట్టి తిరుగ దుఃఖముల మెఱుముల ॥విశ్వ॥

కలి యుగాంత మెపుడొ తెలుపుము గుర్తన్న
నెనొన్నె యున్నవైన నెఱుఁగు మొకటి
పాపులెల్ల నాల్గు పాదాల నడచుట ॥విశ్వ॥

రాగమహిమ చేత ద్యాగమహిమ గల్గె
త్యాగమహిమఁ గల్గె రాగమహిమ
త్యాగ రాగమహిమఁ ద్యాగరాజై వెల్గె ॥విశ్వ॥

కాలు నింటిపేరు కస్తూరి వారని
కొంప గబ్బిలాల కంపు గొట్టు
మాట హెచ్చెగాని 'మానిక పిచ్చరా' ॥విశ్వ॥

బిచ్చమిడిన యుమ్మ బిడ్డల గన్నమ్మ
వృధగఁ బోవరెట్టి వేళలందు
ప్రకృతి ధర్మమునకుఁ బ్రతిబింబమే గదా ॥విశ్వ॥

తనదు కాళ్ళమీఁదఁ దానిల్వఁ జాలని
బడుగుమోయఁ గలఁడె పరుల బరువు
లేవలేని యెద్దు లేవి బండినిలాగు ॥విశ్వ॥

సృష్ట సృష్టియందు శిష్టులు దుష్టులు
జనన మొందు చుంట సహజమరయ
జాలరి వలపన్న మీలె పడఁగలవ ? ॥విశ్వ॥

హారమందు నిముడు చారము రీతిగా
భర్త మనసులోన భార్యమనసు
కలసి పోయెనేని కలతలు గలుగవు ॥విశ్వ॥

ఊపిరుండగానె యోపిన మట్టుకు
దానముల నొనర్పఁ దగును నరుఁడు
పోవునపుడు రాదు పుచ్చిన వక్కాన ॥విశ్వ॥

సంతుకొఱకు మిగుల చింతించు వారికి
సంతు నొసఁగు టరుదు సంతసింప
చాలునన్న యింట సంతాన మధికము ॥విశ్వ॥

పంచ భూతములకు మించిన పెనుభూత
మొండు గలదు తెలిసి చెండవలయు
అది దురాశయనుచు నాడిరి పెద్దలు ॥విశ్వ॥

చింతలెల్ల మాని యంతర్ముఖుండయి
బ్రహ్మ పథమునందుఁ బరగు యోగి
యిహ పరంబులందు బహుసుఖంబునుబొందు ॥విశ్వ॥

పనులు చెరచునట్టి పంద లెచ్చటనున్న
మాఱఁబోదు బుద్ధి తీరఁబోదు
కోఁతు లెచటనున్న మూఁతు లొక్కటెగదా? ॥విశ్వ॥

సత్యమొఱుఁగఁ జేయు సజ్జనుఁ డున్న చోఁ
జక్కఁబడును పెక్కు సంశయములు
అద్దమున్న బొట్టు దిద్దుకో ననువగు ॥విశ్వ॥

తగిన యెరువు పెట్టి తగిన కాలువ త్రివ్వి
తగిన విత్తనములు ధరణిఁ జల్ల
బీడునేలలైనఁ గూడుగుడ్డ లొసంగు ॥విశ్వ॥

గొప్పవాని వ్యాధి గోరెడైనను, బెద్ద
ముప్పు వచ్చినట్లు ముసురుకొండు
బక్కవాని చావు లెక్కలోనికె రాదు ॥విశ్వ॥

దమననీతిఁ జూపఁదగు వారిపై దయఁ
జూపెడేని పనుల సొగసు చెడును
పైత్యరోగి నోటఁ బంచదారయుఁ జేదె ॥విశ్వ॥

కొట్టమందుఁ బోట్లగొడ్డుఁ గట్టుటకంటె
ఉత్తదిగనె కోష్ఠముంట మేలు
కల్లమాటకంటె ఘనమౌనమే మేలు ॥విశ్వ॥

కానికాలమందు గడు జాగరూకత
మెలఁగుచున్న చెట్ట మొలకలెత్తి
కడగఁ బోవు నదియుఁ గాళ్ళమీఁదికె వచ్చు ॥విశ్వ॥

బాలుఁడైన గొప్ప పాపాత్ముఁడైనచో
కఠిన శిక్ష నంతు కనుఁగొనఁదగు
కొద్దిపాముసైనఁ బెద్దకట్టిన కొట్టు ॥విశ్వ॥

వీరు లుద్భవింప విప్లవమ్ము జనించు
వార్ధిమోఁత హెచ్చ వర్షము పడు
తీతు వఱచి యూరఁ దీయును బ్రాణము ॥విశ్వ॥

చదువుకొన్న తల్లి సంసారమును దన
తెలివిచేతఁ జక్క దిద్దుకొనును
కాన విద్య స్త్రీకిఁ గఱపుటయే లెస్స ॥విశ్వ॥

పూర్వజన్మమందుఁ బొసఁగిన గుణములు
అంతరాత్మఁ గొంత యంటియుండు
నూనె కొలిచినట్టి మానిక రీతిగా ॥విశ్వ॥

వినయ గుణము వలన విజయంబు జేకూరు
మత్సరంబు నరుల మచ్చమాపు
కలుపుగోలుతనము కళ్యాణ నిలయము ॥విశ్వ॥

సంఘసేవ కొఱకు సంస్థల నెలకొల్ప
నూఱు మాటలైన నుడువ వచ్చుఁ
'గాణి' యాయుమన్నఁ గష్టమే గలుగును ॥విశ్వ॥

ఎవరి తిండి వారి కేర్పాటు చేసియే
సృష్టికర్త నరుల సృష్టిచేయు
శిశువు పుట్ట పాలు చేపవా తల్లికి ॥విశ్వ॥

విద్య యున్న చోట విత్తంబు శూన్యంబు
విత్త మున్న చోట విద్య సున్న
రెండు లేనిచోట తిండికే తిప్పలు ॥విశ్వ॥

పుట్టుగుడ్డి లోక మెట్టిదో యెఱుఁగడు
పండుఁ డెఱుఁగఁ డింతి సౌఖ్యములను
ఆత్మతత్త్వమహిమ నజ్ఞాని తెలియఁడు ॥విశ్వ॥

"స్త్రీల కేల విద్య బాలుర కే గాని"
యనెడి మాట లోకమరసి కాదు
ఆలు మగనికెన్న నర్థాంగియూఁ గదా! ॥విశ్వ॥

పనులు చెఱచునట్టి ఘనుఁడున్న మున్మందు
చక్కమొక్కి పనికి సాఁగి పొమ్మ్మా
ముందె విఘ్నపతికి మొక్కమె పూజలో ॥విశ్వ॥

పూలమాలఁ దాఁకి కాలసర్పంబని
గుడ్డివాడు పొందు దొడ్డ భయము
దయ్యమనిన యట్లు తననీడఁ దాఁ జూచి ॥విశ్వ॥

దానవాధముండు దయలేని మనుజుండు
విద్య లేనివాఁడు వింత పశువు
నీతి లేనివాఁడు కోతికంటెను బీడు ॥విశ్వ॥

పాదరసము క్రిందఁ బడినఁ జేఁ జిక్కదు
మనసు కట్టుఁదెంప మరలదు వెస
పోయెనేని సరిగఁ బొందరు తేజము ॥విశ్వ॥

ఇరుగు పొరుగు వారి సిరిఁజూచి యేడ్వకు
నీకు భాగ్యమున్న నిక్కఁ బోకు
కష్టసుఖము లొక్క కావడి కుండిలు ॥విశ్వ॥

మోసగాని చెలిమి మోసగాఁ డొనరింపఁ
బలుకు లెన్నియైన ఫలము సున్న
తాలుగింజ చవిటి నేల నాటినయట్లు ॥విశ్వ॥

ఒకని లొంగదీసి యొకఁడు పైకెక్కుట
కుద్యమించు చుందు రుర్వి జనులు
మట్టి తాటి మొదటి మట్టఁ బుట్టిన యట్లు ॥విశ్వ॥

వదులు సుతరమను వడ్రంగి కెప్పుడు
చీలఁదీసి పగఱ నేలు టనువు
శివునిగొల్వ ముక్తి చేరుట సులభము ॥విశ్వ॥

పనిని జేయు లేని పందయింటికి దొంగ
సాధు హింసకుండు సభకు దొంగ
సతము బడికిదొంగ చదువని బాలుఁడు ॥విశ్వ॥

తపసి దివ్యశక్తి దాగియుండును ఆత్మ
వలసి నప్పుడుకాని తెలియఁ బడదు
నివురు గప్పియున్న నిప్పుచందము గదా ॥విశ్వ॥

అనెడివేళ నాలుగన్నను సమయాన
కోడలనెడి కరుణ కొంత యుండు
నుత్తముండ కంటె నత్తముండే మేలు ॥విశ్వ॥

వనములందుఁ గష్టపడుచున్న ద్రౌపదిఁ
బట్టి సైంధవుండు పాటు పడుట
ఊరియు పుండులోన నుప్పు కూరినయట్లు ॥విశ్వ॥

పరమ సాధ్వియైన పాంచాలి కొఱకేగి
చిక్కెఁ బాండవులకు సింధురాజు
మేయఁ బోయినంత మెడ తగుల్కొని నట్లు ॥విశ్వ॥

అనుభవించు నేర్పు తనకు లేనప్పుడు
భాగ్య మెంతయున్న ఫలము సున్న
కోతిచేతిలోని కొబ్బరి బొండ్లమే ॥విశ్వ॥

కన్నవారి కీవు కడుపార బెట్టవేక
నీకుఁ బెట్టరయ్య నీ కొడుకులు
తాతనాటి బొచ్చె తరతరాలకు నుండు ॥విశ్వ॥

అవని జాత సీత యైశ్వర్యసముపేత
నిష్కళంక చరిత నింద పడుట
మడుగుఁ జీరయందు మసి దాఁకినట్టులు ॥విశ్వ॥

దుష్టబుద్ధి శకుని దుర్యోధనునిపైపు
జూదమాడి గెల్వ మోదమేమి ?
చిలుక కుప్ప గలిపి ఫలమొసంగిన రీతి ॥విశ్వ॥

నిఖిల జీవి వితతి సుఖ దుఃఖములయందు
సమము; క్రియందు సమముగాదు
సింహమునకు గా)మ సింహము దీపౌనె ? ॥విశ్వ॥

ఆవులావు లెంతో చేవఁ దారసిలంగ
నడుమ లేఁగ కాళ్ళు నలగినట్లు
నృపులు నృపులు పోర నీల్గును నులిసేన ॥విశ్వ॥

తనువునందు బలము తగ్గిపోవక ముండె
భావి సౌఖ్యమునకుఁ బాటుపడుము
దీపముండఁ గాని దెవులాడు కొనవలె ॥విశ్వ॥

ప్రజల మేలు కొఱకు పనిసేయు వీరుఁడు
ఇంటఁ గూరు చుంట కిష్టపడఁడు
పోరుసేయు పుంజు పొదుగునా గుడ్లను ॥విశ్వ॥

వేయిమంది నైన వేష మాకర్షించు
వేసమందుఁ గూడ మోసముండు
కల్మషమును దాచు కాషాయ వస్త్రముల్ ॥విశ్వ॥

పచ్చిగడ్డిఁ జూచి పశువు సంతోషించు
మోహనాంగిని గని మురియు విటుఁడు
అజుని వెల్లుఁ గాంచి యలరును వేదాంతి ॥విశ్వ॥

ఎన్ని లక్షలున్న నేకుల బుట్టకే
ఎఱువు కేగవలయు నెప్పుడైన
లోటులేనివారు లోకంబులో లేరు ॥విశ్వ॥

నీ గుణాల ముందు నిర్మలముగఁ జేసి
చక్కదిద్దు మింటి జనుల గుణము
మొదట యిల్లు గెలిచి పిదప రచ్చను గెల్వు ॥విశ్వ॥

తనువు పోవు వఱకుఁ తగిన యాహారంబు
నెట్లు కోరుకొనునొ యట్లె విద్య !
వాంఛనీయమాట వయసుతోఁ బనియేమి? ॥విశ్వ॥

మారజిత్తునందు మహిమ యేమున్నది
ఘనులు పొగడుచెల్ల కల్లయనుట
జలజహితునిలోన వెలుఁగు లేదన్నట్లు ॥విశ్వ॥

ఇహము పరము గోరి యీశ్వరారాధన
సలుపువాఁడు మంచి సౌఖ్యమందు
భక్తిపథము పాపముక్తిపథమ్మురా ॥విశ్వ॥

ఒక్క చెవిని వినుచు నొక చెవి విడిచెడి
నీచుఁ డెన్ని విన్నఁ నిష్ఫలంబె
ఎంతవాన కురియ నింకదా యిసుకపై ॥విశ్వ॥

పేదవారిఁ గొట్టి పెద్దవారికిఁ బెట్టి
గొప్పతనము తనకుఁ గూర్చుకొనుట
కాకిమూకఁ గొట్టి గ్రద్దల కిడుటరా ॥విశ్వ॥

బలమునందు నేర్గు పరుగెత్త గుఱ్ఱము
ఉన్న కొన్నిపనుల నుష్ట్రమెతగు
సాయపడదె యొంటె సహారాయెడారిలో ॥విశ్వ॥

గృహిణి పెత్తనంబు గృహమునందుండును
బయటి పెత్తనంబు భర్తకుండు
రెండు సరిగనున్న నిండిన యిల్లగు ॥విశ్వ॥

సూర్యకాంతి యుండి చూడ నేత్రములుండ
అడుగుదీసి యడుగు నిడును గాన
దైవశక్తి వలయు దనశక్తికిం దోడు ॥విశ్వ॥

చెప్పఁదగిన మాట చెప్పఁగూడని మాట
అరసి పరులఁ గూర్చి యాడఁ దగును
పెదవి దాఁటనేని పెన్నయు దాటురా ॥విశ్వ॥

కప్పలఱిచెనేవి కడవలు నిండును
ఎత్తుగాలి తిరుగ నేరు పొంగు
చూలు గలిగెనేని తేలు చావు నిజంబు ॥విశ్వ॥

సర్వ కార్యములను సాధింప నృపునకు
నొక్క మంచి మంత్రి యుండఁ జాలు
కొండయంత కరికి తొండము లేనట్లు ॥విశ్వ॥

దుష్ట మానవునకు దూరముగా నుండు
సఖుఁడ వగుట మేలు సజ్జనునకు
మతముకంటె మనుజు మనసె పరిధానంబు ॥విశ్వ॥

నింద సేసియైన నిదానమైయున్న
జాతి మేలుకొలుపఁ జాలెదీవు
బుద్ధి సెప్పువాఁడు గద్దించి పలుకురా

మంచివారల స్థితి మరణకాలమునందుఁ
జూడుమనుచుఁ బెద్ద లాడినారు
పండు పుచ్చకుండ పడుట మంచివి గదా ॥విశ్వ॥

పాడిపంటలందు పల్లెటూళ్ళే గొప్ప
పట్టణములు గొప్ప పై మెఱుఁగుల
ఆత్మదర్శనమున కడవులే గొప్పరా ॥విశ్వ॥

ఆశలన్ని విడిచి ఆత్మను బరికించి
మహిని విడుచువాఁడు మరల రాఁడు
సెనగపప్పు మెక్కఁ జేఁ గడిగిన రీతి ॥విశ్వ॥

చమురు వత్తి కలియ సరిగ వెల్గును దివ్వె
వేఱుపడిన రెండు వెలుఁగకుండు
సరస మెఱుఁగకున్న సతిపతు లంతేరా ॥విశ్వ॥

వేరు పాఁకుకొలఁది వృక్షంబు పెరుగును
విద్య పెరుగుకొలఁది వినయ మబ్బు
కలిమి హెచ్చెనేని కనులు నెత్తికి వచ్చు ॥విశ్వ॥

ధర్మమనెడి పేరధర్మమునకుఁ బెట్టి
యెదురు లేనివఱకు నేలఁ గలసి
దశ తొలంగ నెవఁడొ తలకిందు సేయురా ॥విశ్వ॥

నీరు దొఱకువైపు వేరు పాఱుచునుండు
వెలుఁగువైపె మొక్క తల తిరుగును
బాత నరసి జనులు దరి జేరుచుండుము ॥విశ్వ॥

మనము విడుచు గాలి మహి వృక్షములు పీల్చి
తగిన ప్రాణవాయువుగ నొనర్చి
యిచ్చుచుండు మనకు నీశ్వరు కృపచేత ॥విశ్వ॥

గొల్ల యిండ్లనుండు గొట్టెల గోత్రాల
వరుస చెప్ప గొల్లవాని కెఱుక
పరమ శివుని లీల భక్తుని కెఱుకరా ॥విశ్వ॥

తెలిసి కలియరాదు కలిసి తెలియరాదు
తెలిసి కలిసిన విడఁ దీయరాదు
అంత్యనిష్ఠురంబు నరయఁగ మేల్గాదు ॥విశ్వ॥

అత్తపత్తియాకు హస్తంబు డాసిన
మగని రాకఁ గన్న ముగుదవోలె
ముడుచుకొనును ఎవని ముదల నౌదలఁదాల్చి ॥విశ్వ॥

ఉండియుండి తొండ యూసరపెల్లియా
చేసిచేసి తపము సిద్ధుఁడగును
పండిపండి పెద్దపాము గామానూరా ॥విశ్వ॥

కాలుచున్నకొలఁది కష్టె వేడొక్కఁను
చదువుచున్నకొలఁది సారమొలుకు
పొందుచున్నకొలఁది భోగకామము హెచ్చు ॥విశ్వ॥

ఎవ్వఁడేని కొత్తదేదైన మొదలిడ
వంకపెట్టుచుండి వచ్చి చూచి
విజయమొంద వారె వేనోళ్ళ నుతియింతు ॥విశ్వ॥

ఊర తేరతిండి ఒగి మఠమ్ములఁ బండి
బ్రతుకువాఁడు పనికి వంచఁ డొడలు
బడుగుటింటికంటె గుడి సుఖముగ నుండు ॥విశ్వ॥

మనసు మదము మచ్చమాపిన సుజ్ఞాని
కోప మంతలోన రూపుమాయు
గడ్డిపిప్పు లెంతకాలము నిల్చురా ॥విశ్వ॥

నూలుగుడ్డ నెవఁడు నూఱేండ్లు కట్టఁడు
పండుటాకు రాలకుండ దెపుడు
పుట్టువున్న యపుడు గిట్టుట యుండురా ॥విశ్వ॥

బ్రహ్మశిరము గొట్టి పరమేశుఁడైనను
పునుక బిచ్చమెత్తుకొనఁగ వలసెఁ
గోప మెవరికైనఁ బాపకారణమగు ॥విశ్వ॥

ఒత్తుచుండు జనులు మెత్తనివానిని
అమిత కఠినుజోలి కంత బోరు
రవికిఁ జండుకంటె గ్రహణాలు తక్కువ ॥విశ్వ॥

ఎఱుక లేమి తనువె యే నని తలఁచుచు
మరణ భయము వలన మది కలఁగుట
తా్రిడుజూచి నల్లతా్రిచనుకొంటరా ॥విశ్వ॥

పసులఁలు కుంచ నరుఁడు పౌరుషమున్న చో
లేవవచ్చు మించి పోవవచ్చు
ఎంత విసరికొట్ట అంత లేవదె బంతి ॥విశ్వ॥

పాదు నీళ్ళుపోయు ఫలములు నీ కిచ్చు
కొడుకుఁ బెంచ నిన్నుఁ గొడుకు పెంచు
పిలిచి చక్కఁగానె పిలిపించుకొనుమురా ॥విశ్వ॥

సాత్వికమున సరిగ సమకూడి నట్టుల
రాజసమునఁ గలిసి రావు పనులు
వేడిగాలి తగుల వాడిపోవు ముఖాలు ॥విశ్వ॥

పైకిఁ గానఁబడక లోకమాడఁగఁ జేయ
మేనులందు మెఱయు పా్రణశక్తి
రాగి తీఁగలోన రాజిల్లు విద్యుత్తు ॥విశ్వ॥

బంతికూటి కొఱకు పరుగిడు ముంతుగా
వెట్టిమూట కొఱకు వెనుక నుండు
మనుచు పెద్ద లనిరి అది నీ సుఖమున కే ॥విశ్వ॥

వానకాలమందు వలయు కూరలు వేఱు
ఎండకాలమందు తిండి వేఱు
అట్లు కానియెడల నారోగ్యమే మాఱు ॥విశ్వ॥

ఇంటనున్న నల్వ రేక మనస్సుతో
వరల గృహము గుట్టు బైటఁబడదు
గోచరింపఁ గలదె గుప్పెట వస్తువు ॥విశ్వ॥

లోక మెల్లఁ దానె లోఁ గొనవలెనన్న
ఆశతో మెలంగు నట్టివాఁడె
తన్నుఁ గొడుకు మించఁ దండ్రి కోరుచునుండు ॥విశ్వ॥

కం॥ పరులను బాధల పెట్టక
పరులను దనవలెనె చూచువాఁడె సుమతియౌ
పరహిత మె తనకు హితమగు
పరమత సహనంబు ధర్మపథమగు వేమా

కం॥ మగవాని చేతి బిడ్డలు
మగువ కరంబున్న ధనము మనఁజాలవయా
జగమున స్త్రీల సుఖంబులు
పొగనీడలవోలె క్షణిక భోగములు కవీ!

హరుఁడుమేన నిల్పె హరివక్షమున నుంచె
బ్రహ్మ వాక్కు-నందె పరగఁ జేసె
ఆలిమీఁద ప్రేమ అందఱు కుండురా ॥విశ్వ॥

గీ॥ కుజనుఁడు కుతర్క-మును జేయు, సుజనుఁడెపుడు
సౌమనస్యముతో సత్యసార మెఱుఁగు
బంభరము పూవుఁదేనెకుఁ బరుగులిడఁగ
పేడపుర్వు సదా పోవుఁ బేడకొఱకు.

కం॥ గురువుల సేవింపందగు
గురువులు వచియించినట్ల గుఱి నిల్పందగున్
గురువుల దీవన పొందుము
గురుజన ధిక్కారమెంత కూడని దన్నా !

కం॥ పోరాని యిండ్లకేగిన
రారాని నికృష్టునింద రావచ్చు సతుల్
గారవము చెడని రీతిని
నేరుపుతో మెలఁగుటెంతో నీతిర వేమా !

శౌర్యశాలి పరుల శౌర్యచిహ్నంబింత
లెక్క-సేయకెంతో ధిక్క-రించు
కాఱుమేఘముఱుమ గర్జించు సింహము ॥విశ్వ॥

వస్తువెట్టిదైనఁ బనికివచ్చునుఁ ధీకు
ప్రతిభవలన మింట రథము రవికి
ఒక్క చక్రమున్న నుపయోగపడలేదె ॥విశ్వ॥

పరుగువారి మంచి పాలు త్రాగుటకంటె
నీరు త్రాగియైన నిలకడొప్పు
తగిన నడక గెలిచెఁ దాఁబేలు కుందేటి ॥విశ్వ॥

తిన్నకుక్క తిండితిని పోయినంతన
కన్నకుక్కఁ బట్టి కట్టినట్లు
ఎదుపడ్డవాని కేర్పడు చిక్కులు ॥విశ్వ॥

గండిపడిన నదులు గ్రామాలఁ జెఱచును
చెఱచు కావురములఁ జెడిన యువతి
దిటవులేని మంత్రి దేశమే చెఱచురా ॥విశ్వ॥

తోలుబొమ్మలాటఁ బోలు సృష్టి విధంబు
బొమ్మవచ్చి యాడి బొమ్మపోవు
హరున కెఱుక లేక ఆకులల్లాడవు ॥విశ్వ॥

నష్టమైనఁ గాని కష్టమైనను గాని
మాటకొఱకు నిలిచి మనుట లెస్స
వచ్చినట్టి వాదు చచ్చినఁ బోదురా ॥విశ్వ॥

గిల్లి జగడమాడు నిల్లాలి యింటిలో
కల్లగాదు సుఖము గలుగఁ బోదు
చెడ్డకంపు పొదలఁ జీదర పుట్టదా ॥విశ్వ॥

నవ్యభావకలిత నానార్థయుతమౌచుఁ
బరగునట్టి చిన్న వాక్యముంట
తొట్టెలోన క్షీర తోయధి నింపుట ॥విశ్వ॥

గీ॥ చీడపురుగుల నన్నింటి చిదిమివైచి
యెరువు వేయుట తగుమొక్క పెరుగుటకయి
అట్టులే చెడ్డగుణముల నణచి ముందు
పిదప సద్గుణ సంతతి పెంచుమన్న !

పరిసరంబుఁ బట్టి పనిపాట లలవాట్లు
పెక్కు గలుగుచుండు చక్క మిడుత
యెట్టిగడ్డినున్న నట్టి రూపము దాల్చు ॥విశ్వ॥

కఱవు బిడ్డ- వానకాలమ్మ్నులో గొడ్డు-
సతికి వీలుకాని సమయమందు
నలిథిరాక- చాల యగచాట్ల బేరము ॥విశ్వ॥

గుజ్జుమునకు నులవగుగ్గిళ్ళ్ళ జీర్ణము
సరగ జీర్ణమగును గరికి వెలఁగ
ఉగ్గుఁబాలు జీర్ణ ముయ్యాల బిడ్డకు ॥విశ్వ॥

పరుని భావమెల్ల పరికింపకే ముందు
తూలనాడుటంత మేలుగాదు
తరచి తరచి జనుల తత్త్వమ్ము తెలియుము ॥విశ్వ॥

కం॥ హాటకగర్భుని దనలో
సూటిగఁ గని నిత్యసత్యశుభమందిన వాఁ
డేటికి నితరము గోరుం
గోటికిఁ బడగెత్తి ముష్టికొఱకుం జనునే? ॥విశ్వ॥

బ్రిహ్మపదవి దొఱక బాహ్యమెవ్వడు గోరు ?
పాల జాతి గోడఁ బగులఁ గొట్టి
మట్టిగోడఁ గట్టు మానిసి యుండునా ? ॥విశ్వ॥

రసములన్ని చిల్క రమణీయముగ గుల్క
తేటతేనెలొల్క తెలుఁగుపల్క
దేశభాషలందు దెలుఁగు లెస్సనిరయా ॥విశ్వ॥

ప్రీతపడినయట్టి పంచాంగములు పోవ
చుక్క లెటకుఁ బోవు దిక్క వదలి
తనువు మాయ స్థిమిత భ్రమ్ములో మాయునా ॥విశ్వ॥

వక్కలాకులుండి యొక్కింత సున్నంబు
లేకయున్న పండలేదు విడెము
తగిన ప్రేమలేని దాంపత్య మంతేరా ॥విశ్వ॥

ధ్రువుఁడు తపసు చేసి ధ్రువమండలము బొందె
కడపె దండధరు మృకండుకొడుకు
తపము వలనఁ జేయఁదగని దేదియు లేదు ॥విశ్వ॥

మంత్రివర్గమునకు మంత్రోపదేశమ్ము
సేయు జ్ఞాని యేమి సెప్పనన్న
ప్రజల మేలుకొఱకె పనిచేయుమని పల్కు ॥విశ్వ॥

వనియు పాటలేక మనసును దేహము
నురక యుంచెదేని దురితమనక
చెడ్డ కృత్యములకు శీఘ్రముగా లోఁగు ॥విశ్వ॥

కుక్కదాలిగుంటఁ గూర్చుండి చోరత్వ
మబ్బె కూడదన్నయట్లు; కుమతి
విన్నయంతసేపు విజ్ఞుఁడుగా నుండు ॥విశ్వ॥

ఉల్లిసేయు పనిని తల్లియుం జేయదు
వేఁప చేదుకీముల రూపుమాపు
దేనఁబుట్టు పురుగు దాననే హతమగు ॥విశ్వ॥

ఇల్లుచూచి పిదప నిల్లాలి చూడుము
గుణములరసి చెలిమి కూర్చుకొనుము
తల్లిగుణము జూచి పిల్లను దీసికో ॥విశ్వ॥

తెచ్చిచచ్చినాఁడు చచ్చి తెచ్చినవాఁడు
ముచ్చటాడుకొనిరి మురిసి దివిని
దార్లు వేఱుపైన ధర్మమొక్కటె గదా ॥విశ్వ॥

ఎంతనీరుపోసి యెరువెట్లు వేసిన
ఢాలనున్న ఆకు రాలిపోవు
ఔషధంబు లీయ ఆయువు కలుగునా? ॥విశ్వ॥

కన్య కోరుచుండు కడు రమ్యమగు రూపు
ధనము గల్గువాని తల్లిగోరు
యశముఁ గూర్చువాని నాశించు జనకుండు ॥విశ్వ॥

పరునిమాట నమ్మి భార్యకు బిడ్డకు
చెఱుపు చేయఁ దలంచు చెనఁటి యెవఁడు
ఎలుకకొఱకు నింటి కెవఁడు చిచ్చును బెట్టు ॥విశ్వ॥

తల్లికున్న ప్రేమ పిల్లల కుండదు
ధరణివోలె నన్ని తల్లియోర్చు
తల్లిమనసు వెన్న పిల్ల మనసు ఱాయి ॥విశ్వ॥

చెంతఁజేరువారు చెప్పెడి మాటలే
సత్యమనుచు పనులు సలుపు నృపతి
ఎత్తువారిచేతి పొత్తుల బిడ్డఁడు ॥విశ్వ॥

పండ్లచెట్ల దోటి పడవేసి కోతురు
పెట్టువాని బాధ పెట్టుచుందు
పాలొసంగు గోవు బంధబాధలు పడు ॥విశ్వ॥

చదివి సద్గుణముల సాధించు ధీరుల
విలువ పరమమూర్ఖు లెలియలేఁడు
గంధపుఁబొడి తావి గాడిదేమెఱుఁగును? ॥విశ్వ॥

కోర్కెలొరసికొన్న కోలాహలము పుట్టు
గాలిసుడులు తిరుగ కడలి యడలు
గర్వమడరచెడ్డ గగ్గోలు హెచ్చురా ॥విశ్వ॥

దోషరహితు మీఁద దోషమారోపించి
పరిహసింపఁ బోయి పతితుఁ డగుట
కవిసి తన్నఁబోవ కాలు జారినయట్లు ॥విశ్వ॥

పట్టుకొన్న దెల్ల బంగారమగుచుండు
కలిసివచ్చినట్టి కాలమందు
ఆడఁబోవు తీర్థమది యెదురై నట్లు ॥విశ్వ॥

'లంచగొండి' ధనము లాగుటకై లేని
తప్పుచెప్పి చేయి తాన చాచు
వేలు వంకబెట్ట వెన్నపూస లభించు ॥విశ్వ॥

తిండిలేని ప్రజకు స్థిమిత మొట్లుండును
కడుపుఁ జిచ్చు తమ్ము కాల్చునపుడు
కాలుగాల పిల్లి కదలక నిల్చునా ॥విశ్వ॥

గుణవిహీను లోటు కోవిదుల్ గమనించి
తిప్పుచుందు మంచి విప్పి చెప్పి
చెడిన అంగమునకె చేయుదుకు చికిత్స ॥విశ్వ॥

ముందె బెదరకుండ మూఁడడుగులడిగి
గుజ్జురూపి జయము గుంజుకొనియె
పొట్టివాని కుండు పుట్టెడు బుద్ధులు ॥విశ్వ॥

వింత యుప్తులన్ని వేశ్యమాత కెవండు
బోధసేయవలయు బాధయనక
తాత కెవ్వఁడైన దగ్గులు నేర్పునా? ॥విశ్వ॥

గ్రీష్మబుతువునందు గ్రిందికేగిన నీరు
వర్ష కాలమందు వచ్చు పైకి
అండచిక్క నరుఁడు కొండెక్కి నిక్కురా ॥విశ్వ॥

కయ్యమెప్పుడు గోరు గయ్యాళిగంపయా
నాతినా తెఱ? చుప్పనాతిగాని
అట్టిదాని చెల్మి అగ్గిమండెడు కొల్మి ॥విశ్వ॥

మంచిమాటలెల్ల మహిత మర్యాదకే
కోటివిద్యలెల్ల కూటికొఱకె
సుతులు కలుగుటెల్ల గతులు చేకుఱుటకె ॥విశ్వ॥

విరహబాధచేత కరఁగెడివారికి
విధుని కిరణతతియు వేడియగును
పైత్యరోగి నోటఁ బంచదారయుఁ జేదె ॥విశ్వ॥

నాల్క-లేని గంట నాదమ్మ్మి నీయదు
సుదతిలేని యింట సుఖము లేదు
తావిలేని పూవుఁ దాల్వ నిష్టము కాదు ॥విశ్వ॥

కలుపుగోలుతనము కళలీను రతనము
ఖేదమొసఁగు రద్ది భేదబుద్ధి
దీక్షగలుగ నయము రక్షించు ననయము ॥విశ్వ॥

పుట్టెఁ డాముదమున మునిఁగి బూడిదఁ బొర్లి
అంటవలసినంతె అంటుకొనును
ఆర్జనమ్మ్మదృష్ట మనుసరించియె యుండు ॥విశ్వ॥

ఇహపరమ్మ్మలందు బహు సుఖములఁ బొందు
భోగి యొకఁడు పరమయోగి యొకఁడు
చెప్పఁదగినయట్టి శ్రీ గలవారురా ॥విశ్వ॥

వంది యీనుచుండు పదిపిల్లలను గూడ
ఏనుఁ గొక్కఁదాని నీనుచుండు
ఉర్వరించు కొమరుఁ డొక్కఁడు చాలఁడా ॥విశ్వ॥

కల్లగాదు చిన్నపిల్లల హృదయంబు
కపట శూన్యమగుచుఁ గాలుచుండు
ముతికి యంటనట్టి ముకురంబు రీతిరా ॥విశ్వ॥

పెదవిమీఁద నవ్వు హృదయాన విసమును
కలిగి కపటి పైకి కానఁబడఁడు
నోరు మాటలాడ నొసలు హేళనసేయు ॥విశ్వ॥

ఆశ్రయంబు లేక అభివృద్ధి శూన్యంబు
పండితులకు, లతకు వనితలకును
మెట్లు దొఱికకున్న మేడట్టు లెక్కనౌ ॥విశ్వ॥

పవనమందు నున్న ప్రాణవాయువు, తేమ
తగులఁ దుప్పుపట్టి తఱుగు నినుము
నరులు వలపుగాలిఁ గరఁగుచుందురుమెల్ల ॥విశ్వ॥

అస్థిపంజరమున ఆకార మేర్పడు
గుండెయాడు బాఱుచుండ నల్ల
ఉసురు లుండువఱకు ఉచ్ఛ్వాస నిశ్వాస ॥విశ్వ॥

ఎన్ని తగవులున్న నెఱిఁగి చివఱకెట్లో
ఎవనివైపు వాఁడె యేగుఁ బుడమి
మెలిక తిరిగి కడకు చిలువ బొక్కఁజేరు ॥విశ్వ॥

ఆదిశక్తియైన హైమవతిని బట్టి
అల జలంధరుండు కులుకు కొన్న
మిడుత యింగలమును మింగఁ జూచిన రీతి ॥విశ్వ॥

ఎఱిఁగి పిన్న పెద్ద లేరీతి వర్తింపఁ
దగునొ యట్టులుంట ధార్మికమ్ము
తెగువ చేసెనేని తెడ్డె లింగముగదా ॥విశ్వ॥

పరసుఖమ్ము గోరి పరితపించెడి వేళ
పరమహంస వచ్చి గురువగుటయె
పేదవాని కొఱకు పెన్నిధి దొఱకుట ॥విశ్వ॥

తనయు గుణము దిద్ద తండ్రికే లేనిచో
ఒరుని మనసు బాధ నొందనేల?
కందకుండని జిల కత్తిపీటకదేల? ॥విశ్వ॥

పాఠ్య పుస్తకముల పరిశీలనము చేసి
మంచి కెపుడు స్థాన ముంచవలయు
తొలఁగిపోవ తాలు తూర్పార పట్టరా ॥విశ్వ॥

చాటుమాటులందు చాడీలు చెప్పెడి
చవట మాటలెవరు సమ్మతింతు?
ఎఱిఁగి తప్పులున్న ఎదుటనే యనవలె ॥విశ్వ॥

పట్టువిడుపు లేక పనులు సాగవుకొన్ని
పట్టుపట్టి సేయవలయుఁగొన్ని
కార్యసాధనగతి గమనించి నడువుము ॥విశ్వ॥

ఎన్ని గుణములున్న ఎక్కి-రాదొక్క-టి
కడు దరిద్రబాధ పడెడువేళ
వఱులఁగలదె నత్తివారి వాక్చతురత ॥విశ్వ॥

తాను జెడినమాత్ర ధర్మమ్ము చెడఁబోదు
అడ్డదారి పాణిగొడ్డమగును
ఆపదలకు మూల మజ్ఞానమే గదా ॥విశ్వ॥

కష్టి విఱుగకుండ జెట్టేయుఁ జూకుండ
ఒప్పితప్పు లెట్లు చెప్పఁగలవు
ధర్మమున్నవైపు ధైర్యముతోఁ బల్కు- ॥విశ్వ॥

మామయొక్కవైపు మగఁడొక్కవైపును
అత్తయొక్కవైపు మొత్తుచుండ
ఎట్టికోడలైన నేరీతి నోర్చురా ॥విశ్వ॥

కల్లగాదు పరుల కాంక్షలు దీర్తురు
ధీరవరులు తమ్ము కోరకున్న
మేఘుఁ డెవరు బిల్వ మేదిని వర్షించు ॥విశ్వ॥

ధర్మనిరతిఁ బూని నిర్మలమతితోడ
దైవశక్తినమ్మఁ దప్పకదియె
కంటిఱెప్పవోలెఁ గాపాడదా నిన్ను ॥విశ్వ॥

గొప్పవానిఁ జూచి కొంచెపు నరులెల్లో
వాగుచుందు రీవి వరుసలేక ॥విశ్వ॥
కుంజరమును జూచి కుక్కలు మొఱుగవా

పరమమూర్ఖు చెంతఁ బరమాత్మఁగను యోగ
ఘనత యిట్టిదనుచు కనఁబరచుట
అంధునెదుట పెద్ద యద్దము చూపుట ॥విశ్వ॥

కాలమునకు లొంగి కనుగల్గి మెలఁగుట
బాగు; శీతువేళ భాస్కరుండె
చలికి బాధపడుచు చయ్యన నేగురా ॥విశ్వ॥

వరుసఁ దిన్నయింటి వాసాలు లెక్కించు
వారు కొందరుందు రవనియందు
సొమ్ము తిన్నవాఁడె యొమ్ము గుర్తెరిగినయట్లు ॥విశ్వ॥

అడిగినంత యిచ్చు యజమాని యింటిలో
దొంగతనము సేయ దొరకొనుటది
పిదుకుకొనుట మాని పొదుగు కోసినయట్లు ॥విశ్వ॥

పెద్దవారుగాని పిన్నవారలుగాని
హద్దుమీఱి యూడ హాని గలుగు
కట్టులేని నోరు గట్టు తెగిన యేరు ॥విశ్వ॥

కష్టసమయమందె కష్టముల్ గలుగును
సుఖములందె గొప్ప సుఖము లబ్బు
ఎండకాలమందె మండుగాల్పులు వీచు ॥విశ్వ॥

గొప్పవాని పక్కఁ కొంచెపు నరులున్న
లెక్కఁకెక్కకుంట అక్కఁజంబె ?
సూక్ష్మదున్న దిక్కఁ చుక్కఁలు తోఁచునా? ॥విశ్వ॥

సొమ్ములగును తీఁగ కమ్మిచ్చునం బడి
ఒదుగు శిక్ష బిడ్డ ఒప్పులరసి
చిక్కఁదీయ కురులు చక్కఁగా జడకొప్పు ॥విశ్వ॥

మంచిమాటలు విని మన్నింపఁ డెంతయు
దుష్టబుద్ధి లొంగు దుష్టచేష్ట
వజ్రమరసి కోయవలె వజ్రమున నెప్పు ॥విశ్వ॥

దూరవస్తువెఱుఁగ దుర్భిణీ యంత్రమ్ము
ఆత్మరూపము గన అచలయోగ
మఖిల జనుల మంచి కడకువ చాలురా ॥విశ్వ॥

లోతు తెలిసికొనక లోకులు మాటాడ
నిందసేయఁ బోకు నిష్ప్రయోజకుడివి
నిజము తెలియఁగలరు నిలుకడ యున్నచో ॥విశ్వ॥

ఉక్కు తునకలనఁగ నుగ్రరణంబుల
సిక్కులరుల నురుము సేయఁ గలరు
సిక్కులనఁగ వీరసింహాములనఁ జెల్లు ॥విశ్వ॥

తనకు నీయఁబోవ తాఁ దిననొల్లక
అదియె పరుని చేతి దడిగి కొనుట
రొక్కుఁ బెట్టఁ దినక ఱోలునాకిన యట్లు ॥విశ్వ॥

రాజపుత్రునింట తేజోవిహీనుండు
పుట్టఁబోఁడు భీతి గిట్టఁబోఁడు
పులికి మేఁకపిల్ల పుట్టునా యెపుడైన ॥విశ్వ॥

తిండిలేక చాల తిప్పలు పడువేళ
కర్మ రోగియగుట, కఱివులోన
అధిక మాసమొకటి అరుదెంచి నట్లులు ॥విశ్వ॥

కలుములన్ని తనకుఁ గలిసివచ్చుచునున్న
విబుధుఁడెపుడు ఱొమ్ము విఱువఁబోడు
ఏర్లుచేర బొంగిపొర్లునా వారిధి? ॥విశ్వ॥

తొంటిబాధ యింటి కొంటికొయ్యలబాధ
పంటిబాధ పిప్పిపంటిబాధ
చంటిబాధతోడ సమములు గావురా ॥విశ్వ॥

స్నానములందు పికము స్నానము శౌర్యము
కళలయందు లలితకళలు మేఱుగు
జగతి ప్రాణులందు మగజాతి అందము ॥విశ్వ॥

ఓడవర్తకమున నొదవిన నష్టంబు
వడ్లదంపకమునఁ బాయఁ గలదె
జలధిలోని నీరు చలిమంట కింకునా ॥విశ్వ॥

కొద్దినోము నోఁచి గొప్పఫలము గోరఁ
గలుగఁ బోదు కర్మ తొలఁగఁ బోదు
పిండికొలఁది రొట్టె తిండికొలఁది కండ ॥విశ్వ॥

ఆదరించి వృత్తి కవకాశ మిప్పించి
నట్టివాని కొక్క హానిసేత
అన్నమిడిన యింటఁ గన్నంబు వేయుట ॥విశ్వ॥

దురభిమానమునకుఁ గరములోఁ బడిపోయి
తాఱుమాఱుపడుచుఁ దగవుతప్పి
తనదు మనసు మాఱి ధర్మంబు మాఱునా ॥విశ్వ॥

ఒకనితప్పు పైకిఁ బ్రికటితమైన, వే
లోకని తప్పు లోన నొడిగియుండు
వార్ధినున్న మిట్టపల్లంబు లట్టుల ॥విశ్వ॥

వార్ధిపోటు హెచ్చు బడబాగ్ని రేగిన
కోపమొదవఁ దనువు కొంత పొంగు
వేడిచేయ నుబుకవే లోహపుంగుండ్లు ॥విశ్వ॥

ఐనవారికింత ఆకులో వడ్డించి
కానివారికిడును కంచమందు
ఎడ్డెమనుజుఁ డేమి యెఱుఁగురా ధర్మంబు ॥విశ్వ॥

వ్రాయవ్రాయ గొప్ప వ్రాయసకాఁడౌను
చేయఁజేయ నొడలి చేవ హెచ్చు
తఱచఁదఱచ దివ్యతత్త్వార్థవిదుఁడౌను ॥విశ్వ॥

కామతృష్ణ తగిలి కలఁచె దేనిమనస్సు
రెచ్చగొట్టు నిన్ను రేపుమాపు
జిలకు గోకుకొలఁది జిలబొబ్బ రేగదా ॥విశ్వ॥

ఎవ్వఁ డెంత పొంద నీశ్వరు దయవలె
పాంచభౌతికరమ పలుచఁబడదు
నీరు చేఁప త్రాగ నీరధి తఱుగునా ॥విశ్వ॥

అండలేనివాఁడె అణగారిపోవును
అండయుండె నేని కొండపాఱకు
విష్ణువుంటఁగాదె విజయుఁడు జయమొందె ॥విశ్వా॥

ఉల్లిపొరలమొత్త మూడదీసినయంత
జివఱుకెద్ది చేతఁ జిక్కనట్లు
ఆశలన్ని యుడుగ నవ్వల మోక్షమే ॥విశ్వా॥

కిరణజన్యసంయోగంబు జరుగునప్పుడ
అమ్లజని యాకువిడి మాయమైనయట్లు
కుండలిని జిక్కఁబట్టుట కుదిరెనేని
మాయకోరికలన్నియు మాయమగును

తాఱుబోతు నోటఁ దాఱుమాఱగు మాట
జ్ఞానినోట నిలిచి పూనికఁగను
వ్యక్తి గౌరవంబు వ్యక్తమా మాటలో ॥విశ్వా॥

ఉండి తినుటకు వీలులేకున్న యెడల
నేమి లాభము సరునకు నెంతయుండి
తినినదానిని జీర్ణించుకొనినవాఁడె
అనఘుఁడని చెప్పుటకు సంశయంబె వేమా !

పెక్కు మంత్రిసాను లొక్కెఁడఁ జేరిన
పెద్దపాఱికెంతో పెద్దచిక్కు
ఫలమొసంగుటరుదు బహు నాయకత్వంబు ॥విశ్వా॥

నరునిజూచి పాము నరుఁడు పామునుజూచి
ప్రాణభయముతోడఁ బరగు భంగి
పుణ్యపాపములకుఁ బొసఁగును వైరమ్ము ॥విశ్వ॥

"కోడుకోడు" అన్న కొండిముడిచి యూఁగు
తేలుకేమి తెలియుఁ దెలుఁగుబాస
భయముచేతఁగాని భక్తిచేఁ గామరా ॥విశ్వ॥

పసులసొమ్ము మనకుఁ బ్రాప్తింపవలెనను
ఆశయుండఁ దగదు లేశమైన
కాసువీసమైన కష్టార్జితము మేలు ॥విశ్వ॥

అతి సమర్థుఁడైన యవనీశుఁడుండఁడే
గువలయుంబు వంచకులకుఁ దక్కఁ
అడరి నక్కలేలు హరిలేని యడవిని ॥విశ్వ॥

జీవనమ్ము నిచ్చు జీమూతమే పిడ్గు
రాల్చి యొక్కచెట్టుఁ గాల్చివేయు
కానివేళ హితుఁడె కడకుఁ గీడొనరించు ॥విశ్వ॥

తనదు బూజుతాఁటఁ దానఁ జిక్కఁ వేలాడు
సాలెపుర్వు భంగి సంచితమున
జీవులన్ని జిక్కఁ జీవయాత్ర నటించు ॥విశ్వ॥

ఆఱువంతులు మనకృషి నాచరించి
వదలవలయును నేడవవంతు విధికి
కష్టపడుటకె చేతులఁ గాళ్ళ బుద్ధి
నిచ్చె భగవంతుఁ డని మది మెచ్చవలయు

నీవు సేయు పనుల నీ యదృష్టదళమ్ము
తోడుపడక ఫలము కూడదెపుడు
వట్టిచేతిఁ బిండఁ బసరెట్లు వచ్చురా ॥విశ్వ॥

క్షాత్రగుడ్డ తడిని కొంచెముగాఁ బీల్చు
క్షాత్రగుడ్డ పీల్చు బాగుగ తడి
ననుభవమున శక్తి యధికమౌట నిజలబు ॥విశ్వ॥

సుందరాంగి తన్నుఁ జూచి మోహించిన
శుకుఁడొకండు భీష్ముఁడొకఁడు తప్ప
నిప్పువంటివాఁడు నీరయిపోవఁడా ॥విశ్వ॥

చాలకాలముండుఁ జందనపుం గొయ్య
ఇనుము గట్టిదైన మనదుమట్టి
పాత్రమెఱిఁగియీవి క్షేత్రమెఱిఁగి విత్తు ॥విశ్వ॥

తెలిసి కలియరాదు కలిసి తెలియరాదు
తెలిసి కలిసి యెదలు కలఁచరాదు
విశ్వగమనమెల్ల విధివిచిత్రముగదా ॥విశ్వ॥

నరుల కేమి దేవ వరుల కైనను గష్ట
సుఖములుంట మనము చూడఁగలము
ఈశుశిరము శశికి హెచ్చుతగ్గులు లేవె ! ॥విశ్వ॥

నిత్యసాధనమున నిపుణత హెచ్చును
నూరకున్న మొద్దు పారుచుండు
ప్రతిదినమ్ము నూఱఁ బదనెచ్చఁ గత్తికి ॥విశ్వ॥

కల్లోసంగు సుఖము కలకాలముండదు
అమృతసుఖము నిల్చు నసవరతము
ఐహికంబు విచలమాధ్యాత్మ మచలము ॥విశ్వ॥

ఆశలన్ని యుడిగి అచలపూర్ణానంద
మందె నిలిచి ఐక్యమైనవాఁడు
మోక్షమందుఁ గాని పుట్టఁడు గిట్టఁడు ॥విశ్వ॥

వాయుకుండమెచట వారిధిఁ బుట్టునో
అచట గాలివాన యతిశయించు
తోఁకచుక్క పుట్టఁ దోఁపవా యాపదల్ ॥విశ్వ॥

ఆత్మశక్తియున్న యధికారి యాజ్ఞను
వేగ ననుసరింతు వేయిమంది
ఒక్క బెట్టు నొక్క పెక్కు దివ్వెలు వెల్గు ॥విశ్వ॥

పొసఁగ వానవేళ పూఁదోట మొలచిన
మొక్కలన్ని పూలమొక్కలౌనె?
ఒక్క వంశ్యు లందఱొకరీతి నుందురా ॥విశ్వ॥

పానమన్న నొకఁడు గానమన్న నొకండు
చిత్రిమన్న నొకఁడు చిత్తమిచ్చు
జిహ్వకొక్క రుచియు శిరమున కొకబుద్ధి ॥విశ్వ॥

చెట్టు గొట్టుపిట్ట చెట్టుతొఱ్ఱగఁ జేసి
అందు దొఱకు పురుగులన్ని తినును
పిట్ట యెంత దాని పట్టుదలెంతొ ॥విశ్వ॥

ప్రకృతియందుఁ బుట్టు పరమాణువునకైన
దేని సహజగుణము దానికుండు
పికము శుకము గాదు శుకము పికము గాదు ॥విశ్వ॥

మంచిచెట్టలెన్న మతిలేని భూజమే
నిత్య మెండనుండి నీడ నిచ్చుఁ
బరున కంతకంటె బరమార్థ మున్నదా ॥విశ్వ॥

నేల యునికిఁ బట్టి నీటి వసతిఁ బట్టి
సీతువేఁడి వాన స్థితులఁ బట్టి
పరిసరమును బట్టి పెరుగును వృక్షముల్ ॥విశ్వ॥

ఎచట బ్రిదుకుఁదెఱువు లేర్పడియుండునో
యచట కేగుచుందు రఖిల జనులు
సూర్యరశ్మి వైపుఁ జొఱఁబడు మొక్కలు ॥విశ్వ॥

పండ్లదారినైన ముండ్లదారిని నైన
పాదరక్షి లున్న భయము సున్న
కలుగు సుఖము శాంతిఁ గలిమి లేముల బంతి ॥వి॥శ్వ॥

వర్ణ నాత్మకముగ వాకొను పండితు
లినుని కిరణవితతి నిమిడియున్న
సప్తవర్ణములనె సప్తాశ్వము లనిరి ॥విశ్వ॥

వెఱవు తెఱువు లేని వెట్టి దద్దమ్మలు
కూడినట్టి కొంప కూలిపోవు
కంబములు తొలంగఁ గప్పెట్లు నిలుచురా ॥విశ్వ॥

చింత లేనివాఁడు శ్రీహరి తుల్యుఁడు
భ్రాంతి లేనివాఁడు బ్రహ్మ నిభుఁడు
భయము లేనివాఁడు పశుపతి సముఁడురా ॥విశ్వ॥

ధర్మసూక్ష్మమరయఁ దఱుముగా దెల్లఱి
కందుకొనఁగఁ బ్రజ్ఞ యవసరమ్మ్ము
ప్రజ్ఞ లేనివాఁడు సుజ్ఞాని కాలేఁడు ॥విశ్వ॥

ఎగ్గుసిగ్గు లేని హీను రానిచ్చిన
పీఁటకిఁంది మట్టి పిఁదిలఁ జేయు
ఘోణి యెచట్టనైనఁ గుద్దలింపడె నేల ॥విశ్వ॥

పఁజ్ఞా ధురంధరుండగు
సుజ్ఞానికి నెచట్టనైన చోటుండునురా
జిజ్ఞాసువిది తలఁచి బఁ
హ్మజ్ఞాన సమాధి నంది నలరును వేమా !

వదరుఁబోతు తోఁడ వాగ్మికిఁ బొత్తేడ
సానితోడఁ జెలిమి సాధ్వికేడ
మూర్ఖుతోడఁ బొందు మోక్షార్థి కేడరా ॥విశ్వ॥

అంతరాత్మ తెలుపునట్టిది గట్టిది
యోగికైన పరమ భోగికైన
దాని బోధవిన్న ధన్యుఁడ వగుదన్న ॥విశ్వ॥

వైరకారణమ్ము వాదియుఁ బ్రతివాది
వాక్కులరసి తీర్పు వాఁకొనఁదగు
పక్షపాతమొందుఁ బనికిరాదని విందు ॥విశ్వ॥

వావి వరుస తేక వాస్తవ మెంచక
తిట్టునట్టి నోటిఁ దిరుగుకాలి
నూరకుండుమనుట యురిశిక్ష వేయుట ॥విశ్వ॥

ఎట్టి సాహసమున నెసఁగు నరుండైనఁ
దాను జచ్చుచుమందుఁ దాఁ దినండు
పౌరుషంబుఁ జూప బడబాగ్ని మ్రింగునా ॥విశ్వ॥

చేరుకొనెడివన్ని చెట్టులు చేమలు
గూడుకొనెడివన్ని గుండ్లునాగ
నెట్టివానిచెంత నట్టివాఁడె చేరు ॥విశ్వ॥

జోలిమాలిన పని జోక్యంబు కలిగించు
కొనుట యేరికైనఁ గూడదన్న
మేకుఁబీకి కోతి మృతినొందలేదొకో ॥విశ్వ॥

కం॥ విజ్ఞాన విలోకమునకుఁ
బ్రజ్ఞానమె బ్రహ్మమగుచు భాసిల్లంగా
సుజ్ఞానమె సూర్యోదయ
మజ్ఞానమె యంధకార మరయఁగ వేమా !

ఎందఱెన్ని మాట లేరీతిఁ బల్కిన
బీరువెన్నఁడైన వీరుఁడగునె !
నాటుకుక్కఁ దఱుమ వేటాడఁ జాలునా ? ॥విశ్వ॥

పిల్లవానిమీఁదఁ బ్రేమ యెక్కువ చూప
నెటోఁగి వాఁడు మీఁది కెక్కఁ దలఁచు
శిక్షణమునఁ గాని శీలమ్ము కుదురదు ॥విశ్వ॥

పట్టినేల లెన్ని గొట్టులు తనకున్న
అనుభవమున కింత యందఁబోవు
మనసులేని మగఁడు మంచము నిండురా ॥విశ్వ॥

నవ్వు చేటుగూర్చుఁ నాలుగు విధములఁ
గోప మంతకంటె ఘోరతరము
శాంతమొండె సౌఖ్య సామ్రాజ్య సమ్రాట్టు ॥విశ్వ॥

పొట్టకూటి చదువు మిట్టిపడం జేయు
గట్టిచదువు మనసు దిట్టపఱచు
నిండుకుండ కదల కుండు టాశ్చర్యమా ॥విశ్వ॥

గ్రామసీమలందుఁ గాఁపులు కరణాలు
తప్పు లరసి తీర్పు చెప్పి కేని
పాడిపట్టుతోడఁ బని యేమి యున్నది ॥విశ్వ॥

వాయుకుండ మెచట వార్ధిఁ బుట్టిన నట
గాలివాన గొట్టు కల్లగాదు
ఎచట పాపమున్న నచట కష్టములుండు ॥విశ్వ॥

జీవహింస మాని జీవింప వీలైన
జీవహింస నేల చేయవలయు ?
భూతదయ యొకండు పుణ్యతమం బండు ॥విశ్వ॥

దైవభక్తి కలిగి తన్మయత్వము పొంద
సాధనమ్ము గాగ సలిపెదేని
కళలు కలలు గావు కైవల్య పథములు ॥విశ్వ॥

జ్ఞాన శూన్యమైన జాతి కత్యున్నత్య
పదవి దొఱికదెంత పాటుపడిన
మణీ తెఱుంగు రాయి మకుటము నెక్కినా ॥విశ్వ॥

సింహాముండు గుహాను చెలఁగి ముత్యములుండు
నక్క-బొక్క పీత తొక్కలుండు
గొప్పవారి బుద్ధి గొప్పయూహా లె యుండు ॥విశ్వ॥

చెడ్డచెలిమి చేసి శిశుపాలుఁ డుదుటున
హరిని దూరి ప్రాణ హాని బొందె
పొంగుపొంగుచెల్ల పొయ్యి పాలగుటకే ॥విశ్వ॥

దొంగబ్రితుకు బ్రితుక దొర సమ్మతింపఁడు
దొరగుణములు దొంగ ఎఱుఁగలేఁడు
బూటకమున కెన్నో బాటలు కలవురా ॥విశ్వ॥

పోతుటేఁగయైనఁ బోరాని లంకకు
నాంజనేయుఁ డరిగె నబ్బురముగ
సహజశక్తి కొంత స్వామిభక్తి మరింత ॥విశ్వ॥

బోధచేసి యెన్ని బాధలు పెట్టిన
సహజ గుణము మారజాల దెపుడు
కుక్కతోక నెవఁడు చక్కజేయఁగ నేర్చు ॥విశ్వ॥

చదివి జీవితమున సద్గుణ జాలమ్ము
లమలు పరుపలేని యధము చదువు
కనులు లేనివాని కరదీపిక విధంబు ॥విశ్వ॥

తులువ కప్పాసంగి పలుమారు లడిగిన
కయ్యమున కతండె కాలు త్రివ్వు
గంచెమోఁది గుడ్డఁ గనిపెట్టి తీయురా ॥విశ్వ॥

దేవ దానవులకుఁ దీఱని వైరంబు
కలుగఁ గారణంబు తెలియఁ గలమె ?
గుణము వేఱుగాని గురువొక్కఁడే గదా ॥విశ్వ॥

ఆత్మశుద్ధి కొఱకు నన్వేషణము వీడి
బాహ్యచిహ్నములకుఁ బాకులాట
గట్టి విడిచి వట్టి పొట్టుకుఁ బోట్లాట ॥విశ్వ॥

భౌతికమునగాని పరమార్థమునగాని
బ్రహ్మచర్య మిచ్చుఁ బరమ సుఖము
సుఖము కోరెదేని చూడఁగా బ్రహ్మము ॥విశ్వ॥

ఆకుటింటి సుఖము హార్మ్యాంబునకు లేదు
రాజెఱుంగఁడు మునిరాజు సుఖము
కష్టజీవి హాయి కలవాఁడు పొందునా ॥విశ్వ॥

పువ్వు నొవ్వకుండఁ పుష్పంధయంబింత
తేనె డాగి హాయి తిరుగుచుండు
ఎఱుక గలఁడు పరుల హింసించి బ్రితుకఁడు ॥విశ్వ॥

న్యాయమార్గముననె నడవ దలంచెడి
వారిఁ గష్టపెట్టు వారు కలరు
ధర్మమునకు బలము తగినంత లేదురా ॥విశ్వ॥

ఎంతయున్నఁ దనకు నింత లేదనుకొంచు
కొందువాఁడు సుఖముఁ నొందలేఁడు
చింతలేనివాఁడె సిరిగలవాఁడురా ॥విశ్వ॥

గాలివానకైన రాలదు గిజిగాని
గూడు, తాటియాకు కొసన యున్న
పక్షి కెంత తెలివి పరమేశుఁ డొసఁగెరా ॥విశ్వ॥

సాధనంబు లెన్ని సమకూడినను తజ్ఞు
డుండని యెడల నుపయోగపడవు
తేఱు సరిగ చనునె సారథి లేకున్న ॥విశ్వ॥

ఇల్లు వెండికొండ విల్లు బంగరు కొండ
ఈశుఁ డేల బిచ్చ మెత్త వలసె
విధి విధానమునకు వేఱుగా జరుగునా ॥విశ్వ॥

ఒకఁడు చర్మమిచ్చె నొకఁడు మాంసంబిచ్చె
నొక్కఁ డస్థు లిచ్చె నొకఁడు ప్రాణ
మిడె, నుదారభావుఁ డీలేనిదున్నదా ॥విశ్వ॥

కలదు లేదని మదిఁ గలఁత చెందఁగరాదు
కలఁత చెంద గొప్ప ఘనత రాదు
లేమికంటె నోర్పు లేమి చిక్కులు పెక్కు ॥విశ్వ॥

కోడి కూయుచుండె 'కొక్కొరొకో' యని
కాలమెఱిఁగి యెవఁడు మేలుకొలిపె
ప్రకృతిరూపుఁడైన పరమేశు లీలరా ॥విశ్వ॥

బీదవాని యింట బిచ్చమెత్తఁగ వచ్చి
ధనమదాంధుఁ జేరఁ దగదు కవికి
చేరెనేని వాఁడు ధీరుఁడు కాడురా ॥విశ్వ॥

గొడ్డు త్రాగుచున్న మడ్డి నీరైనను
పీకె యెండెనేని పీల్చు నరుఁడు
అవసరమ్మొకప్పు డాచార మెఱుఁగదు ॥విశ్వ॥

సంస్థగాని గొప్ప సంసారమే కాని
ముద్దు గొల్ప దొక్క పెద్దలేక
మేకుపూస లేని హారము రీతిగ ॥విశ్వ॥

పాలలోని కింత పంచదారయు లేక
కొంద అలవటింపఁ గొంద అచ్చ
గంజిలోని కుప్పగల్లు లే కేడ్తురు ॥విశ్వ॥

భేదబుద్ధితోడ వాదము లాడుచో
మనసు కుటిల మెటుల మాసిపోవు?
పృష్ఠ తాడనమున నెట్లు దంతము లూడు ॥విశ్వ॥

దైవబలము కలిగి తారాపథంబున
కెగురుచున్న వాని నెదురు కొనుట
చుక్క కెదురు నిండు చూలాలి పయనమ్ము ॥విశ్వ॥

లౌకికంబు లేని లేకికిఁ బ్రేమతో
బహు జనోపయోగ పదవి నిడుట
కోఁతికి జలతారు కుళ్ళాయఁ బెట్టుట ॥విశ్వ॥

వీగ్రహంబు గాని వీకాదశ స్థాన
మందుఁ జేరెనేని హాయి నొసఁగు
తెల్లయిసుక యూట తీపిగా నుండదా ॥విశ్వ॥

అర్థకామములటు లాత్మ విజ్ఞానంబు
బాహ్య సాధనముల వలను పడదు
మనసు పట్టి నిలుప మర యొక్కటున్నదా ॥విశ్వ॥

పట్టుపురుగు ప్రీతిఁ బుట్టింప జాలదు
ప్రీతి చెట్టూ కింత పట్టు నిడదు
సాధ్యమైన పనినె సాధింతు రెవరైన ॥విశ్వ॥

పండితుండె యైన వక్తృత్వ శూన్యుండు
పల్కలేఁడు సభను; నాల్కలేక
కంచుగంట యైన గణగణ మ్రోగునా ॥విశ్వ॥

అరసి గింజ లిన్నొ యన్నొ కేపటి కెట్టి
చీమయైన బొరియఁ జేర్చుకొనును
మనుజుఁ డెట్లు భావి మనుగడ మఱిచురా ॥విశ్వ॥

పరుల నిందసేయ పాపంబు కలుగును
తన్ను తాను పొగడుకొన్న నఘమె
రెండు లేనివాఁడు దండిమనుజుఁ డెన్న ॥విశ్వ॥

పిఱికి కండ యింత నెఱుఁగని యాంధ్రుల
కఱికుఁ దనము నేల గలిసెనేల ?
కాలచక్ర మహిమ గమనింప శక్యమా ॥విశ్వ॥

ఉష్ణదేశకాన నోద్భూత జనులెట్లు
లందమైన తనువు లొందగలరు
ఉగ్రమూర్తులైన నీగోల జూడమా ॥విశ్వ॥

దేహ సౌఖ్య మరసి దినమున కొకసారి
మెట్టపంట తిండి మెక్కవలయు
గట్టిగింజ తనువు దిట్టము సేయుదా ॥విశ్వ॥

పేనుకింత పెరిమ పెత్తన మిచ్చిన
హాని కలుగుఁ దలకు హాయి లేదు
ఖలుని పెద్దసేయుఁ గలుగునా సౌఖ్యంబు ॥విశ్వ॥

శాంతశమదమాది సద్గుణంబులు గల్గ
సౌఖ్య మందగలరు సర్వజనులు
దాన స్వర్గసీమ యూను భూలోకంబు ॥విశ్వ॥

గుణముచేత గాని కులముచే నెన్నఁడు
ఘనుఁడు కాఁడు మానధనుఁడు కాఁడు
ఏకలవ్యుఁ డెవ్వఁ డొకనిక యేఁడే కదా ॥విశ్వ॥

రంగుమాసి గొప్ప రాసాయనికగతి
వజ్ర మొంద దెంత పాటుపడిన
సిద్ధపురుషుల దృఢ చిత్తము మాఱిదు ॥విశ్వ॥

విత్తవంతుఁ డఖిల విజ్ఞాన ఖనియైన
కవికి మేలు గూర్ప గడగ డౌర
ధనమదాంధుఁ డేల తపసి నేస్తము గోరు ॥విశ్వ॥

లోక సంగ్రహార్థ మే కవి వ్రాయునో
అతని దివ్య కవిత అమృత మొలుకు
స్వార్థపరుల రచన వ్యర్థమై తీరదా ॥విశ్వ॥

గోత్ర వృద్ధి గోరి పుత్ర వాత్సల్యమ్ము
వీడజాల కెట్టి జేడులైన
ప్రాణమిచ్చుఁ గొడుకు బ్రతికింప బాబు ॥విశ్వ॥

గంజి లేని యింటఁ గడుపెడు ప్రజ గల్గ
తల్లిదండ్రులు పరితాపపడరు
దిగిన కాయలెట్లు తీఁగకు బరువౌను ॥విశ్వ॥

పతిని ధిక్కరించు పడతి చేష్టలు గన్న
ఏరికైన రోఁతయే జనించు
పెదవి మించినట్టి రదము గాంచినరీతి ॥విశ్వ॥

ఒకనితవ్పు లొకని కొప్పులుగాఁ దోఁచు
ఒప్పులొకని వతఁడె తప్పులనును
పక్షపాతబుద్ధి పాపాల సుద్దిరా ॥విశ్వ॥

గుణిగణమ్ము వొగడ గుణవంతునకుఁ జెల్లుఁ
బుండరీక గుణము పొసఁగ తెలియు
మానసోకసంబు మాలకాకెఱుఁగునా ॥విశ్వ॥

నాస్తికుండె గాని ఆస్తికుఁడే గాని
ఒక్కశక్తి యుంట కొప్పుకొందు
ప్రకృతి యంచు వీరు పరమాత్మ యని వారు ॥విశ్వ॥

కానిమాటలాడి జానెడు పొట్టకై
పరుల మోసగించి బ్రిదుకఁ జూడ
దినము గడచు గాని తనువెట్లు గడచురా ॥విశ్వ॥

ఓర్పు నేర్పులు గల యోచన లేకున్న
మానవునకు విన్నమాటకంటె
చేటు గూర్చుచుండుఁ జెప్పెడి మాటలు ॥విశ్వ॥

పైరు వాడిపోవు పడమటి గాలిచే
పైరగాలిచేత పైరు పెరుగు
దెసలు మారినంత పస యెంత మాతెరా ॥విశ్వ॥

ఎన్ని భాషలైన ఎఱిగి యుండలి సార
మాంధ్రమునకుఁ జేర్పు మంతెగాని
తల్లిబాస విడుట తన్ను దా మఱిచుట ॥విశ్వ॥

అడిగినొ నెడి వాని కరువది కూరలు
వండినొ నెడి వారి కొండు కూర
సతికిఁ బ్రియుఁ డొకండు సానికిఁ బలువురు ॥విశ్వ॥

పెట్టినన్ని నాళ్ళు పెండ్లిని గోరుచు
పెట్టలేని వేళ తిట్టుచుండు
లోక తంత్రమునకు లోఁబడ బోకుము ॥విశ్వ॥

పండితునకు నైనఁ బామరునకు నైన
గుండె నిబ్బరంబు కూర్చు సుఖము
తత్తరమునఁ బనులు తారుమారగుచుండు ॥విశ్వ॥

మండనమున గాని ముండనమున గాని
మోద ఖేదములను పొందనట్టి
సాధుపుంగవుండు సర్వజ్ఞుఁ డొక్కఁడే ॥విశ్వ॥

చంకబిడ్డ కొఱకు చందమామను బిల్వ
దివిని విడిచి యెట్లు భువికి వచ్చు?
మాయమాటచే నమాయకులకుఁ దృప్తి ॥విశ్వ॥

సింగ మేన్గు తలను చీల్వ నేగునా గాని
కడుపుఁ జిచ్చు గడ్డి కఱివఁ బోదు
సజ్జనుండు కష్ట సమయాన లోగునా? ॥విశ్వ॥

విదురనీతి వినక వదమచు కురురాజు
సర్వనాశకుఁడయి ఉర్విఁ బడియె
చెప్పువారు లేక చెడిపోవ రెవ్వరు ॥విశ్వ॥

ఊరిమీఁద వేర ఊరు వడిన నొక
కాసు పడగబోదు కరణముపయి
పరుల డాయు మిత్తి పరశిఖ డాయునా ॥విశ్వ॥

దొరతనమ్ము గలుగఁ దొత్తున కైనను
మోలి చేతులెత్తి మొక్కవలయు
స్థాన మహిమగాని తన మహిమా యది ॥విశ్వ॥

సహజ దుష్టబుద్ధి సజ్జన సహవాస
మెంత కాలమున్న నేమి ఫలము
మల్లి పక్క పెరుగ నుల్లి కంపెటు మాయు ॥విశ్వ॥

పక్ష పాత బుద్ధి పాపాత్ములకె యుండు
సత్యనిష్ఠ యుండు సజ్జనులకు విశ్వ॥
భక్తివశుల కుండుఁ బరమేశుపై దృష్టి

ఆత్మజాతు లెన్ని యగచాట్లు పెట్టిన
సహనభావమూని సంతసింతు
ఎవరికంపు వారి కింపుగా నుండదా! ॥విశ్వ॥॥

దేహి దుర్గుణములు దైహికమే గాని
ఆత్మ కెన్నఁడైన నంటఁ బోవు
ఏటికున్న వంక నీటికి నుండునా ॥విశ్వ॥

మాటలాడ నేర్వ మసలదు పోట్లాట
తినుట నేర్వ రోగ మణగి పోవు
తగిన కృషిని సల్ప దారిద్ర్య ముండదు ॥విశ్వ॥

చక్కెరపొడికంటె 'శాక్రీను' కడు తీపి
ఆలుకంటెను వెలయాలు తీపి
కలినిజంబు కంటె కల్లయే కడు తీపి ॥విశ్వ॥

నీతినిచయమెల్ల చేతలలో నున్న
ఘనత కలుగు ననుట కల్లగాదు
అమలమైన బిండి ఆరోగ్య మొసఁగదా ॥విశ్వ॥

బహు విధమ్ములైన పరివర్తనములచే
బొగ్గె వజ్రమైన పోల్కి, నరుఁడు
సద్గుణాల సరిగ సాధింప సాధువౌ ॥విశ్వ॥

విష్ణురూపుఁడైన కృష్ణునంతటి వాఁడె
బోయ బాణహతినిఁ బొందవలసె
వంతు వచ్చెనేని గంతువేసినఁ బోదు ॥విశ్వ॥

ఎఱుక లేక నీవ ఏ తప్పు చేసిన
తెలిసి పరితపింప గలితొలంగు
దాసు తప్పులన్ని దండముతో సరి ॥విశ్వ॥

దాతచెంత దాన ధర్మమ్ములం గల
శోభ చెఱచునట్టి లోభులుంట
పండ్లచెట్టు చుట్టు ముండ్లపొద గలట్లు ॥విశ్వ॥

ఆర్ద్ర హృదయమందు నవతరించెడి ప్రేమ
ఈశు గుణము గాన నేలు జగము
ప్రేమ మనగ వేరు కామము వేరురా ॥విశ్వ॥

ప్రాజ్ఞకోటి మధ్య బహుకాల ముండినన్
తెలియలేడు వారి తెలివి మూర్ఖు
తెడ్డు పాకగుణము తెలియగ జాలునా ॥విశ్వ॥

ధైర్య శౌర్య నిధియు దైవోపహతుడగు
సమయమందు జిక్కి జవటకైన
తేలు బూజుపడిన సాలీడు చంపదా ॥విశ్వ॥

చింత ముదురు కొలది చేవ హెచ్చుగ నుండు
వేశ్యమాత జిగుసు వేశ్యకంటె
మత్తు మిక్కుటమగు మద్యమ్ము పులిసిన ॥విశ్వ॥

మొక్కువాని నణఁగఁ దొక్కెడి సీచులు
కలరు, లొంగినట్లు కనఁబడు నెడు
కుక్క- కసరి యుఱచి నిక్క- నైఁబడఁజూచు ॥విశ్వ॥

ఉత్త మాధములకు నుండు భేదము లెన్నో
మనుజు ముఖమునందె మనకుఁ దెలియు
వాడలున్న యునికి గోడలు సెప్పవా? ॥విశ్వ॥

పాప పుణ్యములకు రూపు లేకున్నను
ఫల మొసంగుచుండుఁ దొలఁగకుండ
తెలియఁబడని యాత్మ త్రిజగము ల్దిప్పదా? ॥విశ్వ॥

ఒకరి జన్మసుకృత మొకరికి నొదవదు
గురువు మించు శిష్యవరులు కలరు
అగిలుకంకెఁ బైకి నావిరి పోవదా? ॥విశ్వ॥

పలువనైన నమ్మి పని సేయవచ్చును
పలువకంకె సాదు పలువ తులువ
కప్పకూఁత పాము ముప్పొనగూర్చురా ॥విశ్వ॥

గొప్పవాఁడు పోవఁ గొలఁదివానికి గూడ
గొప్పవాని వెలుఁగు కొంత కలుగు
సూర్యుఁ డస్తమింప జ్యోతిర్లత వెలుంగు ॥విశ్వ॥

మాతృ కరుణతో సమానమైనది లేదు
కొడుకు బయటినుండి కొంపఁ జేర
తల్లి పొట్టఁ జూచు నిల్లాలు చేఁ జూచు ॥విశ్వ॥

పనికిమాలినట్టి పందకు నడుమనే
కలిమి కలిగినంత కనులు తిరిగి
అర్థరాత్రిమందు నడుగును గొడుగును ॥విశ్వ॥

ఘనుల బోధ, బుద్ధి కలుషమ్ము లడగించి
నిర్మలమ్ము సేయు, నీటి బురద
చిల్లగింజ సాద చేరదా యెడుగున ॥విశ్వ॥

లోకవర్తనమ్ములో లీనమై యున్న
మంచి చెడ్డల విభజించు జ్ఞాని
పాలు నీరు వేరు పఱుప హంసకుఁ జెల్లు ॥విశ్వ॥

ఎట్టివారితోడ నేపని దొరకొన్న
కీ లెఱింగి సేయ మేలు కలుగు
గంత గట్ట నెద్దు గానుగఁ ద్రిప్పదా? ॥విశ్వ॥

కాలవశము చేత ఘనునకుఁ బతనమ్ము
కలుగ, తొలఁగఁ జేయవలయు ఘనుఁడె
ఏనుఁ గెత్తు వడ్డ నేర్చె యెత్తవలయు ॥విశ్వ॥

కఠిన వర్త్తనమును ఖండింప వలెనన్న
కఠిన మార్గమునకుఁ గడఁగ వలయు
విసపు రోగమునకు విస మమృతంబౌను ॥విశ్వ॥

ఐకమత్యమొదవ నన్యోన్య సౌహార్ద్ర
వర్త్తనంబు లేని వారి గృహము
కలిసిరాని యట్టి కప్పల తక్కెడ ॥విశ్వ॥

భోగలాలసునకు రోగ భయంబుండు
మోహనాంగి కుండు ముదిమి భయము
కర్మఠునకు కూర కర్మ్మల భయముండు ॥విశ్వ॥

చేత మొప్పనట్టి చేతకు భీష్మ్ముండు
గుసుమ్ముతోడ నైన గుద్దులాడెఁ
బరముఁ గోరి తండ్రిఁ బ్రహ్లాదుఁ డెదురఁడా ? ॥విశ్వ॥

బంధముక్తి నొసఁగు పరమాత్మ్మ శ్రీకృష్ణుఁ
గట్టఁ గౌరవుండు దిట్టపడుట
తన్ను గట్టఁ దాళ్ళ్మ తాఁ దెచ్చుకొనుటరా ॥విశ్వ॥

శకుని మైత్రి చేసి సహజశక్తిని బాసి
గడ్డుతోఁవఁ బడెను గౌరవుండు
మసులు తీవమెట్టఁ దెసువు తప్పి చరించు ॥విశ్వ॥

గొప్పదాటు మూక గణము గ్రహింపదు
మంచివాని హితము నెంచఁబోదు
పుంజు కెంపుఁ గంది గింజ గాదని తోఁయు ॥విశ్వ॥

శాంతికామఁడైన సమతత్వ బుద్ధితో
చెలిమి సేయ దే నృసింహమైన
భక్తుఁ బోఁచి వైరి వధియించె శ్రీహరి ॥విశ్వ॥

పరమ మైత్రియందు వైరమ్మునందును
సుజను మనసు చొఱదు వ్యజినమునకు
సరస పదముఁ ద్రిప్పి చదివిన సరసయె ॥విశ్వ॥

ఎదురుకుతికలైన నెదుగుకాళ్ళఁ బుట్టి
నట్టివారు తోము టదియ మందు
ఉష్ణ ముష్ణమునఁ నె యొప్పు శీతలమాఁచు ॥విశ్వ॥

ఎదఁ జెలిమి నాఁడు నాటికిఁ
జెదరినచెలి విడుటయెంతో శ్రేయస్కరమా
కదలిన పిమ్మట రదనము
వదలుటయే మేలటంచు వాకొను వేమా?

పట్టుపట్టి విడ్డె పగలెల్లఁ జడివిన
రేయి మిగుల నిదుర కాయనేల
నిద్ర మానెదేని నీరసమెచ్చురా ॥విశ్వ॥

నిమ్మచెట్టు నీడ నిలిచిన నరునకు
మందుకొండఁ గాఁగు మానవునకు
స్థిమితమందు మనసు సమమౌనె బాహ్యాన విశ్వ॥

పుట్టె డాముదమునఁ బొర్లాడినను దన
కెంత యతుకఁ దగునొ యంతె యతుకు
తొంటి నోముఫలము కంటె నెక్కుడు రాదు ॥విశ్వ॥

కం॥ కడు కష్టమ్మున నైనను
బుడమిఁ బ్రతికి చెడినవాని పొంతకరుగుచే
యెడఁదకు సుఖమిడు నెన్నఁడుఁ
జెడి బ్రతికినవాని చెంతఁ జేరకు వేమా!

ధర్మ మెఱుఁగకుండఁ దనవారికే కీడు
సలుప మూర్ఖు పరుల చంకఁ జేరు
కొయ్యచెట్లఁ గొట్ట గొడ్డట దూఱిదా ॥విశ్వ॥

పట్టి విద్ద నొజ్జ కొట్టిన మాత్రాన
ముప్పదేమి మనసు నొప్పి యేల?
చేడుకుట్టు వలనఁ జేలంబు చెడునొకో ॥విశ్వ॥

వానవచ్చి రాకఁ బ్రాణముచను పోక
నెవ్వఁడైన ముంద యెఱుఁగఁ గలఁడ
హరుని మహిమ దెలియ నరుని తెలివి యెంత ॥విశ్వ॥

కొన్ని వేళలందుఁ గూ్రుఁడు దశవెల్గ
సజ్జనుండు చాల సంకటపడు
రాముఁ డడవిపాలు రావణుఁ డిల నేలు ॥విశ్వ॥

చేత మొక్క్ జాయి చేని మొక్క్ల జాయి
వేఱియనుట వట్టి వెట్టిగాదు
కవలకుండకున్నె కాశింత భేదంబు ॥విశ్వ॥

పాలపండ్లు వేఁప పండ్లొక్కటిగ నుండు
తినినయంత రుచుల తీరు వేఱు
నరులయందు మంచి నరులట్ల తెలియుము ॥విశ్వ॥

అంతరాత్మ కంటె అధిక గురుఁడు లేఁడు
సతికి మించినట్టి సఖుఁడు లేఁడు
దానమునకు సరి నిధానము లేదురా ॥విశ్వ॥

ఒక్కడున్న మనసు చక్కఁగా నిలుచును
ఇద్దఱున్న నుద్ది పెద్దదియగు
మంది యెక్క్వైన మతమున కే చేటు ॥విశ్వ॥

ఎంత నీచమునకు నేనియు బాల్పడు
వాని బ్రితుకు బ్రితుకె వసుధలోపలందు
సిగ్గుకొఱక చీర శృంగాఱము కొఱక ॥విశ్వ॥

అధముఁడైనవాని కప్పిచ్చి యడిగిన
దెబ్బలాడు గాని, డబ్బు నీఁడు
సొమ్మ్మిపోయి కడకు దిమ్మ్మిపట్టును సుమ్మ్మి ॥విశ్వ॥

చలనచిత్రిచయము చక్క నాడెడి వేళ
మూఁగబొమ్మ్మలాట ముదమొదవదు
పాయసమ్మ్మకంటె వరికూడు రుచియౌనె ॥విశ్వ॥

గ్రామమందొకండు కలుషాత్ముడుండిన
గ్రామమెల్లఁ జెఱుచుఁ గల్లగాదు
చెడ్డకోఁతి దాన చెఱుచురా వనమెల్ల ॥విశ్వ॥

నీతిబోధ వినక నిత్యమ్మ్మ మనసులో
కల్మషంబు పోదు కడుగకున్న
పాత్రికైన లోన పాచి పట్టునుగదా ॥విశ్వ॥

దారిఁ జూపు గురుఁడు దనరు నిచ్చెనవోలె
బట్టుఁబట్టి నీవ చేట్టునెక్కఁ
అమృతఫలము నంది ఆనంద మొందుము ॥విశ్వ॥

కామ మనఁగ వేఱి కడలి కవ్వాల లేదు
నీ మనస్సునంద నిలిచి యుండు
కామముడిపి ముక్తి కాంత చెంతను జేరు ॥విశ్వ॥

పెద్ద వృక్షమునకుఁ పిన్న ఫలంబులు
పిన్న తీఁగ కింత పెద్ద పండ్లు
హీనికల్గకుండ బూనఁ జేసిన దెవఁడు ॥విశ్వ॥

బోడి మానవునకుఁ దోడ్పడుచుండిన
శ్రీఫవుండు మేలు సేయు నీకు
పాదు నీళ్ళుపోయ పైనుండి ఫలములు ॥విశ్వ॥

అనతికాలమంద అభ్యుదయము పొంద
నరుగు యువజనాళి కడ్డమగుట
పసుగువాఱు కాళ్ళ బడితెను దూర్చుట ॥విశ్వ॥

పర్వతమ్మునందుఁ పరమాణువందును
చీమయందు ఘోర సింహమందు
నిండియున్నవాఁడు డండి దేవుఁడె గదా ॥విశ్వ॥

శౌండికు కరమందు నుండు పాలపిడత
కల్లుముంత యనుట కల్లగాదు
సానియింటి చాన సతియని యందురా ॥విశ్వ॥

గిల్లి జగడములనె యెల్లప్పు డూర్చెడి
మనుఁజుఁ డొక్కఁడున్న మనసు చెడును
ఇంటి కింతకంటె తంటాలు లేవురా ॥విశ్వ॥

చేతులార నీవు చేసికొన్నది గాక
కర్మ ఫలము వేఱె కలుగఁ బోదు
ద్రౌపద సుతకు నృపతి తొడసూప తొడవిర్గె ॥విశ్వ॥

మనసు తనదు కొలఁది మఱచి సమాధిలో
బ్రహ్మాయంతు దెలియఁ బయనమగుట
ఉదధి లోతు గనుట కుప్పు బొమ్మరుగుట ॥విశ్వ॥

వర్ష మంతలేని వర్షాన నప్పుడు
మెట్టపంట కొంత నట్టువడును
నీటిమూఁద పంట నిర్భాగ్యునకుఁ బండు ॥విశ్వ॥

వలయు రీతి నాడ వాక్స్వేచ్ఛ నరికట్టి
పాలనమున సభ్య పదవి నిడుట
పీడఁ జేసి పెద్ద పెండ్లమున్ గట్టుట ॥విశ్వ॥

నరులు విడుచుగాలి తరులు పీల్వఁదగుఁ
దరులు విడుచుగాలి నరులకుఁ దగుఁ
బ్రకృతి మర్మ మరయఁ బరమాద్భుతంబురా ॥విశ్వ॥

సంఘుసేవ సేయఁ జనుదేర వలెనన్న
ఓర్చుకొనుట ముందు నేర్చుకొనుము
లోతునీళ్ళ దాట ఈఁత కావలెగదా ॥విశ్వ॥

చిక్కమందు నున్న చక్కఁటి పొల్లమ్ము
బొక్క చీమ కెవఁడు చక్కఁ దెలిపె
నిత్య మహిమగాక నిస్తంతి యున్నదా? ॥విశ్వ॥

కామతృష్ణ తగిలి కలఁచెదేని మనస్సు
రెచ్చగొట్టు నిన్ను జేపుమాపు
జిలకు గోకకొలఁది జిలబొబ్బ రేగదా? ॥విశ్వ॥

పాడి వీడి పేనపల్జ గొట్టుకొని తిని
చివఱి కష్టదశకు చిక్కు నరులు
వెల్లువఁ బడిపోవు పిల్లులవలె నుండు ॥విశ్వ॥

ఆడుదాని మాట ఆపదలకు బాట
మంచిగురుల మాట మణుల మూట
అంతరాత్మ మాట అమృతంపు టూటరా ॥విశ్వ॥

తనకుఁ బెఱుకు హాని దవుటూహా జనియింప
అపుడ అణఁచి మేలు నందవలయు
పుట్టగాని దూడ గిట్టలు దీయరా? ॥విశ్వ॥

ఆలి నణఁపలేక అప్పు తీర్వఁగలేక
ఎన్న వెనుక ముందు ఎవరు లేక
విసివి యొక్కొకండు వేదాంతివలె నుండు ॥విశ్వ॥

కలమతంబులన్ని గాలించి చూచిన
పరమె మనకు బోధ పఱిపఁ జూచు
గతులు వేఱుగాని గమ్య మొక్కటె గదా ॥విశ్వ॥

మాటలాడకున్న మౌనినాఁ జెల్లిన
అమితమూకఁ దపసి యనఁదగుఁగద
మాటలాడకున్న మనసాడకుండునా ॥విశ్వ॥

లోతు లెఱిఁగి పనుల గోతఁ దోఁపిడి ధూర్తు
చేరనిచ్చి గుట్టు చెప్పుటన్న
దారిదొంగకుఁ దన ధనము జూపినయట్లు ॥విశ్వ॥

ఏన్గు నెక్కఁ-చుండు నినునితో మావటీఁ
డతని కితఁడు సాఁటె? హరుతలఁ గల
యుడుపతి సరియాన యుమ్మెత్త యటనున్న ॥విశ్వ॥

చర్మ శుద్ధియగును స్నానమ్మ్ము చేసిన
గీము శుద్ధియగును గోమయమున
ఆత్మ శుద్ధియఁగును అచలబోధసుధను ॥విశ్వ॥

అనిలమావిరున్న అగపడఁదెప్పుడు
కాని, ఘనము గాగఁ గానఁబడును
పుణ్యఫలము గూడ పూర్తయైనఁ తోఁచు ॥విశ్వ॥

ఆత్మ నెఱిఁగి యైహి కాశ పీడినవాఁడు
పుట్టఁబోడు జగతిఁ గిట్టఁబోఁడు
పొట్టుతీయ గింజ మొలకెత్తఁ జాలునా? ॥విశ్వ॥

చిమ్మువాఁడు గూడ సింహాసనం బెక్కఁ
గోరుఁ, గాని కోర్కె తీరు చెట్లు?
దుడ్డు దొఱికఁ గలదె తెడ్డంత సులువుగా ॥విశ్వ॥

మాట కోటదాట మన సిల్లుదాటని
ఉత్తరుని కరాన కత్తియుంట
పేడివాని మాతి పెనుమిాస మున్నట్లు ॥విశ్వ॥

ఉన్నదాని యునికి ఉండక తప్పదు
లేనిదాని యునికి లేదు జగతి
దేహ మస్థిరంబు దేహి సుస్థిరమగు ॥విశ్వ॥

దప్పి దీరకున్న తాపంబు పుట్టును
కోర్కి దీరకున్న కోప మొదవు
ఆశ దీరకున్న అవని జన్మము గల్గు ॥విశ్వ॥

తెలిసి చేసిన మఱి తెలియక చేసిన
పాపఫలము పొంద వలయుఁ బ్రాణి
శిశువు నిప్పు దాక చే కాలకుండునా? ॥విశ్వ॥

కులధర్మము నశియించిన
కులకాంతల వర్తనమ్ము కుటిలమ్మయి దు
ష్పలితమ్మ్ని నిచ్చుఁ గావునఁ
గులధర్మము వీడుచెంత ఘోరము వేమా !

త్రిగుణ రహితమైన దివ్య తత్త్వముఁ బొంది
పాప పుణ్యములను వదలు యోగి
సుజనుఁ డతఁడె గాన సుఖదుఃఖములు లేవు ॥విశ్వ॥

అన్ని తెలిసిగూడ అజ్ఞానమునఁ బడు
ఘనులు గొందరుంట కల్లగాదు
గాధిసుతుఁడు మేనకకుఁ జిక్కి పొక్కఁడే ॥విశ్వ॥

బలవిహీనులైన పలువు రేకమైన
భీమబలు జయింప వీలు గలుగు
గట్టివెంటిగనయి కరిని బంధింపదా ॥విశ్వ॥

చిలుక కీఁకరంగె శ్రీరామ రక్షయా
కమఠమునకు రక్ష గట్టి బొచ్చె
సజ్జనునకు సత్య శాంతమే రక్షణ ॥విశ్వ॥

కోణములను జెక్క రాణించు రతనము
పుటముఁ బెట్టఁ బైడి పొలుపు హెచ్చు
కష్టములకు నోర్వ ఘనుల కీర్తి వెలుంగు ॥విశ్వ॥

ముకుర తలము మురికిఁ, బొగ నిప్పు, మాపిచే
గర్భమందు శిశువు గప్పఁబడిన
గతిని గప్పఁబడును గామముచేఁ దెల్వి ॥విశ్వ॥

శీతకాలమందు స్వేదరంధ్రిమ్ములు
ముడుచుకొనుట జేమట వెడలనట్లు
ఆత్మతత్త్వమంద కనుమానములు పోవు ॥విశ్వ॥

తగనివేళ తాన తన యంగములనెల్ల
కూర్మ మెట్లు ముడుచుకొనునో యట్లు
విషయలోలత విడి విమలాత్ముఁడౌ జ్ఞాని ॥విశ్వ॥

నల్లకుండలోని తెల్ల యున్నము వలె
దేహమాత్మనుండు తెలిసికొన్న
ఒకటి యస్థిరమగు ఒకటి స్థిరమ్మగు ॥విశ్వ॥

ముందు పోవువాఁడు మొనగాఁడునాఁదగు
వెనుక పోవువాఁడు ఘనుఁడుగాఁడు
స్థాపకుని యశంబు దక్కునా పెఱలకు ॥విశ్వ॥

సూర్యరశ్మి రోగ సూక్ష్మజీవులఁ జంపు
ఔషధంబు సరగ వ్యాధిఁ జంపు
అంతరాత్మ బోధ మఘములఁ జంపురా ॥విశ్వ॥

గాజు కవరిదెసకుఁ గాంతి పోవఁగఁ బాలు
ఛాతి కవలిదెసకు రాఁగలదొకొ
మంచిమాట మూర్ఖు మనసున దూరునా ॥విశ్వ॥

చావశిశువు, మంత్రిసాని కట్నము పోదు
రోగిచావ, వెజురో లొలగదు
సిద్ధి కాతిపోవ జీతము కాఁజునా ॥విశ్వ॥

పండెమంఁ జేరి పరుగెత్తు వారల
నితరు లురక ప్రోత్సహించునటుల
కలలు శకునములును గర్త్రను బురికొల్పు ॥విశ్వ॥

కంచుకోట యున్న ఘనరక్షణం బున్న
శత్రు లున్న పతికి శాంతి సున్న
లోనలేని శాంతి లోకాల దొఱకునా ॥విశ్వ॥

మాట మాట కలియ మనసులు సరియగు
మాట మాట కలియ మనసు కలియు
మాట మనసు కలియ మంచి మైత్రి ఘటిల్లు ॥విశ్వ॥

అనికిఁ దోడుకొనఁడు అసహాయశూరుండు
చలికిఁ దోడుకొనవు సరిగఁ బాలు
మనసు తోడుకొనదు ఘనయోగనిష్ఠలో ॥విశ్వ॥

మాట కంచుకోట మాట ముక్తికి బాట
మాటమాట మంచి మాటఁ దెచ్చు
మాట నేర్వమి నవమానము సిద్ధము ॥విశ్వ॥

చంద్రలోక యాత్ర సాగించినంతనే
ఇంద్రభోగ మనుచు నెంచనేల ?
నరకమునకుఁ దోర్పు నైతిక పతనంబు ॥విశ్వ॥

ఆత్మయందు బుద్ధి అతికిపోయిన యంత
ఆత్మగుణము బుద్ధి కంటుకొనును
జలము పాలలోన కలిసిన రీతిరా ॥విశ్వ॥

ఇంద్రియములు గొప్ప యెన్న దేహముకంటె
వానికంటె మనసు దానికంటె
బుద్ధి; దానికంటె శుద్ధాత్మ గొప్పది ॥విశ్వ॥

దండి సత్యమునకు రెండు నాల్క-లు లేవు
పాపమునకు గుండె బలము లేదు
దైవసేవ కెపుడు తఱుగింతయును లేదు ॥విశ్వ॥

సున్నముందు నొకటి యున్న సంఖ్యగ నగు
ఒకటి తొలఁగ బిందు వొకటి నిల్చు
ప్రకృతి తొలఁగ నిల్చు పరమాత్మ యొక్కఁ డే ॥విశ్వ॥

ఇరుగు చల్లవంచుఁ బొరుగు చల్లనంచు
దీప మిడిన యంత దేవుఁ గొల్వ్
చానివలన నిన్న దైవము దీవించు ॥విశ్వ॥

కం॥ ఒకరికి సాయము చేయుచు
నొకరివలన సాయమంది యోర్పు నేర్పులం
బ్రికటించుచు సకలార్థము
లొకటొక్కటి సరగ సాధువొందును వేమా.

లక్ష్యశుద్ధి లేక లక్ష్మి చేకూరదు
చిత్తశుద్ధి లేక శివుని గనఁడు
శుద్ధి లేక మందు సుగుణంబు నిచ్చునా ॥విశ్వ॥

ప్రీతిసుఖ మొక చువ్వ ప్రీతిదుఃఖ మొక చువ్వ
అవియు పంజరముగ నమరియుండ
చిలుఁవోలె నాత్మ చిక్కు ముక్తి భాయు ॥విశ్వ॥

శాస్త్రబద్ధమైన చక్కని పాలన
వాస్తవిక విభూత పథముఁ జనక
ప్రజల జీవితంపుఁ బ్రతిబింబ మగుటొప్పు ॥విశ్వ॥

ఎచట నుద్భవించి యెటుఁ బ్రవహించినఁ
గడకుఁ జేరు నదులు కడలి; నట్లె
ఈశుఁ జేయ నెవ్వఁ డెట్లు ప్రార్థించిన ॥విశ్వ॥

కొర్వ శిఖల వేడి యగుచెఱుంగని వార్ధి
గడ్డి నిప్పుచేతఁ గాగినట్లె
ఖలుఁడు సేయునింద కలఁచదు బుధు మది ॥విశ్వ॥

ఆదియందు నాట అంత్యమందు సురట
అనుటఁ దెలియకుండ ఆడు టన్న
గణగుణ మఱియకయ కైత సెప్పిన రీతి ॥విశ్వ॥

పెండ్లిగొండ్లి గాదు వెయ్యేండ్ల పంచాట
నొకరి మంచిచెడ్డ లొకరు తెలియ
నాడు తెగెడి వంట ఏడు చెప్పుల జోళ్ళు ॥విశ్వ॥

పరమ నిర్మలాత్మ బాహ్యేంద్రియమ్ములఁ
లోఁగియూఁగుఁ దనదు లోతు మఱిచి
మధ్యమానినట్టి మనుజుని రీతిగా ॥విశ్వ॥

కర్మ కల్పితమ్ము కాయమ్ము తత్కర్మ
మంతరింప నొక్క యాత్మ నిలిచి
పరితపించుచుండు పరమాత్మఁ జేరఁగ ॥విశ్వ॥

ఒకటి బానిసైన ఒక టధికారియై
మనసు తనువు రెండు మసలుచుండు
మనసు బానిసైనఁ గనలేవు బ్రహ్మము ॥విశ్వ॥

కంటిపాప లేని కనులున్న ఫలమేమి?
మనసు నిల్పలేని మానమేల?
గుణము శుద్ధిగాని గురువేల గురుతేల? ॥విశ్వ॥

పంటచేని పైకిఁ బశువుఁ దోలెడివాఁడు
పశువుకంటె హీన పశువు గాఁడె?
పంటకుప్పకగ్నిఁ బఱిపువాఁడైనఁడురా ॥విశ్వ॥

మచ్చుతున్కవంటి మనుజుఁ డొక్కఁడు చాలు
వంగడంపుఁ బేరు వసుధ వెల్గ
జలధిపేరు నిల్ప చందు(ఁ) డొక్కఁడె చాలు ॥విశ్వ॥

ఆగ్మ్ల గతము గాన నాద్యమై సంస్కృతి
తనువుకంటె ముంకుఁ దనరునట్లు
పరుష సరళములకుఁ బరగు బిందువు ముండె ॥విశ్వ॥

అగ్ని పుటము గొన్ని అచలాపుటము గొన్ని
సూర్యపుటము గొన్ని శుద్ధియగును
అట్లె మనుజు తత్త్వ మరసి మంచికిఁ ద్రిప్పు ॥విశ్వ॥

పావకోల్కు దొడిగి పచ్చడమును గప్పి
కుండలములు పెట్టి గురుడు గాఁడు
అంబు బట్ట నంద ఱిగ్జును లగుదురా? ॥విశ్వ॥

చింతపండు పెట్టి చేతికొలఁది తోమ
వుత్తడిత్తడి జిగి పొల్చు సరిగ
హెచ్చులొచ్చు లెఱుఁగ బచ్చు గావలెఁగదా ॥విశ్వ॥

బాహ్యావర్తనంబు బాగుగా లేదేని
మనసులోని నడక మంచిదగునె ?
వంట నేర్వకున్న వైష్ణవం బబ్బునా ? ॥విశ్వ॥

సత్య శాంత సహిత శమదమాన్వితమైన
విమల మనసునుండి వెడలు మాట
మలిన రహితమైన వెలిసైకతపు టూట ॥విశ్వ॥

ఒక్క తనువునుండి యుద్భవించినవయ్యు
కుడి యెడమలకింత నుండు తేడ
ఎడమచేతఁ బెట్ట నెవరైన మఱతురు ॥విశ్వ॥

కం॥ స్వామ్యమసామ్యము గమ్యము
సామ్యమ్మని యనుకొగాని జరుగదు ప్రకృతిన్
సామ్యముగ విమర్శించిన
కామ్యంబది యెల్లలోక కళ్యాణంబే

కం టక్కరి యక్కజి దినముల
నెక్కడ నక్కినను వచ్చి యీశుఁడవనివే
చక్కఁగ నక్కజి దీతిన
నక్కజి కంతునకు నైన నడ్డము తగులుఁ.

కొమ్మ గొలుసు లేని గొప్ప యూయెల పయి
రూప నామ మహీమ రూఢిపడక
ఊఁగుచున్న యట్టి ఉత్తముఁ డెవఁడురా ॥విశ్వ॥

పళియ కాలమందు బ్రాణుల హరియించి
నిల్పి కుక్షిఁ దిరిగి సల్పి సృష్టి
కర్మగతిని దిప్పు గారడీ డెవఁడురా ॥విశ్వ॥

పతివదంబు వాడి వ్యర్థము గాకుండ
గతిని గలుగఁజేయుఁ గవివరుండు
వైద్యుఁ డెటీఁగి గుణము ప్రతిమొక్క- వాడఁడా ॥విశ్వ॥

రెండువైపులందు నుండిన సౌజన్య
మలరు మైతి); రెంటఁ దొలఁగెనేని
కుడియెడమల మూఁత కొఱఁతైన మడ్డెల ॥విశ్వ॥

సౌజన్యము సౌశీల్యము
రాజిలు రమణీయ రమణి రంజితపతియై
పూజితపథమున భర్తకు
నోజం బొనగూర్చి రాజయోగిం జేయున్.

పెట్టిపుట్టినాఁడు పుట్టిపెట్టినవాఁడు
ముందువెన్క- భోగ మందగలరు
లేనివాని కెపుడు లేవురా భోగముల్ ॥విశ్వ॥

నీరు నీరుపైపు నెమ్మదిగాఁ బాకుఁ
దల్లిపైపు బిడ్డ తరలిపోవు
భక్తి గలుగు నాత్మ పరమాత్మఁ జేరురా ॥విశ్వ॥

సాధుజనుల సేవ సన్మార్గముల తోవ
దైవసేవ పరికృతి తరణ నావ
ఆత్మతత్త్వ సేవ అచలసిద్ధుల కోవ ॥విశ్వ॥

పరమహంస వగుట భక్తితో మొక్కెఁదా
యోగశక్తితోడ నొక్కమాఱు
దేవదేవుఁ జూడ దివ్య దీవన లిమ్ము ॥విశ్వ॥

కం॥ వందనము జగద్గురునకు
వందన మఖిలాండకోటి భరితాత్మునకున్
వందనము మోక్షదాతకు
వందన మఘహరునకనుచు వాకొను మనసా!

ఒకరు నీకు నెద్ది యొనరింప వనరెదో
ఆచరింపఁబోకు నద్ది పెఱకు
అన్నిధర్మము లిందు అమరియున్నవి సుమ్ము ॥విశ్వ

దాస్యమునకు విద్య దారి తీయఁగరాదు
వృద్ధి పొందవలయు వృత్తివిద్య
శుభము లెసఁగ జనులు సుఖముండ వలయురా ॥విశ్వ॥

అని తన పలుకుంబడులను
దన కప్పుంజెప్పి నన్ను దయమాన మిలో
కనములఁ గనుఁగొని నవ్వెక్
మునిచందు)ం డతని కర్థిమొ)కిక్కి సంతక్.

"భవబంధము లూడునీఁక
కవి శుభమస్త"నుఁడు సెలవుఁ గైకొని మోద
మ్మివురొత్తఁ బయనమైతిని
కవిరాజుల రాజకవులఁ గనుఁగొను వేడ్కక్.

అష్టోత్తరము సహస్రము
సుష్టుగ రచియించి బండ్ల సుబ్రహ్మణ్యం
డష్టైశ్వర్య పరిదుఁడగు
సృష్టికళాకర్త కిచ్చి మొంతయు నలరుక్.

మంగళమ్

తప్పొప్పుల పట్టిక

పుట	తప్పు	ఒప్పు
11	బింపులు	బిందువుల్
12	సాహార్ద్రి	సాహార్ద్ర
12	విడిగ	విడగ
34	భావింతు	నీవెంతు
47	పేరపేద్ద	పేరుపెద్ద
56	ధీరపుమప	ధీరుమప
57	తత్ఫలము	ఫలము
59	చేసిన	తగిన
72	బక్కి	జక్కి
74	విశ్వాసించు	విశ్వసించు
75	యతని	యాతని
83	గడలు	గడ్డలు
88	మినీషి	మనీషి
89	చేసే	చేసె
103	నుత్సవిగ్రహాలె	ఉత్సవప్రతిమలె
111	కుండిలు	కుండలు
111	మను	మగును
113	క్తి	శక్తి
120	పరుఁలు	పరులు
123	కాపురము	కాపురము
134	నలితి	నతిధి
127	దలంచు	దలఁచు
129	రూపిజయము	ముజ్జగాల
135	కమ్మిచ్చు	కమ్మచ్చు

LIBRARY MORIAL NARLA DPRI. Acc. No.

١٥٦

AOUA102B1L3

TITLE PAGE PRINTED AT
THE B. N. K. PRESS PRIVATE LTD.
MADRAS 26

BC

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA102B113
పుస్తకం పేరు	వేమన
తారీఖు	31 December 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	199
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	CI, BCI, 10, NO
లేని పేజీలు	M. Raji
తయారు చేసినది	M. Raji
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	anusha
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good